Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, ఆగస్టు 08, 2026 | సంపుటి - 20 | సంచిక 311 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

అమెరికాలో జన్మహక్కు
## పౌరసత్వం కఠినతరం
### కీలక నిర్ణయం దిశగా ట్రంప్ ముందడుగు

న్యూఢిల్లీ : అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం నిబంధనలను కఠినతరం చేసే దిశగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక ముందడుగు వేశారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు నుంచి ఎదురు దెబ్బ తగిలిన కొన్ని వారాలకే, ఆ నిబంధనలను పరిమితం చేసేలా రెండు కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై గురువారం ఆయన సంతకం చేశారు.



2



వర్షాల కోసం
## వరుణయాగం
### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
### ఆగస్టు 10న నాగార్జునసాగర్‌లో యాగం
### పూర్ణాహుతిలో పాల్గొననున్న రేవంత్

హైదరాబాద్ : రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించుకోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం వరుణ యాగం నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆగస్టు 10వ తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణంలో ఈ యాగం వైభవంగా జరగనుంది. ఎల్ నినో ప్రభావం నుంచి విముక్తి కలిగి, కృష్ణా–గోదావరి నదులతో పాటు రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ప్రత్యేక సంకల్పంతో ఈ మహా క్రతువును చేపడుతున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులతో పాటు మొత్తం 108 మంది రుత్వికులు 11 హోమ కుండాలలో ఈ యాగాన్ని నిర్వహించనున్నారు.

తరువాయి 2లో



తెలంగాణ డిజిపి సీవీ ఆనంద్‌ని నినాదం పత్రిక ఎడిటర్ బిజిగిరి శ్రీనివాస్ శుక్రవారం డిజీపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 11న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న నినాదం 23వ వార్షికోత్సవానికి అతిథిగా రావాల్సిందిగా ఈ సందర్భంగా ఆయన ఆహ్వానించారు.

హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్
## కొత్త క్లౌడ్ రీజియన్..
### ఏఐ సేవలకు మరింత ఊతం

హైదరాబాద్ : ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, భారత్‌లో తన క్లౌడ్ సేవలను మరింత విస్తరించింది. హైదరాబాద్ కేంద్రంగా "ఇండియా సౌత్ సెంట్రల్" పేరుతో తన నూతన క్లౌడ్ రీజియన్‌ను ప్రారంభించింది. ఈ కొత్త కేంద్రం ఏర్పాటుతో దేశంలో మైక్రోసాఫ్ట్ క్లౌడ్ 2లో

హైదరాబాద్‌లో భారీ
## బస్ టెర్మినల్ నిర్మాణం



### గాజులరామారంలో 100 ఎకరాల్లో ఏర్పాటు
### ట్రాఫిక్‌ను తగ్గించేందుకు ప్రభుత్వ ప్రణాళిక
### లోక్‌సభలో ధ్రువీకరించిన కేంద్రమంత్రి గడ్కరీ

న్యూఢిల్లీ : హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నగర శివారు లోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి భూమి కేటాయించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రకటించారు. ఈ బస్ టెర్మినల్ నిర్మాణం పూర్తయితే నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. లోక్‌సభలో ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. జగద్గిరిగుట్ట సమీపంలో బస్ డిపో నిర్మాణం కోసం టీజీఎస్ఆర్టీసీ గతంలో హెచ్ఎంటీకి చెందిన స్థలాన్ని 99 ఏళ్ల పాటు లీజుకు కోరినట్లు తెలిపారు. అయితే, కేవలం 20 ఏళ్లకు మాత్రమే లీజుకు ఇవ్వగలమని, అదీ ఐదేళ్లకోసారి సమీక్షిస్తామని హెచ్ఎంటీ అధికారులు చెప్పారన్నారు. 2లో

తెలంగాణలో అధికారంలోకి రావడమే
## బీజేపీ టార్గెట్
### రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



ఢిల్లీ, ఆగస్టు 7 : వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేసి గెలుపు సాధిస్తామన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు. తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ టార్గెట్ అని స్పష్టం చేసారు. అధికారం చేపట్టే విషయంలో ఎవరితోనూ పొత్తు ఉండదని పేర్కొన్నారు. తెలంగాణలో జనసేనతో సహా ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని ఆయన తేల్చి చెప్పారు. అయితే, ఎన్డీయే కూటమిలో జనసేన పార్టీ భాగస్వామి అని, దానిపై జాతీయ స్థాయిలోనే నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బీజేపీ బలోపేతంపై కీలకంగా చర్చించారు. నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితిని సమీక్షించారు. సంస్థాగత విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపైనా చర్చ జరిగింది. అనంతరం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.... తరువాయి 2లో



హిందూజా
## సోదరులకు ఊరట
### బోఫోర్స్ కేసును కొట్టేసిన సుప్రీం
### 40 ఏళ్ల బోఫోర్స్ కేసుకు పడిన తెర

న్యూఢిల్లీ : దాదాపు నాలుగు దశాబ్దాలుగా దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా నిలిచిన బోఫోర్స్ కుంభకోణం కేసుకు తెరపడింది. దీని నుంచి హిందూజా సోదరులకు ఊరట కల్పిస్తూ ఢిల్లీ హైకోర్టు 2005లో ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన చివరి పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో ఈ కేసుకు సంబంధించిన న్యాయ పరమైన ప్రక్రియ పూర్తిగా ముగిసింది. జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ వినోద్ కె. చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. విచారణ వాయిదా వేయాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరినా, కోర్టు అంగీకరించలేదు.

తరువాయి 2లో

## రూ.వేల కోట్ల జరిమానా
### మెటాకు అమెరికా కోర్టు భారీ షాక్..




న్యూఢిల్లీ : సోషల్ మీడియా దిగ్గజం మెటాకు అమెరికా కోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ప్లాట్‌ఫామ్‌ల వల్ల యువత మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని నిర్ధారించిన న్యూ మెక్సికో కోర్టు, కంపెనీకి 567 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 5,400 కోట్లకు పైగా) జరిమానా విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసు విచారణలో భాగంగా రెండో దశలో జడ్జి బ్రయాన్ బీడ్‌షీడ్ ఈ ఆదేశాలు జారీ చేశారు. తీర్పు ప్రకారం జరిమానా మొత్తంలో 420 మిలియన్ డాలర్లు సోషల్ మీడియా వల్ల ప్రభావితమైన యువతకు చికిత్సా సేవల కోసం కేటాయించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.

ప్రజాస్వామ్యాన్ని
## ఖూనీ చేస్తున్నారు
### దీక్షా శిబిరాలపై దాడులు సరికాదు
### రాజకీయ ఉన్మాదానికి ఇది పరాకాష్ఠ
### బొత్స సత్యనారాయణ మండిపాటు

విజయవాడ : డీఎస్సీలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ వైసీపీ చేపడుతున్న రిలే నిరాహార దీక్షా శిబిరాలపై దాడులు చేయించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విజయవాడలో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు నేతృత్వంలోని దీక్షా శిబిరంపై దాడి చేసి టెంట్లు ధ్వంసం చేయడం, కార్యకర్తలు, మహిళలపై రాళ్లు, కోడిగుడ్లతో దాడులు చేయడం రాజకీయ ఉన్మాదానికి పరాకాష్ఠ అని ఆయన వ్యాఖ్యానించారు. దీక్షా శిబిరం టెంట్‌పై మూత్ర విసర్జన చేయడం, మల్లాది విష్ణును వ్యాన్‌లో తరలిస్తుంటే జెండా కర్రతో దాడికి తెగబడటం రాష్ట్రంలో శాంతిభద్రతల క్షీణతకు అద్దం పడుతోందన్నారు.

తరువాయి 2లో

చట్టం చేస్తున్నాం...
## బీసీలకు సంరక్షణ కల్పిస్తాం




### చేనేతలకు మేలు చేసేది... అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమే
### మాది బ్రాండ్ ఇమేజ్... వాళ్లది బ్యాడ్ ఇమేజ్
### జన్-జీ అభివృద్ధి కోరుకుంటోంది... జనరేషన్ గొడ్డలి కుట్రలు పన్నుతోంది
### 12వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు
### చీరాలలో నేతన్న సేవలో పథకం ప్రారంభం
### కుటుంబానికి రూ.25 వేలు చొప్పున 71,536 కుటుంబాలకు రూ. 179 కోట్లు జమ చేసిన సీఎం

చీరాల : బీసీల సంరక్షణను చేపట్టే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని... దీనికోసం త్వరలోనే చట్టం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. బీసీ సంరక్షణ చట్టం కోసం ముసాయిదా సిద్ధమైందని వెల్లడించారు. శుక్రవారం 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గంలోని కొత్తపేట గ్రామంలో జరిగిన 2లో

# అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం కఠినతరం

గతంలో జారీ చేసిన విస్తృత ఆదేశాలతో పోలిస్తే ఇవి పరిమిత స్థాయిలో ఉన్నప్పటికీ, వీటిపై కూడా న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. మొదటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అమెరికాలో జన్మించిన పిల్లలకు పౌరసత్వం దక్కకుండా నిబంధనలు విధించారు. ఇద్దరు తల్లిదండ్రులు అమెరికా పౌరులు కానప్పుడు, వారిలో ఒకరిని 'శత్రు దేశస్థుడు'గా, అంటే విదేశీ ఉగ్రవాద సంస్థల్లో సభ్యుడిగా గుర్తిస్తే, వారి పిల్లలకు పౌరసత్వం వర్తించదు. దీంతోపాటు దౌత్యపరమైన మినహాయింపులు ఉన్న విదేశీ ప్రభుత్వ ఉద్యోగులు, కేవలం పౌరసత్వం కోసమే చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు (కొన్ని సరోగసీ కేసులు), ఫెడరల్ చట్టం ద్వారా పౌరసత్వం కల్పించని యూఎస్ టెరిటరీలలో జన్మించిన వారికి కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. ఇక, రెండో ఆదేశం పూర్తిగా 'బర్త్ టూరిజం'ను లక్ష్యంగా చేసుకుంది. కేవలం బిడ్డకు అమెరికా పౌరసత్వం ఇప్పించడం కోసమే దేశానికి వచ్చేవారిని అడ్డుకోవాలని ఈ ఉత్తర్వులో స్పష్టం చేశారు. ఇలాంటి వారికి వీసాలు నిరాకరించడం, అధికారిక అనుమతులు రద్దు చేయడం, దేశంలోకి ప్రవేశాన్ని నిరోధించడం వంటి కఠిన చర్యలు తీసుకోవాలని హోంల్యాండ్ సెక్యూరిటీ, విదేశాంగ శాఖలను ఆదేశించారు. కాగా, 14వ రాజ్యాంగ సవరణ కింద అమెరికాలో పుట్టిన దాదాపు ప్రతి ఒక్కరికీ పౌరసత్వం లభిస్తుందని జూన్ 30న 'ట్రంప్ వర్సెస్ బార్బరా' కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు జన్మహక్కు పౌరసత్వాన్ని ఒక 'జోక్'గా మార్చిందని ట్రంప్ విమర్శించారు. అందుకే తమ ప్రభుత్వం 'కొన్ని సర్దుబాట్లు' చేస్తోందని వ్యాఖ్యానించారు. చారిత్రకంగా దౌత్యవేత్తలు, ఆక్రమణ దళాలకు చెందిన వారికి మాత్రమే ఈ నిబంధన నుంచి మినహాయింపులు ఉండేవి. ఇప్పుడు ట్రంప్ జారీ చేసిన ఈ కొత్త ఆదేశాలు సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్న మినహాయింపుల పరిధిలోనే ఉన్నప్పటికీ, వాటి సరిహద్దులను పరీక్షించేలా ఉన్నాయని, ఇవి కూడా న్యాయస్థానంలో సవాలుకు గురయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

# తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ టార్గెట్

రాష్ట్రంలో అధికారం కోసం రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 937 మండలాల్లో పార్టీని బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని, కచ్చితంగా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ తరహాలో ఇక్కడా విజయం సాధించి అధికారం చేపడతామన్నారు. రాష్ట్రంలోని కీలక నేతలంతా బీజేపీలో చేరేందుకు సమయం కోసం వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ నేతల మధ్య విభేదాలు లేవని, భేదాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయని రాంచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని, కలిసి పోరాటం చేయాలని నితిన్ నబీన్ దిశానిర్దేశం చేశారని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో మరోసారి సమావేశం నిర్వహిస్తామని రాంచందర్ రావు తెలిపారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి నితిన్ నబీన్.. రాష్ట్రానికి వస్తారని, ఇక్కడి నేతలతో సమావేశమై దిశానిర్దేశం చేస్తారన్నారు. ప్రజా సమస్యల విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతామని చెప్పారు. కాగా, ఈ సమావేశంలో సునీల్ బన్సల్, అభయ్ పాటిల్ వంటి నేతలు కూడా పాల్గొన్నారు.

## నేడు పింఛనుదారుల మహాధర్నా

హైదరాబాద్,ఆగస్ట్7 : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం నేడు ఆగస్టు 7న మహాధర్నాకు పిలుపునిచ్చారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, పీఆర్సీ అమలు, హెల్త్ స్కీమ్ మెరుగుదల వంటి ప్రధాన డిమాండ్లతో ఈ ఆందోళన చేపడుతున్నారు. వృద్ధాప్యంలో ఉన్న తమను ప్రభుత్వం విస్మరించడం సరికాదనీ, తక్షణమే జోక్యం చేసుకుని డిమాండ్లను నెరవేర్చాలని వారు కోరుతున్నారు. రాజధాని హైదరాబాద్‌తో పాటుగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల దగ్గర ఈ నిరసన కార్యక్రమాలు జరగనున్నాయి. న్యాయమైన తమ హక్కుల కోసం చేస్తున్న ఈ పోరాటంలో ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే, రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని పింఛనుదారుల సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.

# రాష్ట్ర సుభిక్షం కోసమే వరుణ యాగం

హైదరాబాద్, ఆగస్టు 07: కృష్ణా, గోదావరి నదులు జలకళను సంతరించుకోవడంతోపాటు రైతాంగ శ్రేయస్సు, రాష్ట్ర సుభిక్షం కోసం వరుణ యాగం నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు ఆగస్టు 10వ తేదీ ముహూర్తం ఖరారు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులు ఆగస్టు 10వ తేదీన ఈ యాగం నిర్వహించనున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణంలో ఈ యాగం వైభవంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. 108 మంది ఋత్వికులు, 11 హోమకుండాలు, వేదపండితులు, అర్చకులు ఈ యాగ క్రతువును నిర్వహిస్తారు. ఎల్ నినో ప్రభావం లేకుండా ఉండాలనే ప్రత్యేక సంకల్పంతో ఈ మహా యాగం నిర్వహిస్తారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఈ మహా వరుణ యాగం నిర్వహించనున్నారు. పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు. కృష్ణా, గోదావరి నదులతోపాటు రైతాంగ శ్రేయస్సు, రాష్ట్రం సుభిక్షంగా ఉండడం కోసం ఈ వరుణ యాగం చేపడుతున్నట్లు యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.

## ఐఏఎస్ సందీప్ కేసు విచారణలో తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, ఆగస్టు 7 : కోర్ట్ ధిక్కరణ వ్యవహారంలో తెలంగాణ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా హైకోర్టు ముందు వ్యక్తిగతంగా విచారణకు హాజరయ్యారు. కేసు విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సందీప్ సుల్తానియాపై వెయ్యి కేసులు ఉన్నాయని.. అవన్నీ విచారణ చేస్తే జీవిత కాలం జైల్లో ఉండాలని పేర్కొంది. ప్రభుత్వాలు చేసిన తప్పుకు అధికారులకు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. అధికారులను హైకోర్టుకు పిలిపించడం బాధగా ఉందని.. తప్పని పరిస్థితుల్లో హాజరుకావాలని ఆదేశిస్తున్నామని న్యాయస్థానం తెలిపింది. ఉచిత పథకాల వల్ల చాలా ప్రమాదం ఉందని.. రైతుబంధు అనేది సంపన్నులు, అధికారులు కూడా తీసుకుంటున్నారని.. ఇది చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసింది. రైతుబంధుతో రాష్ట్ర ఖజానాకు భారమని హైకోర్టు వ్యాఖ్యానించింది.

### సోషల్ మీడియాలో ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టలేరు

న్యూఢిల్లీ, ఆగస్టు 07 : సోషల్ మీడియాలో ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టలేరని బీఆర్ఎస్ నేతలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో వరుస ఓటములపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆ పార్టీ నేతలకు సూచించారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై జరుగుతున్న ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ ప్రచారంపై ప్రతి కాంగ్రెస్ నేతకు బాధ్యత ఉందని అన్నారు. జిల్లా, మండల స్థాయిలో స్పోక్స్ పర్సన్లను నియమిస్తామని తెలిపారు. మండల అధ్యక్షులు వారానికి ఓ సారి ప్రెస్ మీట్ పెట్టాలని వారిని ఆదేశించారు.

# హిందూజా సోదరులకు ఊరట

ఇప్పటికే చాలా కాలం గడిచిందని పేర్కొంటూ పిటిషన్‌ను తిరస్కరించింది. విచారణ సందర్భంగా "హిందూజా సోదరులు, సీబీఐ వ్యవహారం ఇంకా ఎందుకు కొనసాగుతోంది? అన్ని కేసులను హైకోర్టు కొట్టేసింది కదా. ఇంకా ఎంతకాలం ఈ వ్యవహారం కొనసాగుతుంది?" అని జస్టిస్ పార్దీవాలా వ్యాఖ్యానించారు. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది 1986లో ఈ ఒప్పందం జరిగిందని వివరించే ప్రయత్నం చేసినా, ధర్మాసనం మరిన్ని వాదనలు వినేందుకు నిరాకరించింది. 2005 మే 31న ఢిల్లీ హైకోర్టు హిందూజా సోదరులు శ్రీచంద్, గోపీచంద్, ప్రకాశ్ హిందూజాలతో పాటు స్వీడన్‌కు చెందిన ఏబీ బోఫోర్స్ కంపెనీపై ఉన్న క్రిమినల్ కేసులను కొట్టివేసింది. అప్పట్లో దర్యాప్తు తీరుపై కూడా సీబీఐని హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఆ తీర్పును సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన అప్పీల్‌ను కూడా సుప్రీంకోర్టు 2018లో తిరస్కరించింది. అప్పీల్ దాఖలులో 4,522 రోజుల ఆలస్యం జరిగిందని పేర్కొంటూ దానిని స్వీకరించలేదు. 1986లో భారత ప్రభుత్వం స్వీడన్‌కు చెందిన ఏబీ బోఫోర్స్ సంస్థతో రూ.1,437 కోట్ల విలువైన 400 హోవిట్జర్ గన్‌ల కొనుగోలు ఒప్పందం చేసుకుంది. 1987లో ఈ ఒప్పందంలో అక్రమ కమీషన్లు చెల్లించారనే ఆరోపణలు వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం చెలరేగింది. అనంతరం సీబీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. తాజాగా సుప్రీంకోర్టు చివరి పిటిషన్‌ను కూడా కొట్టివేయడంతో బోఫోర్స్ కేసు చట్టపరంగా ముగిసినట్లైంది.

# చట్టం చేస్తున్నాం... బీసీలకు సంరక్షణ కల్పిస్తాం

కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నేతన్న సేవలో సంక్షేమ పథకాన్ని సీఎం ప్రారంభించారు. రాష్ట్రంలోని అర్హులైన చేనేత కుటుంబాలకు రూ. 25 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని సీఎం అందించారు. మొత్తంగా 71,536 చేనేత కుటుంబాలకు రూ.179 కోట్లను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అలాగే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నా... రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం-అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడడం లేదని ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని అడ్డుకునేలా జరుగుతున్న కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తతో ఉండాలని సూచించారు. ఇలాంటి వారి విషయంలో ప్రభుత్వం కఠినంగా ఉంటుందని... ప్రజలు కూడా కుట్రలు పన్నే వారి నైజాన్ని గమనించాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకునేలా ఆగస్ట్ 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఇది మరపురాని రోజుగా ఉండాలనే నేతన్న సేవలో... పథకాన్ని ప్రారంభించాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాదు... చెప్పని వాటినీ అమలు చేస్తున్నామనడానికి నేతన్న సేవలో పథకమే నిదర్శనం. చేనేత కేవలం ఒక వృత్తే కాదు... భారతీయ సంస్కృతికి ప్రతీక. దేశం గర్వించే కళ చేనేత. మన రాష్ట్రం అనేక చేనేత కళలకు నిలయం. అలాంటి వర్గానికి ఆసరాగా ఉంటున్నాం. చీరాల, వెంకటగిరి, ధర్మవరం, ఉప్పాడ, మంగళగిరి, పొందూరు, పెడన, శ్రీకాళహస్తి, నరసాపురం... ఇలా రాష్ట్రంలో అనేక చేనేత ఉత్పత్తులు విశిష్ట గుర్తింపు పొందాయి. 1.27 లక్షల మంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. నేతన్న సేవ పథకమే కాదు... ఇప్పటికే నేతన్నలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం కలుగుతోంది. చేనేతలకు 50 ఏళ్లకే ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పెన్షన్ అందిస్తున్నాం. 85 వేల మంది చేనేతలకు ఫించన్‌గా రూ.4 వేల చొప్పున నెలకు రూ.35 కోట్లు ఇస్తున్నాం. రూ.420 కోట్లు ఏడాదికి ఖర్చు పెడుతున్నాం. రాష్ట్రంలోని 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ ద్వారా రూ.79 కోట్లు ఇచ్చాం. స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద రూ.10 కోట్ల వ్యయంతో 10 చేనేత క్లస్టర్లకు ఆమోదం పొందాయి. హ్యాండ్లూమ్ మార్కెటింగ్ అసిస్టెన్స్ కార్యక్రమంతో నేత కార్మికులకు నేరుగా మార్కెట్ అవకాశాలు వచ్చాయి. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కు ఏర్పాటు చేస్తున్నాం. అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం కూడా వస్తోంది. విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుంది."అని సీఎం చంద్రబాబు అన్నారు.

# హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్ నిర్మాణం

దీనికి అదనంగా ఏటా రూ.6 కోట్ల లైసెన్స్ ఫీజు చెల్లించాలని షరతు విధించడంతో ఈ ప్రతిపాదనను టీజీఎస్ఆర్టీసీ తిరస్కరించిందని గద్కరీ వివరించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో హెచ్ఎంటీ భూములకు సమీపంలోనే 100 ఎకరాల స్థలాన్ని టీజీఎస్ఆర్టీసీకి కేటాయించిందని గద్కరీ స్పష్టం చేశారు. ప్రస్తుతం జగద్గిరిగుట్ట మీదుగా 28 జిల్లా బస్సులు, 47 సిటీ బస్సులు రోజూ 404 ట్రిప్పులు నడుపుతున్నాయని, కొత్త డిపోతో ఈ ప్రాంతంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపాదిత గాజులరామారం డిపోను అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దనున్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే బస్సుల కోసం ప్రత్యేకంగా ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్, సిటీ బస్సుల కోసం మరో టెర్మినల్ ఏర్పాటు చేస్తారు. పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సహించేందుకు ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక ఛార్జింగ్ స్టేషన్‌ను కూడా నిర్మించనున్నారు. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులు నగరం నడిబొడ్డుకు రాకుండా ఇక్కడి నుంచే తమ సర్వీసులను నడుపుతాయి. తద్వారా ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్టాండ్లపై ఒత్తిడి తగ్గి, నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించగలదని ప్రభుత్వం భావిస్తోంది.

# రూ.వేల కోట్ల జరిమానా

మిగిలిన నిధులను రాబోయే ఐదేళ్లలో అవగాహన, నివారణ కార్యక్రమాలు, స్క్రీనింగ్ సేవలు, ఇతర సంబంధిత ఖర్చుల కోసం వినియోగించాలని ఆదేశించింది. ఈ కేసులో గత మార్చి నెలలో వెలువడిన తీర్పునకు ఇది కొనసాగింపు కావడం గమనార్హం. ఆ సమయంలో మెటా ఉద్దేశపూర్వకంగానే పిల్లల మానసిక ఆరోగ్యానికి హాని కలిగించిందని, లైంగిక దోపిడీకి సంబంధించిన సమాచారాన్ని దాచిపెట్టిందని నిర్ధారించిన జ్యూరీ, కంపెనీకి 375 మిలియన్ డాలర్ల సివిల్ పెనాల్టీ విధించింది. ఈ కేసు విచారణలో ప్రాసిక్యూటర్లు మెటా ప్లాట్‌ఫామ్‌లలో కీలక మార్పులు చేయాలని కోరారు. ముఖ్యంగా యువతను వ్యసనపరులుగా మార్చే ఫీచర్లను నియంత్రించాలని, వయసు నిర్ధారణ పద్ధతులను కఠినతరం చేయాలని, పిల్లల లైంగిక దోపిడీని అరికట్టేందుకు డిఫాల్ట్ ప్రైవసీ సెట్టింగులను మెరుగుపరచాలని వాదించారు. అయితే, ప్రాసిక్యూటర్ల అభ్యర్థనలను కోర్టు పాక్షికంగానే అంగీకరించింది. 13 ఏళ్లలోపు పిల్లలకు వయసు నిర్ధారణను తప్పనిసరి చేయాలన్న వాదనను తోసిపుచ్చింది. అమెరికాలోని 'చిల్డ్రన్స్ ఆన్‌లైన్ ప్రైవసీ ప్రొటెక్షన్ యాక్ట్' (సీఓపీపీఏ) ప్రకారం కేవలం వయసు నిర్ధారణ కోసం పిల్లల నుంచి వ్యక్తిగత సమాచారం సేకరించడం కుదరదని కోర్టు స్పష్టం చేసింది. అంతేగాక ఇతర సోషల్ మీడియా కంపెనీలకు లేని నిబంధనలను కేవలం మెటాపై మాత్రమే విధించడం సరికాదని, అది కంపెనీపై అనవసర భారం మోపుతుందని అభిప్రాయపడింది. ఈ తీర్పుపై మెటా ఇంకా స్పందించలేదు. ఇదిలా ఉంటే.. ఇటీవల మెటాకు చెందిన ఏఐ మోడల్ సైబర్ సెక్యూరిటీ పరీక్షల్లో భాగంగా బయటి సర్వీస్‌లోకి హ్యాక్ చేయడం, టెక్నాలజీపై నియంత్రణకు సంబంధించి కొత్త ఆందోళనలను రేకెత్తించింది.

# ఈనెల 10న సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 7 : కొత్తగూడెంలోనిశేషగిరి భవన్ లో కార్మిక సంఘాల నాయకుల విలేకరుల సమావేశం నిర్వహించారు. 12వ వేజ్ బోర్డు అమలులో జాప్యాన్ని నిరసిస్తూ ఈనెల 10న సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ ..సింగరేణి కార్మికులకు 12వ వేతన సంఘం ఏఃఅఅఎ కమిటీని ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చాలా మొండి వైఖరిగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కోల్ ఇండియా యాజమాన్యం సైతం తక్కువ వేతనాలతో 12వ వేజ్ బోర్డును తక్కువ వేతనాలతో సరి చేయాలని చూస్తున్నారని, కుట్ర జరుగుతుందని విమర్శించారు.జె బి సి సి ఐ జూలై 12 2026 నుండి 12వ వేతన సంఘం అమలు చేయాల్సి ఉందన్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ని అమలు చేసి కోల్ ఇండియాలో ఉన్న బొగ్గు గని కార్మికులకు నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చేసి, కేంద్ర సంఘాలకు కూడా ఎన్నికలు పెట్టాలని కుట్రలు చేస్తుందని విమర్శించారు.51 శాతం ఓట్లు వచ్చిన యూనియన్ ను వన్ యూనియన్ ఫర్ వన్ ఇండస్ట్రీ విధానం అమలు చేసేదుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. 20 శాతం ఓట్లు వచ్చిన వారు మాత్రమే ట్రేడ్ యూనియన్ నెగోషియేషన్లో ఉండాలన్న కండిషన్ల పేరుతో 12 వేజ్ బోర్డును జాప్యం చేస్తున్నారని విమర్శించారు.ఈ నేపథ్యంలో జాతీయ బొగ్గు గని కేంద్ర కార్మిక సంఘాలు ఐక్యమై ఈనెల 10వ తారీఖున ఆల్ జనరల్ మేనేజర్స్ కార్యాలయాల ఎదుట కార్మికుల ధర్నా చేయనున్నట్లు తెలిపారు.సెప్టెంబర్ 12వ తారీఖున దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులు, అఖిలపక్ష కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద సదస్సును ఏర్పాటు చేసి 12వ వేజ్ బోర్డు కార్మికులకు లాభదాయకంగా ఉండాలని, కోల్ ఇండియాలో ఉన్న యాజమాన్యం నుండి వైఖరికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు తీర్మానం చేయనున్నట్లు తెలిపారు.

# వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

## -పిడిఎస్‌యు డిమాండ్

నిజామాబాద్, ఆగస్టు 7 : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఆర్మూర్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎస్టీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని విద్యార్థులు పట్ల ఆమానుషంగ బూతులు తిడుతున్న వాడిని సస్పెండ్ చేయాలని నిజామాబాద్ కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించడం జరిగింది... ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు×డి నిఖిల్....... మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ ఎస్పీ బాలుర వసతి గృహంలో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు వసతిపురం ప్రారంభమై 40 రోజులు గడుస్తున్నా నేటి వరకు విద్యార్థులకు సకాలంలో పౌష్టికంగా మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని అన్నారు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని వసతి గృహ వార్డెన్ గోదావరి గారిని విద్యార్థులు అడగగా తనకు ఇష్టం వచ్చిన రీతిలో విద్యార్థులు బూతులు తిడుతూ మీరు హాస్టల్ నుండి వెళ్లిపోవాలని హుకుం జారీ చేస్తుందని అన్నారు.. అదేవిధంగా విద్యార్థులు వార్డెన్ దగ్గరికి మెనూ ప్రకారం భోజనం అందించాలని అడిగితే మీరు మహిళ అని చూడకుండా దగ్గరికి వస్తారా అంటూ వారిని భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుందని అన్నారు అంతేకాదు వసతి గృహంలో పరిశుభ్రత పాటించడం లేదని మూత్రశాలలు బాత్రూంలను సైతం సరిగ్గా పరిశుభ్రతగా ఉంచకుండా పూర్తిగా గదులలో వాసనతో నిండిపోయిందని అన్నారు.. అదేవిధంగా బాలుర వసతి గృహంలో మహిళా వార్డెన్ ను వెంటనే తొలగించాలని విద్యార్థులకు పౌష్టికంగా మెనూ ప్రకారం భోజనం అందించాలని వారి డిమాండ్ చేశారు లేని పక్షంలో పాడెన్ మేడంను తొలగించే వరకు పోరాటం విద్యార్థులతో కలిసి చేస్తామని వారు హెచ్చరించారు .. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కార్యదర్శి యాస్ దుర్గా ప్రసాద్ ఆర్మూర్ ఏరియా ప్రధాన కార్యదర్శి రాజు , నాయకులు వినోద్ ఎస్టి బాయ్స్ కాలేజ్ హాస్టల్ అధ్యక్షుడు పి. రాజేష్ , ప్రధాన కార్యదర్శి ఎస్. మంగల్దీ , ఉపాధ్యక్షుడు బాలాజీ , భార్గవ్ , సహాయ కార్యదర్శి ఆదిత్య , నాయకులు వినోద్ , అజయ్ , తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కోసం వరుణయాగం

యాగ పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ మహా వరుణ యాగాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి చైర్మన్ తెలిపారు.ఖఇ

# హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కొత్త క్లౌడ్ రీజియన్..

రీజియన్ల సంఖ్య నాలుగుకు చేరుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఎంటర్‌ప్రైజ్ సేవలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సంస్థ వెల్లడించింది. తెలంగాణలో ఏర్పాటైన ఈ నూతన రీజియన్ ద్వారా వినియోగదారులు తమ డేటాను స్థానికంగానే భద్రపరుచుకోవచ్చు. దీనివల్ల అత్యున్నత భద్రతతో పాటు వేగవంతమైన సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే పూణె, చెన్నై, ముంబై నగరాల్లో మైక్రోసాఫ్ట్‌కు క్లౌడ్ రీజియన్లు ఉండగా, తాజా విస్తరణతో భారత్‌లో అతిపెద్ద హైపర్‌స్కేల్ క్లౌడ్ నెట్‌వర్క్ కలిగిన సంస్థగా మైక్రోసాఫ్ట్ నిలిచింది. సేవల్లో ఎలాంటి అంతరాయాలు కలగకుండా ఉండేందుకు వీలుగా ఈ కేంద్రంలో మూడు అవైలబిలిటీ జోన్‌లను ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా, 2030 నాటికి నీటి వినియోగాన్ని గణనీయంగా తగ్గించే లక్ష్యంతో ఇందులో "జీరో-వాటర్ కూలింగ్" సాంకేతికతను వినియోగిస్తున్నారు. అదానీ గ్రూప్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పీబీ పే వంటి ప్రముఖ భారతీయ సంస్థలు ఇప్పటికే ఈ హైదరాబాద్ రీజియన్ సేవలను వినియోగించు కుంటున్నాయి. భారత్‌లో డిజిటల్, ఏఐ మౌలిక సదుపాయాల కోసం మైక్రోసాఫ్ట్ ప్రకటించిన 20.5 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులలో భాగంగా ఈ నూతన రీజియన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ మాట్లాడుతూ, ఏఐ సాంకేతికతతో విలువైన ఫలితాలను సాధించాలంటే, డేటాకు సమీపంలో నమ్మకమైన మౌలిక సదుపాయాలు ఉండటం అత్యంత కీలకమని పేర్కొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

దాడులను అడ్డుకోవాల్సిన పోలీసులే బాధితులైన వైసీపీ నాయకులను అరెస్ట్ చేయడం విచారకరమని బొత్స విమర్శించారు. డీఎస్సీ నియామకాల అక్రమాలపై ప్రభుత్వం సీబీఐ విచారణ జరిపించాలని, ఈ దందాకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దాడులు చేసిన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వం ఎంతగా అణచివేయాలని చూసినా ప్రజా సమస్యలపై తమ పోరాటం ఆగేది లేదని బొత్స స్పష్టం చేశారు.

## ఎఫ్‌సీఆర్ఏ చట్ట సవరణపై యూఎస్ ప్రజాప్రతినిధి అభ్యంతరం.. స్పందించిన భారత్

ఢిల్లీ, ఆగస్టు 7 : విదేశీ నిధుల నియంత్రణకు ఉద్దేశించిన ఎఫ్‌సీఆర్ఏ చట్టానికి భారత్ చేయనున్న సవరణలపై అమెరికా ప్రతినిధుల సభ సభ్యుడు రైలీ మూర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. చట్టాలు, వాటి సవరణలు తమ అంతర్గత విషయాలని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అమెరికా సహా అనేక దేశాల్లో ఇలాంటి చట్టాలు ఉన్నాయని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ప్రజాస్వామిక పద్ధతుల్లో భారత్ చట్టాల రూపకల్పన చేస్తుందని చెప్పారు. దేశీయ చట్టాలకు వాటికంటూ ప్రత్యేక నేపథ్యం ఉంటుందని చెప్పారు. ఈ దృష్టికోణంలోనే చట్టాలను విశ్లేషించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతిపాదిత సవరణలపై రైలీ మూర్ ఇటీవల స్పందిస్తూ పలు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సవరణలు చట్ట రూపం దాలిస్తే యూఎస్-భారత్ ద్వైపాక్షిక బంధాలు దెబ్బతింటాయని అన్నారు. ఈ సవరణలతో మతపరమైన చారిటీ సంస్థలను భారత్ నియంత్రించే అవకాశం ఉందని హెచ్చరించారు. అయితే, విదేశీ నిధులతో దేశ సార్వభౌమత్వం, సమగ్రత, భద్రత, ప్రజాప్రయోజనాలు, ప్రజాస్వామిక సంస్థలపై ప్రతికూల ప్రభావం పడకుండా భారత్ ఎఫ్‌సీఆర్ఏ చట్టాన్ని గతంలో తీసుకొచ్చింది. ఇక విదేశీ నిధులతో నడిచే సంస్థల కార్యకలాపాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం, మెరుగైన నిర్వహణ కోసమే తాజా మార్పులను ప్రతిపాదిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వవర్గాలు తెలిపాయి.

# నిజాయితీ ఉంటే అమిత్ షాతో రాజీనామా చేయించండి

### మోహన్ భాగవత్‌కు కేసీ వేణుగోపాల్ సవాల్?

న్యూఢిల్లీ,ఆగస్ట్7 : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్? (ఆర్?ఎస్?ఎస్?) చీఫ్? మోహన్? భాగవత్? ఇటీవల జెన్?-జీపై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ శుక్రవారం తీవ్రంగా స్పందించారు. యువత పట్ల ఆయనకు నిజంగా నిజాయితీ ఉంటే, కేంద్ర హోంమంత్రి అమిత్? షా చేత రాజీనామా చేయించాలని సవాల్ విసిరారు. అంతేకాదు ప్రస్తుతం ప్రభుత్వాన్ని ఆర్?ఎస్?ఎస్? నడిపిస్తోందని, కనుక నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై ఇటీవల జరిగిన పోలీసు చర్యకు ఆ సంస్థే బాధ్యత వహించాలని అన్నారు.ప్రభుత్వాన్ని ఆర్?ఎస్?ఎస్? నియంత్రిస్తోంది. వారికి జెన్? జీ యువతపై నిజంగానే శ్రద్ధ ఉంటే, కేంద్ర హోంమంత్రిని రాజీనామా చేయమని మోహన్ భాగవత్ అడగాలి. లేదంటే కనీసం పార్లమెంట్?కు వచ్చి విద్యార్థులకు, అలాగే ప్రధానమంత్రికి క్షమాపణలు చెప్పాలి.

# పెద్దపల్లిలో బిర్యానీ బండారం బట్టబయలు?

**-చికెన్‌లో దుర్వాసనతో వినియోగదారుల ఆగ్రహం..**

**-అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు**



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : పెద్దపల్లి పట్టణంలోని ఓ ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహార నాణ్యతపై మరోసారి ప్రశ్నలు తలెత్తాయి. తాజాగా మయూరి రెస్టారెంట్‌లో వడ్డించిన చికెన్ బిర్యానీలోని చికెన్ ముక్కల నుంచి దుర్వాసన వస్తోందని ఇద్దరు వినియోగదారులు తీవ్ర ఆరోపణలు చేస్తూ హోటల్ నిర్వాహకులను నిలదీశారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం 8 ఇన్‌లైన్ కాలనీకి చెందిన బుక్ లోతు రవికుమార్, నాయి కోటి నరేష్ శుక్రవారం మధ్యాహ్నం భోజనం కోసం మయూరి రెస్టారెంట్‌కు వెళ్లి రెండు చికెన్ బిర్యానీలు ఆర్డర్ చేశారు. అయితే, బిర్యానీలో వడ్డించిన చికెన్ ముక్కల నుంచి భరించలేని దుర్వాసన రావడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. వెంటనే ఆ చికెన్ ముక్కలను కౌంటర్ వద్దకు తీసుకెళ్లి, "మీరే వాసన చూసి చెప్పండి" అంటూ హోటల్ నిర్వాహకులను ప్రశ్నించినట్లు తెలిపారు. ఇంత జరిగినా సంబంధిత అధికారులు మాత్రం స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు సమాచారం ఇచ్చినా, "వాట్సాప్‌లో ఫోటోలు పంపండి... తర్వాత చూస్తాం" అన్న సమాధానం తప్ప ఎవరూ సంఘటనా స్థలానికి వచ్చి తనిఖీలు నిర్వహించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆహార నాణ్యతపై ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు వెంటనే స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అంటున్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు. ఈ ఘటనపై ఆహార భద్రతా శాఖ అధికారులు రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించి, విక్రయిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించాలని, ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఓ

# రాహుల్ ప్రయాగ్‌రాజ్ సభకు అనుమతి

న్యూఢిల్లీ,ఆగస్ట్7 : ఆగస్టు 8న ప్రయాగ్‌రాజ్‌లో రాహుల్ గాంధీ తలపెట్టిన 'ఛాత్రోన్ కీ గూంజ్' (విద్యార్థుల గళం)సభకు యోగీ సర్కారు అనుమతిచ్చింది. పేపర్ లీకులు, నిరుద్యోగంపై విద్యార్థులతో రాహుల్ గాంధీ ఈసభలో ముఖాముఖి చర్చించనున్నారు. అయితే ముందుగా సభా వేదిక అయిన కేపీ గ్రౌండ్‌కు గతంలో ఇచ్చిన అనుమతిని రద్దు చేసి తీవ్ర ఉత్కంఠకు కారణమైన కాయస్థ పాఠశాల (కేపీ) ట్రస్ట్.. గురువారం అర్ధరాత్రి వెనక్కి తగ్గింది. కొన్ని షరతులతో సభ నిర్వహణకు మళ్లీ అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించింది. సదస్సుకు పర్మిషన్ రావడంతో కాంగ్రెస్ శ్రేణులు సభా ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8:30 గంటల వరకు కేపీ గ్రౌండ్‌లో వేలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువతతో నేరుగా సంభాషిస్తారు రాహుల్ గాంధీ.

# విచారణకు సహకరించని ట్రైనీ ఐపిఎస్

**మరోమారు కస్టడీ కోరిన పోలీసులు**

హైదరాబాద్,ఆగస్ట్7 : ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి రెండు రోజుల పోలీసు కస్టడీ ముగిసింది. లైంగిక వేధింపుల కేసు విచారణ సందర్భంగా కస్టడీలో కృష్ణారెడ్డి నోరు మెదపలేదని తెలుస్తోంది. పోలీసులు అడిగిన చాలా ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పేందుకు నిరాకరించినట్లు సమాచారం. దీంతో మరోసారి కస్టడీకి కోరుతూ ఉప్పర్‌పల్లి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. విచారణకు కృష్ణారెడ్డి సహకరించలేదని, మరికొన్ని కీలక విషయాలు తెలుసుకునేందుకు నిందితుడిని కస్టడీకి అప్పగించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం నాడు కోర్టులో ఈ పిటిషన్ విచారణకు వచ్చే అవకాశం ఉంది. అత్తాపూర్ పోలీసులు ఆయనపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్), ఐటీ చట్టం కింద కేసులు నమోదు చేశారు. విచారణలో భాగంగా కృష్ణారెడ్డిని తమకు రెండు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఉప్పర్‌పల్లి కోర్టులో పోలీసులు ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గత బుధవారం కస్టడీకి అనుమతించింది. కోర్టు ఆదేశాల మేరకు గురు, శుక్రవారాల్లో అత్తాపూర్ పోలీస్ స్టేషన్, ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారుల పర్యవేక్షణలో విచారణ జరిగింది. అయితే, కృష్ణారెడ్డి సహకరించకపోవడంతో పోలీసులు మరోసారి కోర్టును ఆశ్రయించారు.

# విద్యార్థుల ఫీజులు డిస్‌ప్లే చేయాలి

**పాఠశాలలకు ప్రభుత్వం ఆదేశం**

హైదరాబాద్,ఆగస్ట్7 : విద్యార్థుల పాఠశాల ఫీజుల వివరాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఫీజుల వివరాలను డిస్‌ప్లే చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. పాఠశాల నోటీసు బోర్డు, వెబ్‌సైట్‌తో పాటు పాఠశాల విద్యాశాఖ పోర్టల్‌లోనూ పొందుపరచాలని స్పష్టం చేసింది. నిబంధనలు పాటించని పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని.. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఫీజుల స్ట్రక్చర్ ప్రదర్శించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

# సర్పంచులు లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-రామగిరి మండల స్థాయి సమావేశంలో గ్రామ సమస్యలపై చర్చ**

**-మండల ప్రత్యేక అధికారి శ్రీనాథ్**



రామగిరి, ఆగస్టు 07(ది క్రైమ్ న్యూస్):-రామగిరి మండల స్థాయి సమావేశం మండల ప్రత్యేక అధికారి శ్రీనాథ్ అధ్యక్షతన శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, సింగిల్ విండో చైర్మన్ ఇనుగంటి భాస్కర్‌రావు హాజరయ్యారు.మండలంలోని అన్ని శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, విద్యుత్, రహదారులు, పారిశుద్ధ్యం, అంగన్‌వాడీ కేంద్రాలు, వైద్య సదుపాయాలు, వీధి దీపాలు, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.కొన్ని సమస్యలు చాలాకాలంగా పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటికి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని సర్పంచులు కోరారు. అలాగే గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వివరించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సర్పంచులు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసుకుని, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి శ్రీనాథ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సర్పంచులు ప్రస్తావించిన ప్రతి సమస్యను సంబంధిత అధికారులు బాధ్యతగా తీసుకుని పరిష్కరించాలని కోరారు. వచ్చే మండల సమావేశం నాటికి సమస్యల పరిష్కారంలో పురోగతి కనిపించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శైలజారాణి, తహసీల్దార్ సుమన్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ లక్ష్యం

**ఒంటరి పోరాటంతోనూ అధికారం సాధిస్తాం**

**బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు వెల్లడి**

న్యూఢిల్లీ,ఆగస్ట్7 : తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ టార్గెట్ అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. అధికారం చేపట్టే విషయంలో ఎవరితోనూ పొత్తు ఉండదని పేర్కొన్నారు. తెలంగాణలో జనసేనతో సహా ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని ఆయన తేల్చి చెప్పారు. అయితే, ఎన్డీయే కూటమిలో జనసేన పార్టీ భాగస్వామి అని, దానిపై జాతీయస్థాయిలోనే నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బీజేపీ బలోపేతంపై కీలకంగా చర్చించారు. నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితిని సమీక్షించారు. సంస్థాగత విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపైనా చర్చ జరిగింది. అనంతరం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారం కోసం రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 937 మండలాల్లో పార్టీని బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని, కచ్చితంగా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ తరహాలో ఇక్కడా విజయం సాధించి అధికారం చేపడతామన్నారు. రాష్ట్రంలోని కీలక నేతలంతా బీజేపీలో చేరేందుకు సమయం కోసం వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ నేతల మధ్య విభేదాలు లేవని, భేదాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయని రాంచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని, కలిసి పోరాటం చేయాలని నితిన్ నబీన్ దిశానిర్దేశర చేశారని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో మరోసారి సమావేశం నిర్వహిస్తామని రాంచందర్ రావు తెలిపారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి నితిన్ నబీన్.. రాష్ట్రానికి వస్తారని, ఇక్కడి నేతలతో సమావేశమై దిశానిర్దేశర చేస్తారన్నారు. ప్రజా సమస్యల విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతామని ఈ సందర్భంగా ఆయన తేల్చి చెప్పారు. కాగా, ఈ సమావేశంలో సునీల్ బన్సల్, అభయ్ పాటిల్ వంటి నేతలు కూడా పాల్గొన్నారు.

# బోనాల పండగతో 9న మద్యం దుకాణాల మూసివేత

హైదరాబాద్,ఆగస్ట్7 : మందుబాబులకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేశ్ షాక్ ఇచ్చారు. బోనాల పండుగ సందర్భంగా ఆగస్టు 9న మద్యం దుకాణాలను మూసివేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రోజు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు వైన్ షాపులు, కల్లు దుకాణాలు, బార్లు మూసివేయాలని సీపీ రమేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. కూకట్‌పల్లి, అల్లాపూర్, రాయదుర్గం, జీడిమెట్ల, మేడ్చల్, చందానగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని సీపీ రమేశ పేర్కొన్నారు. రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లకూ ఈ ఆదేశాలు వర్తిస్తాయని ఆయన తెలిపారు. అయితే స్టార్ హోటళ్లలోని బార్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లకు మినహాయింపు ఉంటుందని వెల్లడించారు. ప్రజా శాంతి, భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బోనాల వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు సీపీ రమేశ్ పేర్కొన్నారు.

# చేనేత సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

**పీపుల్స్ ప్లాజాలో చేనేత ప్రదర్శన ప్రారంభం**

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి**

హైదరాబాద్తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. పీపుల్స్ ప్లాజాలో 100కు పైగా చేనేత స్టాల్స్ ప్రారంభించినట్లు తెలిపారు. ఆగస్టు 7 నుంచి 16 వరకు చేనేత వస్త్ర ప్రదర్శన కొనసాగుతుందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలను సత్కరిస్తామని చెప్పారు. చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి, వారసత్వానికి చేనేత ప్రతీకన్నారు. గద్వాల, పోచంపల్లి, నారాయణపేట చేనేతకు ప్రపంచస్థాయిలో గుర్తింపు ఉందని మంత్రి తెలిపారు. చేనేత కార్మికుల జియో ట్యాగింగ్‌లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. ఎఎఈఃు ద్వారా యువతకు ఆధునిక చేనేత నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. 'నేతన్న భరోసా' కింద ఏడాదికి రూ.18 వేల ఆర్థిక సాయం అందజేస్తున్నామని, 'నేతన్నకు భద్రత' పథకంలో రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. చేనేత రుణమాఫీకి రూ.49.27 కోట్లు విడుదల చేశామన్నారు. చేనేత రంగానికి మొత్తం రూ.980 కోట్లు ప్రభుత్వ విడుదల చేసినట్లు చెప్పారు. వేములవాడ యార్న్ డిపో ద్వారా 3096 మెట్రిక్ టన్నుల నూలు సరఫరా అవుతోందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న చేనేత సహకార సంఘాల ఎన్నికల నిర్వహిస్తామన్నారు. రైతన్నకు, నేతన్నకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# వివాదాస్పద ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు

**ఉభయ సభల ఎంపీలకు కాంగ్రెస్ విప్ జారీ**

న్యూఢిల్లీ,ఆగస్ట్7 : వివాదాస్పద ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా తమ పార్టీకి చెందిన ఉభయ సభల ఎంపీలకు కాంగ్రెస్ విప్ జారీ చేసింది. ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లుపై ప్రభుత్వం చర్చ చేపట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో రాజ్యసభ, లోక్‌సభ రెండింటిలోనూ కాంగ్రెస్ ఎంపీలు తప్పనిసరిగా హాజరు కావాలని అధిష్ఠానం స్పష్టం చేసింది. ఆగస్టు 10, 11, 12 తేదీల్లో తమ తమ సభల్లో తప్పనిసరిగా హాజరు కావాలని పార్లమెంటు సభ్యులను కోరింది. ఈ మేరకు రాజ్యసభలోని కాంగ్రెస్ చీఫ్ విప్ జైరామ్ రమేశ్ విప్ జారీ చేశారు. ఈ సందర్భంగా 2026 ఆగస్టు 10, 11, 12 తేదీల్లో రాజ్యసభలో చాలా ముఖ్యమైన అంశాలను చర్చకు తీసుకోనున్నట్లు జైరామ్ రమేశ్ తెలిపారు. ఆయా తేదీల్లో ఉదయం 11 గంటల నుంచి సభ వాయిదా పడే వరకు తప్పనిసరిగా సభలో సభ్యులు ఉండాలని, పార్టీ వైఖరికి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని అత్యంత ముఖ్యమైనదిగా పరిగణించాలని కోరారు. మరోవైపు, లోక్‌సభలోని కాంగ్రెస్ సభ్యులకూ పార్టీ ఇదే విధమైన విప్ జారీ చేసింది. ఆ మూడు రోజుల పాటు కాంగ్రెస్ ఎంపీలంతా తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొంది. అదేవిధంగా ఇండియా కూటమిలోని అన్ని మిత్రపక్షాలకు ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆయా పార్టీల ఎంపీలందరూ హాజరుకావాలని కోరింది. కాగా, ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే, వచ్చే వారం జరగబోయే తాత్కాలిక ప్రభుత్వ కార్యకలాపాల జాబితాను పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి వెల్లడించారు. దాంట్లో ఆ రెండు బిల్లుల గురించి మంత్రి ఎక్కడా ప్రస్తావించలేదు.

# చిన్నతరహా పరిశ్రమలకు పెద్దపీట

**చేతివృత్తులు, రైతులకు మార్కెట్ అవకాశాలు**

**బ్రిక్స్ మంత్రుల సమావేశంలో నర్ణయం**

**కేంద్రమంత్రి పీయూష్ గోయల్**

జైపూర్,ఆగస్ట్7 : దేశంలోని చిన్న తరహా పరిశ్రమలు, చేతివృత్తుల కళాకారులు, రైతులు, మత్స్యకారుల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో అవకాశాలు పెంచేందుకు వీలుగా కేంద్రం సరికొత్త చర్యలు తీసుకుంది. ఇందుకోసం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను సవరించినట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. జైపూర్‌లో జరిగిన 'బ్రిక్స్' వాణిజ్య, పరిశ్రమల మంత్రుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ-కామర్స్ ద్వారా అంతర్జాతీయ లబ్ధి: హ్యాండ్‌లూమ్స్, హస్తకళలు, టెక్స్‌టైల్స్, పాదరక్షలు, ఆహార ఉత్పత్తులను పెద్ద ఎత్తున ఈ-కామర్స్ వేదికల ద్వారా విదేశాలకు ఎగుమతి చేసేందుకు నిబంధనలను సరళీకృతం చేశారు. భారతదేశంలోని గ్రామీణ కళాకారులు, ఎంఎస్‌ఎంఈలు , రైతులకు ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లను అందుబాటులోకి తేవడమే లక్ష్యమని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి బ్రిక్స్ దేశాల్లో పెట్టుబడులు, కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించడంపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. సభ్య దేశాల మధ్య వాణిజ్య పక్రియను మరింత డిజిటలైజ్ చేయడం, కాగిత రహిత పక్రియగా మార్చడం, ఓఃూఓఇలకు అవసరమైన ఆర్థిక సాయం వేగంగా అందించడంపై నిర్ణయాలు తీసుకున్నారు. కాగా, బ్రిక్స్ కూటమికి కామన్ కరెన్సీ ఏర్పాటు చేసే ఆలోచనకు భారతదేశం మద్దతు ఇవ్వడం లేదని ఈ సందర్భంగా పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. జాతీయ చేనేత దినోత్సవం (ఆగస్టు 7) సందర్భంగా తీసుకున్న ఈ నిర్ణయం ఖాదీ, కుటీర పరిశ్రమలు, తోలు రంగానికి చెందిన కళాకారులకు ఎంతో మేలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎపిలో పిడుగులతో కూడిన వర్షాలు

**రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడి**

అమరావతి,ఆగస్ట్7 : ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో రెండు రోజుల పాటు పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. వాయువ్య బంగాళాఖాతంలో రానున్న 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు వర్షాలకు సంబంధించిన వివరాలను ఆ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. శనివారం ఉత్తరాంధ్రలో ఒకటి, రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, విశాఖ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు తీరప్రాంతంలో గంటకు 40 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ చెప్పారు. తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఉత్తర, మధ్య కోస్తాలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఆయన తెలిపారు. పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కోనసీమ, ఉభయ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు వర్ష సూచన ఉన్నట్లు పేర్కొన్నారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరులో వానలు పడతాయని వెల్లడించారు. అల్లూరి, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో చెదురుమదురుగా.. మార్కాపురం ప్రాంతంతో పాటు రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. సందర్భగా ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా పిడుగులతో కూడిన వర్షాల సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్స్ వంటి వాటి వద్ద నిలబడవద్దని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ హెచ్చరించారు.

# రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

**22 మందిని బదిలీ చేస్తే ఉత్తర్వులు**

**విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా జె.శ్యామలరావు**

**రహదారులు, భవనాల శాఖ కార్యదర్శిగా కోన శశిధర్**

**జెడిలో రిపోర్ట్ చేయాలని ఆమ్రపాలికి ఆదేశం**

అమరావతి,ఆగస్ట్7 : ఏపీలో పలువురు ఐఏఎస్‌లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 20 మంది ఐఏఎస్‌లు, ఇద్దరు ఐఎఫ్‌ఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా జె.శ్యామలరావు, రహదారులు, భవనాల శాఖ కార్యదర్శిగా కోన శశిధర్, ఏపీఎస్ ఆర్టీసీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎం.శివప్రసాద్‌ను నియమించింది. టూరిజం, యువజన సర్వీసుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఎస్.ఎస్. రావత్, ఆర్కియాలజీ, మ్యూజియం విభాగం కమిషనర్‌గా రేవు ముత్యాలరాజును ప్రభుత్వం నియమించింది. పర్యాటక శాఖ బాధ్యతల్లో ఉన్న ఆమ్రపాలిని బదిలీ చేసి జీఏడీకి రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిపాలనా వ్యవస్థలో కీలక మార్పులు చేపట్టింది. మొత్తం 22 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ, కొత్త పోస్టింగ్‌లను కేటాయించింది. పర్యాటకం, పాఠశాల విద్య, రవాణా, ఆరోగ్యం, హౌసింగ్, టీటీడీ, వీఎమ్ఆర్‌డీఏ, ఏపీ టూరిజం తదితర కీలక శాఖల్లో ఈ మార్పులు చోటుచేసుకున్నాయి. రానున్న గోదావరి పుష్కరాల కోసం సురేశ్ కుమార్, భరత్‌లను ప్రత్యేక అధికారులుగా నియమించింది ప్రభుత్వం. తిరుపతి మున్సిపల్ కమిషనర్‌గా ఎం.జయకృష్ణ, ఏపీఎస్‌ఆర్టీసీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా శివప్రసాద్ నియమితులయ్యారు. ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతల నుంచి ఆమ్రపాలిని రిలీవ్ చేసిన ప్రభుత్వం.. ఆమెను సాధారణ పరిపాలన శాఖకు రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. అలాగే.. తేజ్ భరత్, బి.అనిల్ కుమార్ రెడ్డిలను కూడా జీఏడీకి రిపోర్ట్ చేయాలని సూచించింది. పి.రవి సుభాష్‌కు ఏపీటీడీసీ ఎండీగా బాధ్యతలప్పగించింది. ఇక.. పురావస్తు శాఖ కమిషనర్‌గా ముత్యాలరాజు, ఆరోగ్య శాఖ కమిషనర్‌గా చక్రధర్ బాబుకు అదనపు బాధ్యతలు, డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్‌గా అరుణ్ బాబు నియమితులయ్యారు. విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ కమిషనర్‌గా ప్రఖర్ జైన్, టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ప్రభల గోపీనాథ్, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పద్మావతి నియమితులయ్యారు. అదేవిధంగా హౌసింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా హెప్సిబా రాణి, ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బి.సునీల్ కుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. భారీ స్థాయి ఐఏఎస్ బదిలీలతో రాష్ట్ర పరిపాలనలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. పలు ముఖ్య శాఖలకు కొత్త అధికారులను నియమించడం ద్వారా ప్రభుత్వ యంత్రాంగంలో మరింత సమర్థవంతమైన పాలనకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# 15 రాష్టాల్లో సైబర్ ముఠాల గుట్టురట్టు

**మొత్తం 49 మంది నిందితుల అరెస్టు**

హైదరాబాద్,ఆగస్ట్7 : సైబర్ నేరగాళ్లపై హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. తెలంగాణ సహా 15 రాష్ట్రాల్లో విస్తరించిన సైబర్ ముఠాల గుట్టురట్టు చేశారు. మొత్తం 49 మంది నిందితులను అరెస్టు చేసి, రికవరీ చేసిన రూ.98.89లక్షల డబ్బును బాధితులకు రిఫండ్ చేశారు. జులైలో 70 సైబర్ క్రైమ్ సంబంధిత ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ట్రేడింగ్ మోసాలే అత్యధికంగా జరిగాయని.. ఆ కేసుల్లో 29 మందిని అరెస్టు చేశామని వివరించారు. మొత్తంగా 25 డెబిట్‌కార్డులు, 23 మొబైల్ ఫోన్లు, 3 ల్యాప్‌టాప్‌లు సహా కీలక వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

## సంపాదకీయం

# లోతైన సంక్షోభంలో విద్యా వ్యవస్థ!

ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ప్రజాభిప్రాయానికి స్పందించాల్సిన బాధ్యత కలిగి ఉంటాయి. బాధ్యత అనేది రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. అయితే అది కేవలం మంత్రి రాజీనామాతో ముగియకూడదు. పరీక్షల నిర్వహణ సంస్థలు, నియామక సంస్థలు, పోలీసు దర్యాప్తు యంత్రాంగం, సైబర్ భద్రతా వ్యవస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, పోటీ పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన అన్ని పరిపాలనా సంస్థలకు కూడా సమానంగా వర్తించాలి. సంస్థాగత బాధ్యత లేకుండా రాజకీయ బాధ్యత ప్రతీకాత్మకంగానే మిగిలిపో తుంది. విద్యార్థులపై జరిగిన పోలీసు చర్య ప్రజాస్వామ్య పాలనలో మరో కీలక కోణాన్ని గుర్తుచేస్తుంది. శాంతియుత నిరసన వ్యక్తం చేయడం ప్రతి పౌరుని రాజ్యాంగబద్ధ హక్కు. అదే సమయంలో చట్టం, శాంతి భద్రతలను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. టెక్ ట్రెండ్స్ రాశీఝ్రీ చీవఝం కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాను కేవలం ఒక వ్యక్తి రాజకీయ పరాజయంగా మాత్రమే చూడకూడదు. అది భారత విద్యా వ్యవస్థలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోతున్న లోతైన సంస్థాగత సంక్షోభానికి ప్రతీకగా భావించాలి. ఈ రాజీనామా ప్రజా ఒత్తిడితో జరిగిందా, రాజకీయ వ్యూహంలో భాగమా అన్నది పక్కన పెడితే, విద్యార్థులు లేవనెత్తిన ప్రధాన ప్రశ్నలకు ఇంకా సమాధానాలు లభించలేదు. భారతదేశం తన పరీక్షా వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని తిరిగి నెలకొల్పగలదా? బాధ్యత అనేది కేవలం రాజకీయ త్యాగాలకు మాత్రమే పరిమితమవుతుందా? మౌనంగా ఉండేందుకు నిరాకరిస్తున్న యువత ఆకాంక్షలకు పాలన అనుగుణంగా మారగలదా? విద్యార్థుల ఉద్యమం ఒక చారిత్రక విజయాన్ని సాధించింది. మంత్రి రాజీనామా ప్రజాస్వామ్య పోరాటానికి నైతిక విజయమే అయినప్పటికీ, ఒక వ్యక్తిని మార్చడం ద్వారా వ్యవస్థాగత లోపాలు తొలగిపోతాయని భావించడం సరళీకరణ అవుతుంది. ప్రశ్నాపత్రాల లీకులు, పరీక్షలలో అక్రమాలు, పరిపాలనా పారదర్శకత లోపం, విద్యాసంస్థలపై తగ్గుతున్న విశ్వాసం వంటి సమస్యలు దశాబ్దాలుగా పేరుకుపోయిన నిర్మాణాత్మక వైఫల్యాలు. ఒక రాజీనామాతో అవి అంతరించిపోవు. మరిన్ని కనుగొనండి లైఫ్ స్టైల్ చీవఝం చీవఝంఝుఝువతీం-చాశ్రీంశీ =ఝుం – ఉద్యమ పంథాలో ఉద్యోగ పెన్షనర్లు ఈ ఉద్యమంలో అత్యంత విశేషమైన అంశం జనరేషన్ –జెడ్ ఒక స్వతంత్ర రాజకీయ శక్తిగా అవతరించడం. గతంలో విద్యార్థి ఉద్యమాలు రాజకీయ పార్టీల ఆధిపత్యంలో నడిచినప్పటికీ, ఈ ఉద్యమం డిజిటల్ సమీకరణ, వికేంద్రీకృత నాయకత్వం, సమస్యల ఆధారిత రాజకీయాల చుట్టూ రూపుదిద్దుకుంది. నేటి యువతకు సిద్ధాంత నినాదాల కంటే విద్యా న్యాయం, ఉపాధి అవకాశాలు, పారదర్శక పరిపాలన వంటి అంశాలే ముఖ్యంగా మారాయి. ఇది భారత ప్రజాస్వామ్యంలో భాగస్వామ్య స్వరూపం మారుతున్నదనడానికి నిదర్శనం. ఈ నిరసనలు పరీక్షా సంస్కరణలకే పరిమితం కాకుండా, యువతలో పెరుగుతున్న అసంతృప్తికి ప్రతీకగా మారాయి. నిరుద్యోగం, ఉద్యోగ అవకాశాలపై అనిశ్చితి, వరుసగా జరుగుతున్న పరీక్షా అవకతవకలు, ప్రభుత్వ సంస్థలపై తగ్గుతున్న నమ్మకం –ఇవన్నీ కలిసి యువతలో తీవ్ర నిరాశను కలిగించాయి. అందువల్ల ఈ ఉద్యమం ఒక పరీక్ష గురించి మాత్రమే కాకుండా, ఒక తరం భవిష్యత్తు గురించి సాగిన పోరాటంగా మారింది. ఈ పరిణామం రాజకీయ బాధ్యత గురించి కూడా ఒక ముఖ్యమైన ప్రశ్నను లేవనెత్తింది. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ప్రజాభిప్రాయానికి స్పందించాల్సిన బాధ్యత కలిగి ఉంటాయి. బాధ్యత అనేది రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. అయితే అది కేవలం మంత్రి రాజీనామాతో ముగియకూడదు. పరీక్షల నిర్వహణ సంస్థలు, నియామక సంస్థలు, పోలీసు దర్యాప్తు యంత్రాంగం, సైబర్ భద్రతా వ్యవస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, పోటీ పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన అన్ని పరిపాలనా సంస్థలకు కూడా సమానంగా వర్తించాలి. సంస్థాగత బాధ్యత లేకుండా రాజకీయ బాధ్యత ప్రతీకాత్మకంగానే మిగిలిపోతుంది. విద్యార్థులపై జరిగిన పోలీసు చర్య ప్రజాస్వామ్య పాలనలో మరో కీలక కోణాన్ని గుర్తుచేస్తుంది. శాంతియుత నిరసన వ్యక్తం చేయడం ప్రతి పౌరుని రాజ్యాంగబద్ధ హక్కు. అదే సమయంలో చట్టం, శాంతి భద్రతలను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. ఈ రెండింటి మధ్య సమతుల్యతను పాటిస్తూ, పోలీసు చర్యలు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, పౌరహక్కులను గౌరవించే విధంగా ఉండాలి. ప్రజాస్వామ్యం విభేదాలను అణచివేయడం వల్ల కాదు; ప్రజల ఆందోళనలను నిర్మాణాత్మకంగా వినడం వల్ల బలపడుతుంది. కల్తీ కట్టడికి గట్టి ప్రయత్నం సమకాలీన రాజకీయ చర్చలను ప్రభావితం చేయడంలో సామాజిక మాధ్యమాల పాత్ర కూడా ఎంతో పెరిగింది. మీమ్స్, వ్యంగ్య చిత్రాలు, డిజిటల్ ప్రచారాలు ప్రజల దృష్టిని ఆకర్షించే శక్తివంతమైన సాధనాలుగా మారాయి. అయితే అవి సంక్లిష్టమైన విధాన చర్చలను అతిగా సరళీకరించే ప్రమాదం కూడా ఉంది. ప్రజాభిప్రాయం వైరల్ కథనాల కంటే ఆధారాలతో కూడిన సమాచారంపై ఆధారపడాలి. అదే విధంగా, ఇ–20 ఇథనాల్ మిశ్రమ ఇంధనం చుట్టూ జరిగిన చర్చలు ప్రజల విశ్వాసం పారదర్శకమైన శాస్త్రీయ సమాచారంపై ఆధారపడుతుందని స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ, ఇంధన భద్రత, సాంకేతిక మార్పులకు సంబంధించిన ప్రభుత్వ విధానాలు నిరంతర ప్రజా చర్చకు లోనవ్వాలి. ప్రజలకు ప్రయోజనాలు, ఖర్చులు, దీర్ఘకాలిక ప్రభావాలపై స్పష్టమైన ఆధారాలతో కూడిన సమాచారం అందించాలి. ఈ రాజీనామా భారత రాజకీయాల్లో ఒక మలుపుగా నిలుస్తుందనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. ప్రజల నిరంతర ఒత్తిడి ప్రభుత్వాలను తమ నిర్ణయాలను పునఃపరిశీలించడానికి దారితీయగలదనే విషయాన్ని ఇది సూచిస్తుందని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే దీనిపై తుది తీర్పు భవిష్యత్ రాజకీయ పరిణామాలపై ఆధారపడి ఉంటుంది. అత్యంత ముఖ్యంగా, భారత విద్యా సంక్షోభం ప్రశ్నాపత్రాల లీకులతో మాత్రమే పరిమితం కాదు. పరీక్షల వాయిదాలు, నియామకాల ఆలస్యం, విద్యాసంస్థల్లో ఖాళీలు, ఉన్నత విద్యలో తగిన పెట్టుబడుల కొరత, విద్యా రంగం వాణిజ్యీకరణ– ఇవన్నీ కలిసి విద్యార్థుల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. విద్యా పరిపాలనలో సమగ్ర సంస్కరణలు లేకుండా పరీక్షా సంస్కరణలు మాత్రమే ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించలేవు. భారతదేశానికి అత్యవసరంగా సమగ్ర పరీక్షా సమగ్రత వ్యవస్థ అవసరం. సురక్షితమైన డిజిటల్ మౌలిక వసతులు, స్వతంత్ర పరీక్షా నియంత్రణ సంస్థలు, బలమైన సైబర్ భద్రతా వ్యవస్థలు, నియామక ప్రక్రియల పారదర్శక ఆడిట్లు, పరీక్షా మోసాలపై వేగవంతమైన న్యాయ చర్యలు, సమాచార బహిర్గతం చేసే వ్యక్తులకు రక్షణ, పోటీ పరీక్షలకు దేశవ్యాప్తంగా ఏకరీతి ప్రమాణాలు ఏర్పాటు చేయాలి. అలాగే తీవ్రమైన విద్యా ఒత్తిడిని ఎదుర్కొంటున్న విద్యార్థులకు మానసిక సలహా, సహాయక వ్యవస్థలను బలోపేతం చేయాలి. చివరికి, ఏ విద్యార్థి ఉద్యమానికైనా నిజమైన విజయాన్ని కేవలం ఒక మంత్రి రాజీనామాతో కొలవలేం. అది శాశ్వతమైన సంస్థాగత సంస్కరణలకు దారితీస్తే చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. రాజకీయ విజయాలు తాత్కాలికం; నిర్మాణాత్మక సంస్కరణలే శాశ్వత మార్పును తీసుకువస్తాయి. ఈ పరిణామాలు విధాన నిర్ణేతలకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తున్నాయి. విద్య అనేది కేవలం పరిపాలనా రంగం కాదు; అది కోట్లాది భారత యువత కలలు, ఆశయాలు, భవిష్యత్తుకు ప్రతీక. పరీక్షా వ్యవస్థ విశ్వసనీయతను పునరుద్ధరించడం, పాలనలో పారదర్శకత పెంపొందించడంలో, విద్యార్థుల రాజ్యాంగబద్ధ హక్కులు రక్షించడం, ప్రజల విశ్వాసాన్ని తిరిగి నెలకొల్పడం జాతీయ ప్రాధాన్య అంశాలు మారాలి. అప్పుడే భారతదేశం ప్రజల ఆగ్రహాన్ని అర్థవంతమైన విద్యా సంస్కరణలు, ప్రజాస్వామ్య పునరుజ్జీవనంగా మార్చగలదు.

# అణ్వస్త్ర వ్యాప్తికి అమెరికా ఆజ్యం



ప్రపంచానికి ఇప్పుడు కావలసింది అన్నవస్త్రాలా, అణ్వాస్త్రాలా?.. ప్రపంచంలో దాదాపు వందకోట్ల మంది పేదరికంలో మగ్గిపోతూ కూడూ గుడ్డా లేక అలమటిస్తుంటే అగ్రరాజ్యాలు మొదలుకొని వర్ధమాన దేశాలు కూడా అణ్వాయుధాలను సమకూర్చుకునే ప్రయత్నంలో ఉండడం శోచనీయం. అణ్వాస్త్ర వ్యాప్తికి మొదట ఆజ్యంపోసింది అమెరికాయే. రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఫాసిజాన్ని తుదముట్టించడానికి సోవియెట్ సైనిక దళాలు పురోగమించడాన్ని అమెరికా ఓర్వలేకపోయింది. సోవియెట్ యూనియన్‌ను కట్టడి చేయడానికి తన సత్తా నిరూపించడానికి 1945 ఆగస్టు 6న జపాన్ లోని హిరోషిమా నగరంపై అణుబాంబు ప్రయోగించింది. ఆ నగరం బూడిద కుప్పలా కూలిపోవడంతోపాటు 1.4 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. నాలుగు రోజులు పోయిన తరువాత జపాన్ లోనే నాగసాకి పట్టణంపై అణుబాంబులు కుమ్మరించింది. 90 వేల మందిని పొట్టన పెట్టుకుంది. మెన్‌హట్టన్ ప్రాజెక్టు ద్వారా తాను రూపొందించిన అణుబాంబులు ఎంతమందిని చంపగలవో తెలుసుకోడానికే నాగసాకిపై దాడి చేసిందంటే అమెరికా మారణకాండ ఎంతటి వినాశనానికి దారితీస్తోందో చెప్పవచ్చు. ఈ విలయం జరిగి ఇప్పటికి 80 ఏళ్లు అయినా అమెరికా తాను సాగించిన మారణకాండకు పశ్చాత్తాపం పడడం లేదు. ఇప్పటికీ ఇరాన్ వంటి దేశాలపై ఏవో సాకులు చూపించి దాడులు సాగిస్తోంది. తెలంగాణ వార్తలు అమెరికా అణ్వస్త్ర పోటీని చూసి సోవియెట్, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు కూడా అణ్వస్త్ర అగ్రరాజ్యాలుగా వర్ధిల్లడం వినాశనానికే తప్ప మానవ క్షేమం కోసం కాదు. అమెరికా అణుబాంబుల ప్రయోగం తరువాత నాలుగేళ్లకు సోవియెట్ యూనియన్ 1949 నాటికి అణుబాంబుల తయారీ సామర్థ్యాన్ని పెంచుకుంది. అణుబాంబు కన్నా వంద రెట్లు శక్తివంతమైన హైడ్రోజన్ బాంబును 1952 నవంబరు 1న అమెరికా పరీక్షించగా, సోవియెట్ 1953 ఆగస్టు 12న హైడ్రోజన్ బాంబు తయారు చేసుకోగలిగింది. భారత్, పాకిస్థాన్, ఇజ్రాయెల్, ఉత్తర కొరియా దేశాలు కూడా అణ్వస్త్ర పోటీలో పాలుపంచుకుంటుండడం గమనార్హం. హిరోషిమాపై అమెరికా ప్రయోగించిన అణుబాంబు కంటే రెండువేల రెట్లు సామర్థ్యంగల అణు, హైడ్రోజన్ బాంబులు ఐదు వేలకు పైగా నేడు అమెరికా గిడ్డంగిలో ఉండడం విశేషం. అగ్రరాజ్యాలు అమెరికా, రష్యాల వద్ద సుమారు 10 వేల అణుబాంబులు ఉండగా, మిగిలిన దేశాలన్నిటి వద్ద సుమారు వెయ్యివరకు ఉన్నాయి. అమెరికాతో సమానంగా చైనా ఆయుధ పోటీ పెరుగుతోంది. 2020 లో కేవలం 200 అణ్వాస్త్రాలు ఉన్న చైనా 2026 నాటికి 600 వరకు పెంచుకుంది. ఉద్యమ పంథాలో ఉద్యోగ పెన్షనర్లు 2035 నాటికి 1500 వరకు పెంచుకోగలదని అమెరికా అంచనా వేస్తోంది. మొత్తం అణుశక్తి దేశాలు సంయుక్తంగా 12,000 కంటే ఎక్కువ అణ్వాయుధాలను కలిగిఉన్నాయని అంచనా. మొత్తం ఈ అణుబాంబులన్నీ ప్రయోగిస్తే కొన్ని కోట్ల మంది క్షణాల్లో ప్రాణాలు కోల్పోతారు. ఒకే ఒక ఆధునిక థర్మో న్యూక్లియర్ ఆయుధం ఒక మహా నగరాన్నే తుడిచిపెట్ట గలదు. అణ్వాయుధాల పరిమితి కోసం కుదిరిన ఒప్పందాలన్నిటిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వైదొలగడం ఆయన సామ్రాజ్య కాంక్ష స్పష్టమవుతోంది. 2002లో బాలిస్టిక్ క్షిపణి వ్యతిరేక (ఎబిఎం) ఒప్పందం నుంచి, 2015లో అణ్వస్త్ర వ్యాప్తి నిరోధంపై ఇరాన్‌తో కుదిరిన ఒప్పందం నుంచి, 2018లో జెసిపిఒఎ అనే అణుఒప్పందం నుంచి, 2019లో అమెరికా మధ్యశ్రేణి అణుక్షిపణి ఒప్పందం నుంచి, 2021లో ఓపెన్‌స్కై ఒప్పందం నుంచి అమెరికా వైదొలగిన సంఘటనలు ఉన్నాయి. ఈ విధంగా ప్రపంచంలో అణ్వస్త్ర ప్రమాదానికి దోహదం చేస్తున్నది అమెరికాయే. ఇజ్రాయెల్ దగ్గర 200కు పైగా అణ్వాస్త్రాలున్నా అణ్వాయుధాల వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పిటి)పై సంతకం చేయకపోవడం గమనార్హం. 2018లో జెసిపిఒఎ (జాయింట్ కాంప్రెహెన్సివ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్) అనే అణు ఒప్పందంలో ఇరాన్‌తోపాటు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, రష్యా, చైనా, యూరోపియన్ యూనియన్ పాలుపంచుకున్నాయి. అయితే ఈ ఒప్పందం సరిగ్గా అమలు కావడం లేదన్న సాకుతో ట్రంప్ వైదొలిగారు. దీంతో ఇరాన్‌పై అమెరికా ఆంక్షలు పెరిగాయి. ఇరాన్ తర్వాత ఒప్పందంలో అనుమతించిన దానికంటే ఎక్కువ స్థాయిలో యురేనియం శుద్ధి చేయడం ప్రారంభించింది. అణ్వాయుధ నియంత్రణ ఒప్పందాలు ప్రపంచాన్ని మరింత సురక్షితంగా మార్చాయని చరిత్ర నిరూపిస్తోంది. కానీ అగ్రరాజ్యం వైఖరి ఒప్పందానికి కట్టుబడడం లేదు. పైగా ఇరాన్ తదితర ప్రత్యర్థి దేశాలకు హెచ్చరిస్తున్నట్టు అనేక వ్యూహాలను రూపొందిస్తోంది. దీనికి ఉదాహరణంగా ఇటీవల సౌదీ అరేబియాతో అమెరికా కుదుర్చుకున్న ఒప్పందమే ఒక వ్యూహం. కల్తీ కట్టడికి గట్టి ప్రయత్నం దీని ప్రకారం సౌదీ అరేబియా తన స్వంతగడ్డపై యురేనియంను సుసంపన్నం చేసుకునే సామర్థ్యంతో పౌర అణు కార్యక్రమాన్ని అభివృద్ధి చేసుకోవడానికి వెసులుబాటు కల్పించింది. ఈ ఒప్పందం ద్వారా సౌదీలో అమెరికా కంపెనీలు అణుపరిశ్రమల నిర్మాణం మరింత సులభమౌతుంది. సౌదీ అరేబియాకు దూరంగా ఉన్న ఇజ్రాయెల్‌ను కూడా ఈ సందర్భంగా సౌదీకి ట్రంప్ చేరువ చేశారు. ఇరాన్ అణుసామర్థ్యాన్ని నివారించడానికి విశ్వప్రయత్నం చేస్తున్న అమెరికా అణుపరీక్షలు కొనసాగించడానికి సిద్ధమవుతోంది. అణ్వాయుధాలు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో తిరిగి పరీక్షించుకోడానికే ఇదంతా అని సమర్థించుకుంటోంది. ఇరాన్‌తో యుద్ధం సాగిస్తుండడంతో అమెరికా వద్ద క్షిపణి నిల్వలు పడిపోతుండడం అధ్యక్షుడు ట్రంప్‌కు ఆందోళన కలిగిస్తోంది. అమెరికా వినియోగిస్తున్న ఒక్కో క్షిపణి ధర 1.5 మిలియన్ డాలర్లకు మించి విలువైనవి. ఇంత వ్యయం అమెరికా భరించడం ఎవరి క్షేమం కోసమో అర్థం కావడం లేదు.

# యువ పారిశ్రామికవేత్తల వినూత్న ఆవిష్కరణ

## మైసీలియం, వ్యవసాయ వ్యర్థాలతో 'ఫంగీ లెదర్' పర్యావరణహిత ప్రత్యామ్నాయ తోలు తయారీ

## రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు.. ప్రత్యేక ప్రదర్శన


న్యూఢిల్లీ,ఆగస్ట్7 : బూట్లు, బ్యాగులు, బెల్టులు, జాకెట్లు, వాహనాల సీట్లు ఇలా మనం రోజూ ఉపయోగించే ఎన్నో వస్తువుల తయారీలో జంతువుల తోలును విస్తృతంగా వినియోగిస్తుంటారు. అయితే దీనికోసం లక్షలాది జంతువులు బలవుతుండగా, పర్యావరణ కాలుష్యం కూడా పెరుగుతోంది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నంలో ఒడిశాకు చెందిన ఓ స్టార్టప్ వినూత్న ఆవిష్కరణ చేసింది. శిలీంధ్రాల (ఫంగస్)లోని భాగమైన మైసీలియం, వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి జంతు తోలుకు ప్రత్యామ్నాయంగా 'ఫంగీ లెదర్'ను అభివృద్ధి చేసింది. ఈ పర్యావరణహిత ఉత్పత్తి ఇప్పుడు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనలో ప్రశంసలు అందుకుంది. ఒడిశాకు చెందిన అర్బన్–హైఫ్ బయోసైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే స్టార్టప్‌ను యువ పారిశ్రామికవేత్తలు నిషరాజ్ మహాపాత్ర, వివేక్ సింగ్ అనే ఇద్దరు స్నేహితులు స్థాపించారు. పర్యావరణాన్ని కాపాడుతూ ఫ్యాషన్ రంగంలో మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో వీరు ఈ సాంకేతికతను అభివృద్ధి చేశారు. శిలీంధ్రాల్లోని ప్రధాన భాగమైన మైసీలియంను ప్రత్యేక పద్ధతిలో పెంచి, దానిని సాగే గుణం కలిగిన తోలుగా మార్చే ప్రక్రియను రూపొందించారు. దీనివల్ల జంతు తోలు, సింథటిక్ లెదర్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించగల నాణ్యమైన బయో మెటీరియల్‌ను తయారు చేస్తున్నారు. ఈ వినూత్న ఉత్పత్తికి ఇప్పటికే విశేష గుర్తింపు లభించింది. రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రదర్శనలో ఈ స్టార్టప్ తమ ఉత్పత్తులను ప్రదర్శించగా ప్రశంసలు అందుకుంది. పర్యావరణ పరిరక్షణ, ఆధునిక బయోటెక్నాలజీ కలయికతో రూపొందిన ఈ ఫంగీ లెదర్ భవిష్యత్తులో ఫ్యాషన్ పరిశ్రమకు కొత్త దిశ చూపుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ స్టార్టప్ తయారు చేస్తున్న ఫంగీ లెదర్‌తో బ్యాగులు, బూట్లు, పర్సులు, బెల్టులు, వాచ్ పట్టీలు, దుస్తులు వంటి ఉత్పత్తులను రూపొందిస్తున్నారు. భవిష్యత్తులో ఫర్నిచర్, ఇంటీరియర్ డిజైన్, ఆటోమొబైల్ పరిశ్రమ, లైఫ్‌స్టైల్ ఉత్పత్తుల తయారీలో కూడా దీనిని వినియోగించే అవకాశాలు ఉన్నాయని సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. అంతేకాదు, ఈ బయో మెటీరియల్‌ను ప్యాకేజింగ్, నిర్మాణ రంగం, ఇన్సులేషన్ మెటీరియల్స్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లకు ప్రత్యామ్నాయంగా కూడా ఉపయోగించవచ్చని వారు పేర్కొంటున్నారు. ఫంగీ లెదర్ తయారీ తర్వాత మిగిలిపోయే సేంద్రియ పదార్థాలను కూడా పూర్తిగా రీసైకిల్ చేయడం వల్ల వ్యర్థాలు దాదాపు ఉండవు. ఈ వినూత్న ఉత్పత్తి తయారీకి వరి పొట్టు, చెక్క ముక్కలు వంటి వ్యవసాయ వ్యర్థాలను వినియోగిస్తారు. ముందుగా వాటిని క్రిమిరహితం చేసి, ప్రయోగశాలలో తయారుచేసిన ప్రత్యేక పోషక మాధ్యమంతో కలుపుతారు. అనంతరం నియంత్రిత ఉష్ణోగ్రత, తేమ ఉన్న గదిలో పెద్ద ట్రేలలో ఉంచుతారు. కొన్ని రోజుల తర్వాత మైసీలియం క్రమంగా పెరిగి మొత్తం ఉపరితలాన్ని ఆక్రమిస్తుంది. సుమారు 20 రోజుల తర్వాత ఇది దట్టమైన పీచు నిర్మాణంగా మారుతుంది. దాదాపు 30 రోజుల తర్వాత ఆ పొరను సేకరించి, ప్రత్యేక ప్రక్రియల ద్వారా శుద్ధి చేసి, సాగే గుణం కలిగిన తోలుగా మారుస్తారు. చివరగా దీనిని అవసరానికి అనుగుణంగా రంగులు, ఫినిషింగ్ ఇచ్చి మార్కెట్‌కు సిద్ధం చేస్తారు.

# టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్‌గా నవీన్ పెత్తెం

హైదరాబాద్,ఆగస్ట్7 : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)లో పలు కీలక నియామకాలు జరిగాయి. టీపీసీసీ సోషల్ మీడియా విభాగానికి నూతన చైర్మన్‌గా నవీన్ పెత్తెంను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నియమించింది. అలాగే మీడియా, పబ్లిసిటీ విభాగం ఛైర్మన్‌గా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఈ నియామకాలకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదం తెలిపారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సోషల్ మీడియా విభాగం కోఆర్డినేటర్‌గా పనిచేసిన నవీన్ పెత్తెం, ప్రస్తుతం రాష్ట్ర రవాణా అథారిటీలో సభ్యుడిగా కూడా ఉన్నారు. ఆయనతో పాటు సోషల్ మీడియా విభాగానికి కన్వీనర్లుగా కె.ఉజ్వల్ రెడ్డి, పి.వంశీకృష్ణలను నియమించారు. అంబాల శివకుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, వీరాపురం రామ్ లక్ష్మణ్, గీత అయినాల, ఎండీ అబిద్ అలీ, సుశీల్ కుమార్‌లను కోఆర్డినేటర్లుగా ఎంపిక చేశారు. అయితే, సోషల్ మీడియా విభాగం కోఆర్డినేటర్ పదవిని స్వీకరించేందుకు గీత అయినాల నిరాకరించారు. ప్రస్తుతం టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్స్ కన్వీనర్‌గా ఉన్న ఆమె, ఈ నియామకం పట్ల ధన్యవాదాలు తెలుపుతూనే, ఈ పదవిని తాను స్వీకరించడం లేదని 'ఎక్స్' ద్వారా ప్రకటించారు. తన పేరును జాబితా నుంచి తొలగించాలని నవీన్ పెత్తెంను కోరారు. ఆమె నిరాకరణకు గల కారణాలు వెంటనే తెలియరాలేదు. మరోవైపు, నవీన్ పెత్తెం నియామకంపై భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మద్దతుదారులు విమర్శలు గుప్పించారు. కొత్త బాధ్యతలపై ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ.. తనకు ఈ అవకాశం కల్పించిన ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ వాణిని తెలంగాణ అంతటా బలంగా వినిపిస్తానని ఆయన పేర్కొన్నారు.

# కనిపించని శక్తి దేవుడు

తిరుమల : దేవుడు విద్యుచ్ఛక్తి లాంటివాడు. విద్యుత్తును ఒకసారి చూపమని అడిగితే ఎవరూ చూపించలేరు. విశాల విశ్వంలో సంభవించే నిరంతర పరిణా మాలకు కారణ మవుతున్నది, మనిషి మేధ అందుకోలేకపోతున్న అజ్ఞాతశక్తి– ఒకటే. గాలిలోని ప్రాణవాయువు జీవి కళ్లకు కనపడనంత మాత్రాన లేకుండా పోదు. దాన్ని జీవశక్తిగా నమ్ముతున్నప్పుడు జీవులకు ప్రాణం పోస్తున్న ఆ శక్తిని దేవుడనడానికి అభ్యంతరం ఉండకూడదు. దేవుడు లేడనేవారి మనోభావనలను నిరసించి గాయపరచడాన్ని హైందవ సనాతన ధర్మం ఎన్నడూ ఆమోదించలేదు. ఉన్నాడని చెప్పేందుకు తార్కిక వాదనలను వినిపించింది. దేవుడంటే ఎవరేది చెప్పినా వినగల సహనం నేర్పించింది. చార్వాకుడి నాస్తిక వాదాన్ని కించపరచలేదు. ఋషులకిచ్చిన గౌరవమే ఆయనకు ఇచ్చింది. విశ్వమంతా నిండి ఉన్న చైతన్యమంతా దేవుడేనని, అతడు రూపగుణ విశేషాలుండని తనలోనే ఉన్న దివ్య చైతన్యమని, అందులో తానొక అణువులో అణుమాత్రమైనా కాని అంశమని వేదాంతం తెలుసుకొమ్మంటుంది. వేదాంతం అర్థమైతే... దేవుడంటే వెలుగని గ్రహించి– భౌతిక లోకంలో చీకట్లు తనను ఏ రూపంలో వేధిస్తున్నా మనిషి భయపడడు!



ఆధ్యాత్మికం

# వార్షిక తనిఖీల్లో భాగంగా సీరోలు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ...





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7(డి క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ వార్షిక తనిఖీలో భాగంగా శనివారం సీరోలు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ పనితీరు, రికార్డులు, పోలీసింగ్ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ మరియు నాన్-గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీటీఎన్ఎస్ నిర్వహణ, డయల్-112 కాల్స్‌పై స్పందన, గ్రామాల సందర్శన వివరాలు, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన సమాచార సేకరణ, గ్రామ స్థాయిలో అమలవుతున్న వి.పి.ఓ. వ్యవస్థ పనితీరు, రాత్రి పహారా , స్టేషన్ సిబ్బంది వివరాలు , రౌడీ షీటర్లు, అనుమానితుల వివరాలు, నేరాల పరిస్థితి తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీసీటీఎన్ఎస్‌లో కేసుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. డయల్-112 ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని తెలిపారు. గ్రామాల సందర్శనలను నిరంతరం కొనసాగిస్తూ గ్రామస్థులతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు సమాచార సేకరణను మరింత ముమ్మరం చేసి కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. వి.పి.ఓ. వ్యవస్థను గ్రామస్థాయిలో మరింత సమర్థవంతంగా వినియోగించి నేరాల నియంత్రణ, సైబర్ అవగాహన, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాత్రి పహారాలను పటిష్ఠంగా నిర్వహిస్తూ అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిరంతర నిఘా ఉంచాలని, రౌడీ షీటర్లు, అనుమానితుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నేరాల నియంత్రణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, ప్రజల పట్ల మర్యాదపూర్వక వైఖరి, బాధ్యతాయుత సేవాభావంతో పనిచేయాలని, ప్రతి పోలీసు అధికారి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ వార్షిక తనిఖీలో డీఎస్పీ కృష్ణ కిషోర్, మరిపెడ సీఐ పవన్, సీరోలు ఎస్ఐ సంతోష్‌తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 10న జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**కరీంనగర్ టౌన్, ఆగస్టు7(ది క్రైమ్ న్యూస్):** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక, కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిల భారత కిసాన్ సభ సిఐటియు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు ఆగస్టు 10న నిర్వహించనున్న దేశవ్యాప్త జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పునూటి శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుంకర సంపత్ లు పిలుపు ఇచ్చారు.శుక్రవారం రోజున ముకుందలాల్ మిశ్రా భవన్లో ప్రజాసంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ విదేశీ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల వల్ల దేశంలోని వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోయి, రైతులు దివాలా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతు పండించిన పంటకు మద్దతు ఇవ్వాలని, రుణ విమోచన చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును, నూతన విత్తన చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతూ దేశ భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ, ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారన్నారు. మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రైతాంగం ఉద్యమిస్తే కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి నాడు చట్టాలను ఉపసంహరించుకున్నారని, ఇప్పుడు దొడ్డి దారిన అవే చట్టాలను అమలుకు పూనుకుంటున్నారన్నారు. రైతులకు ఉద్యమ సమయంలో లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజీ రాంజీ చట్టాన్ని తెచ్చారని ఈ చట్టం వ్యవసాయ కూలీల పొట్ట కొట్టే విధంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో 90 శాతం నిధులు ఇస్తే కొత్త చట్ట ప్రకారం కేవలం 60 శాతం మాత్రమే నిధులు ఇచ్చే అవకాశం ఉందని, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాల్సి ఉంటుందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి సంవత్సరం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ వస్తుందని, పథకాన్ని పూర్తిగా రద్దు చేసే కుట్రలో భాగమేనన్నారు.స్వాతంత్రానికి పూర్వం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను, రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని, కార్మికులను మరింత కట్టుబానిసలుగా, శ్రమ దోపిడీ చేసే విధంగా, కార్పొరేట్ పెట్టుబడుదారులకు మరింత సంపద పోగుపడే విధంగా చట్టాలు తెచ్చారన్నారు. దేశభక్తి పేరుతో సంపన్నుల కొమ్ముకాస్తూ పేద బడుగు బలహీన వర్గాల నడ్డి విరిచే చట్టాలను రద్దుచేసి పాత చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి జి.బీమా సాహెబ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సూర్య,డి నరేష్ పటేల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, మహిళా సంఘం టౌన్ కార్యదర్శి రోజా తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక సారథిలో ఉపాధి అవకాశాలు కల్పించాలి

- టీపీసీసీ సాంస్కృతిక సేన విజ్ఞప్తి
- ఎమ్మెల్యే విజయరమణారావు చేతుల మీదుగా 'పెద్దపల్లి ముద్దుబిడ్డ మన విజన్న' పాట విడుదల



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆట, పాటలతో ప్రజలను చైతన్యపరిచిన కళాకారులకు 'సాంస్కృతిక సారథి'లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) సాంస్కృతిక సేన పెద్దపల్లి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడు పిట్టల రమేష్ రచించి ఆలపించిన ' లిపెద్దపల్లి ముద్దుబిడ్డ మన విజన్నలి ' అనే పాటను ఎమ్మెల్యే విజయరమణారావు ఆవిష్కరించారు. అనంతరం కళాకారుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన పిట్టల రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ మలిదశ ఉద్యమంలో గజ్జె కట్టి, పల్లెపల్లె తిరుగుతూ ధూం ధాం వేదికలపై ప్రదర్శనలు ఇచ్చి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కళాకారులు విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంస్కృతిక సారథిలో కేవలం 550 మంది కళాకారులకు మాత్రమే ఉద్యోగాలు కల్పించి, వేలాది మంది ఉద్యమ కళాకారులను విస్మరించిందని ఆరోపించారు. ఈ అంశంపై పలుమార్లు ప్రభుత్వానికి వినతులు సమర్పించినప్పటికీ ఎలాంటి న్యాయం జరగలేదని, దీంతో గత 12 సంవత్సరాలుగా అనేక మంది కళాకారులు ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో ఉద్యమ కళాకారులకు న్యాయం చేస్తూ సాంస్కృతిక సారథిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను తక్షణమే కల్పించాలని ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సాంస్కృతిక సేన పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి తూండ్ల రాజయ్య, గౌరవ అధ్యక్షుడు బుర్రగడ్డ రవి, దాసరి శ్రీనివాస్, పెనుగొండ ఎల్లయ్య, పూసల రమణాచారి, కన్నూరి రాజయ్య, పోలవేణి శ్రీనివాస్, తాండ్ర మహేష్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### ఆర్జీ-త్రీ, జీఎం సుంకర మధుసూదన్



**రామగిరి, ఆగస్టు 07(ది క్రైమ్ న్యూస్):-** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని రామగుండం -త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ సంబంధిత అధికారులతో శుక్రవారం జీ.యం కార్యాలయం నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆగస్టు 15న నిర్వహించే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జి.ఎం కార్యాలయాల ఆవరణ లో ఘనంగా నిర్వహించనునట్లు వారు తెలిపారు.మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము, తదుపరి పాఠశాల విధార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ తెలిపారు. వేడుకలకు వచ్చే వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. అలాగే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతమయ్యేలా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియంలు బండి సత్య నారాయణ, యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.శంకర్, విభాగాధిపతులు రాజేంద్ర కుమార్, బి.టి. మురళీ కృష్ణ, కాశీ విశ్వేశ్వర రావు, బి.సుదర్శనం, సి.జె.సురేఖ, అప్సర్ పషా, రాజేశ్వరి, శ్యామల, మేఘన, జ్ఞాన సంబంధన్, డి వై పి యం వంశీధర్, వివిధ గనుల సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ముగ్గురు అరెస్ట్

### ఇనుప రాడ్‌తో దాడి.. సీసీటీవీ ఫుటేజ్, ఆయుధం స్వాధీనం



**మేడ్చల్, ఆగస్టు 07(ది క్రైమ్ న్యూస్ ):** హత్యాయత్నం కేసును జవహర్‌నగర్ పోలీసులు వేగంగా ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. గత విభేదాల నేపథ్యంలో యువకుడిపై ఇనుప రాడ్‌తో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనలో ప్రధాన నిందితుడితో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని, దాడికి ఉపయోగించిన ఇనుప రాడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా సేకరించి కీలక ఆధారాలుగా భద్రపరిచారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో క్రైం నం.1127/2026, సెక్షన్ 109(1) రీడ్ విత్ 3(5) బీఎన్ఎస్ కింద కేసు నమోదైంది. ఈ నెల 6న యాప్రాల్‌కు చెందిన ఎం. సుధీర్ కుమార్ (28), గార్డెనర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో ఉన్న వ్యక్తిగత విభేదాల కారణంగా సందీప్ కుమార్ అలియాస్ కుట్టన్‌తో ఉదయం వాగ్వాదం జరిగింది. అనంతరం మధ్యాహ్నం సుధీర్ కుమార్ తన సోదరుడు దీపక్‌తో కలిసి యాప్రాల్‌లోని ఆదిత్య వైన్స్ వద్ద ఉండగా, అక్కడికి వచ్చిన సందీప్ కుమార్ స్నేహితులు ఎస్. వివేక్, వి. సుమిత్ రాఘవన్ బాధితుడు అక్కడ ఉన్న విషయాన్ని సందీప్ కుమార్‌కు తెలియజేశారు. దీంతో అక్కడికి చేరుకున్న సందీప్ కుమార్ ముందుగానే తీసుకువచ్చిన ఇనుప రాడ్‌తో సుధీర్ కుమార్ తలపై పలుమార్లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో మిగతా ఇద్దరు నిందితులు కూడా ఉమ్మడియ ఉద్దేశంతో సహకరించినట్లు దర్యాప్తులో తేలింది. తీవ్రంగా గాయపడిన సుధీర్ కుమార్‌ను చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా, అక్కడ పోలీసులు ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన జవహర్‌నగర్ పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందడంతో 6, 7 ఆగస్టు అర్ధరాత్రి యాప్రాల్ ఎక్స్ రోడ్స్ వద్ద వారిని అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్‌కు తరలించి విచారించగా నిందితులు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల ఒప్పుకోన మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి దాడికి ఉపయోగించిన సుమారు 30 అంగుళాల పొడవున్న ఇనుప రాడ్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ పంచనామా నిర్వహించారు. అలాగే ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను సేకరించి కేసులో కీలక సాక్ష్యాలుగా భద్రపరిచారు. నిందితులు ముందస్తు ప్రణాళికతోనే బాధితుడి ఆచూకీ తెలుసుకుని ప్రధాన నిందితుడికి సమాచారం ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అరెస్టయిన నిందితులు సందీప్ కుమార్ అలియాస్ కుట్టన్ (27), ఎస్. వివేక్ (38), వి. సుమిత్ రాఘవన్ (26)గా పోలీసులు గుర్తించారు. వీరంతా యాప్రాల్, అల్వాల్ ప్రాంతాలకు చెందిన వారేనని తెలిపారు. ఈ అరెస్టులను జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సైదులు, ఎస్ఐ బి. రాము తమ సిబ్బందితో కలిసి సీనియర్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

# కరీంనగర్ రూరల్ మండలంలో ఘనంగా 'ఆరోగ్యశ్రీ' వేడుకలు



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 7(ది క్రైమ్ న్యూస్):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో ఆరోగ్యశ్రీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాజన సోషలిస్ట్ పార్టీ ఎమ్మార్పీఎస్ కరీంనగర్ రూరల్ మండల ఇన్‌చార్జ్ దండు వరలక్ష్మి మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. బొమ్మకల్ మాజీ సర్పంచ్ పురుమళ్ళ శ్రీనివాసు, అంబేద్కర్ సంఘం నాయకులు ఘోష్కి శంకరన్న, ఎర్రోళ్ల ప్రదీప్ మాదిగ.అధికార ప్రతినిధి దండు అంజయ్య మాదిగ,వాసంపల్లి వెంకన్న మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకుడు రాజు, నక్క లక్ష్మణ్, కొమ్ముల రాజమల్లు, గ్రామానికి చెందిన పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.

# ఇంటర్నెట్ కేబుల్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పశువుకు తీవ్ర గాయాలు

### గతంలోనూ కేబుల్ మిషిన్ని ఆటో ఢీకొనడంతో ఓ మహిళా మృతి

### అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణమంటూ రైతు ఆవేదన



**కందుకూరు ,ఆగస్టు 07, (ది క్రైమ్ న్యూస్):** ఇంటర్నెట్ కేబుల్ వైర్లు వేసేందుకు తవ్విన గుంతలో ఓ పశువు ప్రమాదవశాత్తు పడి నాలుగు గంటలుగా నరకయాతన అనుభవించి తీవ్ర గాయాలపాలైంది. ఈ ఘటనతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల కథనం ప్రకారం, కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి, దన్నారం, రహదారిపై ఇంటర్నెట్ కేబుల్ పనుల కోసం కేబుల్ కాంట్రాక్టర్ రహదారి పక్కన గుంతలు తవ్విన అనంతరం వాటిని సక్రమంగా పూడ్చకపోవడంతో పాటు హెచ్చరిక బోర్డులు, రక్షణ ఏర్పాట్లు కూడా చేయలేదు. దీంతో మేతకు వెళ్లిన పశువు గుంతలో పడి తీవ్రంగా గాయపడింది. గమనించిన రైతు వెంటనే జెసిబి సహాయంతో స్థానికులు కలిసి గుంతలోపడ్డ పశువును బయటకు తీయడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే తన పశువు ప్రమాదానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. పశువుకు చికిత్స చేయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు, గత నాలుగు నెలల క్రితం కూడా కేబుల్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే రాత్రి సమయంలో ఒక ఆటో కందుకూరు నుండి నేదునూరు వెళ్తున్న క్రమంలో రోడ్డుపై ఎలాంటి జాగ్రత్తలు ఏర్పాటు చేయకుండా నిలిపిన కేబుల్ మిషిన్ని ఢీకొనడంతో నేదునూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భార్య చనిపోయిన విషయం అందరికి తెలిసిందే. రానున్న కాలంలో మరిన్ని ప్రమాదాలు జరగకుండా రహదారుల పక్కన తవ్విన గుంతలను వెంటనే పూడ్చివేయాలని, ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

# "ప్రభుత్వానికి భూములిచ్చే ప్రసక్తే లేదు"

### గ్రామసభలో తేల్చి చెప్పిన ముచ్చర్ల గ్రామ రైతులు



**కందుకూరు,ఆగస్టు 07,(ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వానికి తాము సాగు చేసుకుంటున్న భూములను ఇవ్వబోమని ముచ్చర్ల గ్రామ రైతులు స్పష్టం చేశారు. కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామంలో టీజీఐఐసీ ఫార్మాసిటీ కోసం 301 ఎకరాల భూసేకరణకు సంబంధించి శుక్రవారం గ్రామంలో ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు, సమక్షంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామసభలో రైతులు మాట్లాడుతూ, ఇప్పటికే గతంలోనే ముచ్చర్ల గ్రామంలో ప్రభుత్వం వేల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుందని ఇకనుండి తాము సాగు చేసుకునే వ్యవసాయ పొలాలను ప్రభుత్వానికి ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే ప్రసక్తే లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు తహసిల్దార్ గోపాల్, ఆర్డిఓ ఆఫీస్ డిప్యూటీ తాసిల్దార్ రాజు, టీజీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ ఉమా మహేష్, గ్రామ సర్పంచ్‌తో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# సీపీజీఈటీ--2026 ఫలితాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ...




**నల్గొండ ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర స్థాయి ర్యాంకులతో సత్తా చాటిన పీజీ విద్యార్థులు నల్లగొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత 2026 కోచింగ్ ఫలితాలు విశేషంగా నిలిచాయి. కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి కళాశాలకు పేరు తీసుకొచ్చారు. ఎంజేపీ తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో అందించిన శిక్షణతో విద్యార్థులు ఈ ఘనత సాధించినట్లు కళాశాల అధ్యాపకులు తెలిపారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు: ఎం. వినీల్ (ఎంఎస్సీ బోటనీ)- స్టేట్ 2వ ర్యాంకు ఎం. ప్రశాంత్ (ఎంఎస్సీ ఫిజిక్స్) - స్టేట్ 2వ ర్యాంకు ఆర్. శివ (ఎంఎస్సీ ఫిజిక్స్) - స్టేట్ 4వ ర్యాంకు జె. వికాస్ (ఎంఎస్సీ జువాలజీ) - స్టేట్ 20వ ర్యాంకు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బీసీ స్టడీ సర్కిల్ సమన్వయకర్తలు, సిబ్బంది విజేత విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు మరిన్ని ఉన్నత విజయాలు సాధించి కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# అనుమతిచ్చేటప్పుడు అమృతం... నిషేధించేటప్పుడు విషమా?

● ప్రభుత్వ నిర్ణయాల ప్రయోగశాల రైతు బతుకేనా? ● దశాబ్దాలుగా స్ప్రే చేయించిన మందులే... ఇప్పుడు ప్రాణాంతకమంటారా? ● అప్పుడు కనిపించని ప్రమాదాలు... ఇప్పుడు ఎలా కనిపించాయి? ● తప్పుడు నిర్ణయాలకు బలి అవుతున్నది రైతే?● ది క్రైమ్ న్యూస్ ప్రత్యేక కథనం...

**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్): రైతు జీవితం అంటే ప్రకృతితో యుద్ధం... పురుగులతో యుద్ధం... తెగుళ్లతో యుద్ధం... కలుపుతో యుద్ధం... ఇప్పుడు ప్రభుత్వ విధానాలతో కూడా యుద్ధమే అన్న పరిస్థితి కనిపిస్తోంది. రసం పీల్చే పురుగులు... కాయ తొలిచే పురుగులు... శిలీంద్రాలు.. తెగుళ్లు ... మరోవైపు కలుపు సమస్య. ఈ పరిస్థితుల్లో రైతు తన ఇష్టానుసారం కాదు... అవసరాన్ని బట్టి పురుగు మందులు, కలుపు మందులను ఆశ్రయిస్తాడు.**




మోనోక్రోటోఫాస్... క్లోరోపైరీఫాస్... క్వినాల్ఫాస్... సైపర్‌మెత్రిన్... ఫెన్‌వలరేట్... లాంబ్డా సైహాలోత్రిన్.. లాంటి పురుగు మందులు, గ్లైఫోసేట్, పరాక్వాట్ లాంటి గడ్డి మందులు ఇవన్నీ రైతు కనిపెట్టిన రసాయనాలు కావు. ఇవి ప్రభుత్వ అనుమతులు, శాస్త్రీయ పరీక్షలు, సంబంధిత అధికార సంస్థల ఆమోదంతోనే మార్కెట్‌లోకి వచ్చిన ఉత్పత్తులు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సిఫార్సులతోనే రైతులు దశాబ్దాలుగా వాటిని ఉపయోగించారు.

అయితే ఇప్పుడు అదే మందులపై ఒక్కసారిగా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మిత్ర పురుగులు నశిస్తున్నాయని... పర్యావరణానికి హాని కలుగుతోందని... వాటిని ఉపయోగించే వారికి ఆరోగ్య సమస్యలు, కంటి చూపు దెబ్బతినే ప్రమాదం, కొన్ని సందర్భాల్లో క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య ముప్పులు ఉండొచ్చని చెబుతూ కొన్ని రసాయనాలపై నిషేధాలు లేదా ఆంక్షలు విధిస్తున్నారు. అయితే ఇక్కడ రైతు అడుగుతున్న ప్రశ్నలు చాలా సూటిగా ఉన్నాయి. ఒక పురుగుమందు మార్కెట్‌లోకి రావడానికి ముందు ప్రభుత్వపరంగా కఠిన పరీక్షలు జరగవా? శాస్త్రీయ పరిశోధనలు, భద్రతా ప్రమాణాలు, నిపుణుల కమిటీలు, ప్రభుత్వ అనుమతులు అన్నీ పూర్తయ్యాకే మార్కెట్‌లోకి వస్తే... అప్పుడు కనిపించని ప్రమాదాలు దశాబ్దాల తర్వాత ఎలా కనిపించాయి?

ఒకప్పుడు "వాడండి" అన్న ప్రభుత్వం... ఇప్పుడు "వాడొద్దు" అంటుంటే... మధ్యలో జరిగిన నష్టానికి బాధ్యత ఎవరిది?

రైతు శాస్త్రవేత్త కాదు. రసాయన నిపుణుడు కాదు. ప్రభుత్వమే అనుమతి ఇచ్చింది... వ్యవసాయ శాఖే సూచించింది... మార్కెట్‌లో చట్టబద్ధంగా విక్రయిస్తున్నారు... అనే నమ్మకంతోనే రైతు వాటిని కొనుగోలు చేసి తన పొలంలో పిచికారీ చేశాడు.

రైతు గుడ్డిగా ఏ మందునూ నమ్మడు. ఒకసారి వాడి ఫలితం బాగుంటేనే మళ్లీ కొనుగోలు చేస్తాడు. తన పంటలో ఆశించిన ఫలితం కనిపిస్తేనే పక్క రైతుకూ సూచిస్తాడు. అందుకే ఈ మందులు ఒకటి రెండు సంవత్సరాలు కాదు... దశాబ్దాల పాటు కోట్ల రూపాయల వ్యాపారం చేశాయి.

కానీ ఇప్పుడు అదే మందులను ప్రమాదకరమని ప్రకటిస్తే...
ఇన్నేళ్లు వాటిని పిచికారీ చేసిన రైతుల ఆరోగ్య పరిస్థితికి బాధ్యత ఎవరిది?
నిజంగా ఆ మందుల వల్ల ఆరోగ్య నష్టం జరిగి ఉంటే... ఆ రైతుల కుటుంబాలకు సమాధానం చెప్పేది ఎవరు? అనుమతి ఇచ్చిన వ్యవస్థ తన నిర్ణయాలకు బాధ్యత వహిస్తుందా? అనుమతి ఇచ్చేటప్పుడు అమృతం... నిషేధించేటప్పుడు విషమా? అప్పుడు చేసిన పరీక్షలు తప్పా...? ఇప్పుడు తీసుకున్న నిర్ణయం ఒప్పా...? ప్రభుత్వ నిర్ణయాల ప్రయోగశాల రైతు బతుకేనా...?
ఈ ప్రశ్నలు కేవలం ఒక రైతు అడుగుతున్నవి కావు. ప్రభుత్వ విధానాలను నమ్మి వ్యవసాయం చేస్తున్న లక్షలాది మంది అన్నదాతల మనసులో వినిపిస్తున్న సందేహాలు.

ఒకప్పుడు "సురక్షితం" అని ప్రభుత్వ ముద్ర పడిన మందు... నేడు "ప్రమాదకరం" అని అదే ప్రభుత్వం చెబితే... ఆ రెండు నిర్ణయాల మధ్య రైతు ఆరోగ్యం, రైతు కుటుంబం, రైతు జీవితం ఎదుర్కొన్న ప్రమాదాలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా అదే వ్యవస్థపై ఉంటుంది.
విధానాలు మారడం తప్పు కాదు... కానీ ప్రతి విధాన మార్పుకు మూల్యం రైతే చెల్లించాల్సిన పరిస్థితి మారాలి. రైతు బతుకు ప్రయోగశాల కాదు... రైతు ప్రాణం పరీక్షా వస్తువు కాదు.

## హరితహారంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

### ● తుంగతుర్తి సర్పంచ్ మెండె ముత్యాలు



**నల్గొండ ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామపంచాయతీలో తెలంగాణ హరితహారం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నర్సరీలో పెంచిన వివిధ రకాల పండ్ల, ఔషధ, నీడనిచ్చే మొక్కలను గ్రామస్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా తుంగతుర్తి సర్పంచ్ మెండె ముత్యాలు మాట్లాడుతూ, ప్రకృతి మనిషికి లభించిన అమూల్యమైన వరమని, దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఐదు మొక్కలను నాటి వాటిని పిల్లల మాదిరిగా సంరక్షించాలని సూచించారు. మొక్కలు పెరిగితేనే స్వచ్ఛమైన గాలి, సమృద్ధిగా వర్షపాతం, భూగర్భ జలాల పెరుగుదల, కాలుష్య నియంత్రణ సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న వాతావరణ మార్పులు, ఉష్ణోగ్రతలు, అడవుల నరికివేత వంటి సమస్యలను అధిగమించాలంటే విస్తృత స్థాయిలో మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న హరితహారం కార్యక్రమాన్ని ప్రజలందరూ తమ స్వంత కార్యక్రమంగా భావించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రతి ఇంటి ఆవరణలో పండ్ల మొక్కలు, ఔషధ మొక్కలు, నీడనిచ్చే చెట్లను నాటడం ద్వారా భావితరాలకు పచ్చని వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రహదారుల వెంట విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. నాటిన మొక్కలను కేవలం నాటడమే కాకుండా వాటికి నీరు పోయడం, రక్షణ కంచెలు ఏర్పాటు చేయడం, క్రమం తప్పకుండా సంరక్షించడం ద్వారా మాత్రమే హరితహారం లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండూ పరస్పర అనుబంధాలని, పచ్చదనం పెరిగితే గ్రామాల్లో ఆరోగ్యకరమైన జీవన వాతావరణం ఏర్పడటంతో పాటు జీవ వైవిధ్యం కూడా పరిరక్షించబడుతుందని పేర్కొన్నారు. యువత, మహిళలు, రైతులు, విద్యార్థులు హరితహారంలో చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుధాకర్, ఉపసర్పంచ్ నాగమ్మ మట్టారెడ్డి, వార్డు సభ్యులు సరిత నర్సిరెడ్డి, నిరోషా కొటేష్, నాగలక్ష్మి మధు, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, శంకర్, రామకృష్ణ, యాదగిరి, అంజయ్య, భాస్కర్ రెడ్డి, జగన్, సాంబయ్య, కృష్ణ, ఆంజనేయులు, సోమయ్య, యువకులు జూపల్లి వెంకన్న, శ్రీహరి, సందీప్, విష్ణు, గణేష్, మహిళలు మంగమ్మ, రేణుక, అనితతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకే ప్రథమ ప్రాధాన్యత..

- ప్రణాళికబద్ధంగా నిధుల కేటాయింపు - నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి
- బీరంగూడ డివిజన్లో 8.55 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం..



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్) అమీన్‌పూర్:** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని..ప్రజా సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బీరంగూడ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో రూ.8.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నూతన కాలనీల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలను దశలవారీగా అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుంటూ అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో పటాన్ చేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, డి ఈ వెంకటరమణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కృష్ణ, మల్లేష్, గోపాల్, బాశెట్టి కృష్ణ, తులసి రెడ్డి, జగదీష్, దాసు, మల్లేష్, శ్రీనివాసరెడ్డి, సునీత, శ్రీకాంత్, గోవింద్, జ్ఞానేశ్వర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీజీ ఎంట్రన్స్‌లో రెండవ ర్యాంక్ సాధించిన అంజన్న



**లక్షెట్టిపేట, ఆగష్టు 7 (ది క్రైమ్ న్యూస్):** ఇటీవల కాకతీయ యూనివర్సిటీ నిర్వహించిన తెలంగాణ కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ లో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి కూన అంజన్న జూవాలజీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించినట్లు అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూర్ కు చెందిన కూన అంజన్నకు జూవాలజీ సబ్జెక్ట్ అంటే ఎంతో ఇష్టమని, జీవుల పుట్టుక, నిర్మాణం, పర్యావరణ విద్యపై ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండటమే కాకుండా ఏమైనా సబ్జెక్ట్ డౌట్స్ ఉంటే అడిగేవాడని డాక్టర్ చంద్ర శేఖర్ గుర్తు చేశారు. పట్టుదల, అంకిత భావంతో చదువుకుంటే యూనివర్సిటీ ర్యాంక్ లు సాధిస్తారని పేర్కొన్నారు. తనకు రాష్ట్ర స్థాయిలో ఈ ర్యాంక్ రావడానికి కారణమైన అధ్యాపకులకు అంజన్న ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పరమత సహనాన్ని చాటుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్..

### ఇరవై ఐదు లక్షల సొంత నిధులతో చోటి మసీదు నిర్మాణం



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్) పటాన్ చేరు:** పరమత సహనం, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి గొప్ప మనసును చాటుకున్నారు. పటాన్ చేరు ఎం జి రోడ్డు లో గల చోటి మసీదు ప్రార్థన స్థలానికి చెందిన స్థలంలో ఇరవై ఐదు లక్షల రూపాయల, సొంత నిధులతో భవనాన్ని నిర్మించి మసీదు నిర్వాహకులకు అందించారు.. ఈ మేరకు శుక్రవారం మత పెద్దల సమక్షంలో భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోటి మసీదు ఆర్థిక అవసరాలు తీర్చడంలో నూతన భవనం సహాయకారిగా ఉంటుందని తెలిపారు. ప్రపంచంలోని అన్ని మతాలు శాంతి, ప్రేమ, మానవత్వాన్నే బోధిస్తాయని అన్నారు. మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరి మనోభావాలను గౌరవించడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. పటాన్ చేరు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో, పరస్పర గౌరవంతో జీవించే వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గంలో పరమత సహనాన్ని పెంపొందించడంలో భాగంగా నేటి వరకు సొంత నిధులతో రెండు వందలకు పైగా దేవాలయాలు, వందకు పైగా మసీదులు, ఇరవైకి పైగా చర్చిలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు ఎమ్మెల్యే జిఎంఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ముస్లిం మత పెద్దలు లియాకత్ అలీ, మొయిజుర్ రెహ్మాన్, ఇక్బాల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డుల కోసం

**కమలాపూర్ ( ది క్రైమ్ న్యూస్):** మహ్మద్ మొహినోద్దీన్ s/శ్రీ మహ్మద్ రాజ్ మహ్మద్ వయస్సు: 73 నా పేరు: వయస్సు, హోదా: ఖజుణ ఉద్యోగి, విద్యార్హత: 7వ తరగతి, పుట్టిన తేదీ: 01-07-1953, నివాసం: ఇంటి నెం. 7-171, ఉప్పల్ (గ్రా), కమలాపూర్ మండలం, హనుమకొండ (జిల్లా)-తెలంగాణ-505101. పొరపాటున ఆధార్ కార్డులో జరిగిన తప్పుడు వివరాలను సరిదిద్దే నిమిత్తం, ఇకపై నన్ను దివంగత రాజహ్మద్ తండ్రి మోహినుద్దీన్ రాజహ్మద్‌గా పిలవబడును.

## ప్రమాదాలు నివారించేందుకే ముందస్తు చర్యలు

### గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్



**మహేశ్వరం ఆగస్టు 07, (ది క్రైమ్ న్యూస్):** గ్రామంలో ప్రమాదాలు నివారించేందుకే ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ పేర్కొన్నారు మహేశ్వరం మండలం గంగారం గ్రామంలో ప్రజలు, పశువులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను కార్మికులతో తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పొదలు, కలుపు మొక్కలు పెరగడం వల్ల ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ, గ్రామంలో ప్రజలతో పాటు పశువుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామంలో ఇలాంటి సమస్యలు ఎక్కడ కనిపించినా వెంటనే పరిష్కరిస్తామని, గ్రామాభివృద్ధితో పాటు ప్రజల భద్రత కూడా తమ బాధ్యతేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్,ఎం దేవ మోహన్, కే రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజుల్లోనే హుండీ చోరీ కేసు ఛేదించిన హాలియా పోలీసులు...




**నల్గొండ ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శ్రీ పార్వతి సమేత జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఇటీవల జరిగిన హుండీ చోరీ కేసు (199/2026, 305 )ను హాలియా పోలీసులు కేవలం మూడు రోజుల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సీసీటీవీ ఫుటేజీల విశ్లేషణ, క్లూస్ టీం సేకరించిన ఆధారాలు, సాంకేతిక సమాచారాన్ని సమన్వయం చేస్తూ చేపట్టిన దర్యాప్తులో నిందితుడిని గుర్తించారు. ఈ నెల 07-08-2026న అనుముల గ్రామ సమీపంలోని ద్వారకాపురి ఆర్చ్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న గంజి వెంకటేష్ (33), దేవరకొండను అదుపులోకి తీసుకుని విచారించగా, హుండీ చోరీకి పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అతని వద్ద నుంచి కేసుకు సంబంధించిన రూ.1,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితుడు మద్యం సేవించడం, వ్యక్తిగత అవసరాల కోసం దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని హుండీ చోరీలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. ప్రస్తుత కేసుతో కలిపి మొత్తం ఐదు కేసుల్లో అతని ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. కేసుకు సంబంధించిన తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును వేగంగా ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన పీసీలు కొప్పర వెంకన్న, ఏజాజ్లను హాలియా సీఐ ఎస్. రాఘవరావు, ఎస్సై.బి. సాయి ప్రశాంత్ అభినందించారు.

## అధ్యాపకురాలికి డాక్టరేట్ ప్రదానం



**లక్షెట్టిపేట, ఆగష్టు 07, (ది క్రైమ్ న్యూస్):** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న కె. సంధ్యారాణి డాక్టరేట్ (పీహెచ్.డి.) పట్టా పొందారు. ఆమె శ్రీ కృష్ణ యూనివర్సిటీ, మధ్యప్రదేశ్ విశ్వవిద్యాలయం నుంచి రాజనీతి శాస్త్రం విభాగం లో డాక్టరేట్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. డా. విజయ్ కుమార్ చతుర్వేది పర్యవేక్షణలో ఆమె "తూర్పు మరియు పశ్చిమ తెలంగాణ రాజకీయ పార్టీలలో మహిళా సాధికారత" అనే అంశంపై పరిశోధన నిర్వహించి పీహెచ్.డి. పట్టా అందుకున్నారు. సమకాలీన సామాజిక-రాజకీయ పరిస్థితుల్లో మహిళల రాజకీయ భాగస్వామ్యం, సాధికారత, రాజకీయ పార్టీలలో వారి పాత్ర వంటి అంశాలను సమగ్రంగా విశ్లేషిస్తూ చేసిన ఈ పరిశోధన విద్యా, సామాజిక వర్గాల ప్రశంసలు అందుకుంటోంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సహచర సిబ్బంది, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు డా. కె. సంధ్యారాణిని అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని విద్యా పరిశోధనలు చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## పన్నెండోవ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు




**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్)అమీన్ పూర్:** ఆగస్టు ఏడూన అమీన్ పూర్ పట్టణ పద్మశాలి సంఘం మరియు అమీన్ పూర్ మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు మాకం మల్లేష్ నేతృత్వంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజి భావనాఋషి పద్మశాలి భవనం నందు పన్నెండోవ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మాకం మల్లేష్ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో కూడా చేనేత పరిశ్రమను కాపాడడం, ప్రోత్సహించడం ప్రతి భారతీయుడి బాధ్యత. మనం చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా నేతన్నల జీవితాలకు అండగా నిలబడటమే కాకుండా, మన దేశ సంప్రదాయాన్ని కూడా సంరక్షించిన వారమవుతాము. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చేనేత కళాకారులను గుర్తించి వారికీ అందవలసిన పథకాలు, నిధులు చేరేలా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమానికి అమీన్ పూర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కుంట్ల యెల్లప్ప, ప్రధాన కార్యదర్శి ఆనందపు మహేందర్, అమీన్ పూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు వనం యాదగిరి, గోనె లింగం, మసుర ఆగమయ్య, భామిని జోగినాథ్, ఉడుత ఆనంద్, పంచల జనార్ధన్, బత్తుల కనకారావు, గోప శ్రీ విష్ణు, పొన్న ప్రభాకర్, నల్ల లింగయ్య, రామనాథం, నాగభూషణం, పట్నం కృష్ణ, సంగు ప్రభాకర్, పద్మశాలి సంగం బాంధవులు పాల్గొన్నారు.

# అధికారుల సమన్వయంతో మండలాభివృద్ధిని వేగవంతం చేయాలి

● మంథని మండల సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మండలంలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు పూర్తి స్థాయిలో చేరేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంథని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వ్యవసాయం, వైద్యం, విద్య, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, ఐసీడీఎస్, విద్యుత్, ఉద్యానవనం, రవాణా, నీటిపారుదల, ఆర్ అండ్ బీ తదితర శాఖల అమలు చేస్తున్న కార్యక్రమాల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, వీబీజీ--రామ్‌జీ పథకం కింద చేపడుతున్న జలసిరి కార్యక్రమం, ఇంకుడు గుంతలు, పంటకుంటలు, ఇతర సహజ వనరుల అభివృద్ధి పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, రైతులకు క్షేత్రస్థాయిలో సాంకేతిక సలహాలు అందించాలని తెలిపారు. యూరియా పంపిణీ పారదర్శకంగా జరిగేలా పర్యవేక్షించడంతో పాటు సేంద్రియ సాగు విధానాలపై రైతులను మరింతగా ప్రోత్సహించాలని సూచించారు. మిషన్ భగీరథ పరిధిలో నీటి సరఫరా వ్యవస్థలో ఉన్న సమస్యలను గ్రామాల వారీగా గుర్తించి, శాశ్వత పరిష్కారాల కోసం సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా ఎక్కడా నిలిచిపోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి వైద్యాధికారికి ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో విద్యుత్ అంతరాయాలు తగ్గించేలా నిర్వహణ పనులు చేపట్టాలని, దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లను ఆలస్యం చేయకుండా మరమ్మతు చేయడం లేదా అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను శాఖల అధికారులు కేవలం నమోదు చేయడానికే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో అధికారులు తరచూ పర్యటించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలపై మరింత విశ్వాసం కల్పించవచ్చని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి పూర్ణచందర్ ఈ ఈ గ్రిడ్, ఏ ఎం సి చైర్మన్ - కుడుదుల వెంకన్న, పీఏసీఎస్ పర్సన్ ఇంచార్జి - కోత శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సలహా మండలి సభ్యుడు - శశిభూషణ్ కాశే, ఆర్ టి ఏ సభ్యుడు - మంథని సురేష్ , ఎంపీడీవో శ్రీజ రెడ్డి, తహసీల్దార్ ఆరిఫుద్దీన్, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎల్ఎన్ అమలుతో విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెరగాలి

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల సమర్థవంతమైన అమలు ద్వారానే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించి, ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, గణితంలో ప్రాథమిక నైపుణ్యాలు సాధించేలా చేయవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లాలోని 180 ఎఫ్ఎల్ఎన్ కాంపిటెంట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లాలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల అమలు, విద్యార్థుల ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞాన అభివృద్ధి, పాఠశాల స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు విద్యార్థుల అభ్యసన స్థాయిలను నిరంతరం అంచనా వేసి, అవసరాలకు అనుగుణంగా బోధనా వ్యూహాలను అమలు చేయాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ, ప్రతి విద్యార్థి అభ్యసన పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. చదవడం, రాయడం, గణితంలో ప్రాథమిక నైపుణ్యాలను ప్రతి విద్యార్థి తప్పనిసరిగా సాధించేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు తరచూ పాఠశాలలను సందర్శించి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల అమలును పరిశీలించాలని, ఉపాధ్యాయులకు అవసరమైన మార్గదర్శకత్వం, సాంకేతిక సహకారం అందించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను నిరంతరం విశ్లేషించి, అవసరమైన చోట తక్షణ సవరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖాధికారులు పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా కార్యాచరణ కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. "ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, గణితంలో ప్రాథమిక నైపుణ్యాలను సాధించేలా కృషి చేయడం ఉపాధ్యాయులందరి ప్రధాన బాధ్యత" అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద, ఏఎంఓ డా. పి.ఎం. షేక్, డీఆర్‌పీలు, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, 180 ఎఫ్ఎల్ఎన్ కాంపిటెంట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా విమలక్క జన్మదిన వేడుకలు

● అనాథ వృద్ధుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి అన్నప్రసాద వితరణ




**కరీంనగర్ టౌన్, ఆగస్టు7(ది క్రైమ్ న్యూస్):** అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు, తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ చైర్‌పర్సన్, తెలంగాణ ఉద్యమ గాయని, తెలంగాణ గాన కోకిల, బహుజన బతుకమ్మ కామ్రేడ్ విమలక్క జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ నగరంలోని వీబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ వృద్ధుల ఆశ్రమంలో శుక్రవారం టఫ్ కరీంనగర్ జిల్లా పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు బొల్లం లింగమూర్తి, బిజిగిరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టఫ్ జిల్లా పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు బొల్లం లింగమూర్తి, బిజిగిరి నవీన్ కుమార్ మాట్లాడుతూ విమలక్క తెలంగాణ ఉద్యమ సమయంలో తన ఆట, పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతూ, ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో విమలక్క కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రజా ఉద్యమాలతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారని పేర్కొన్నారు. తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కులాలు, మతాలు, వర్గాలను కలుపుకొని ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని విమలక్క నిరంతరం ప్రజలకు పిలుపునిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బడుగు, బలహీన వర్గాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికీ విమలక్క నిరంతరం ప్రజల్లో ఉంటూ పోరాటాలు కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యంగా విమలక్క చేస్తున్న పోరాటాలు అభినందనీయమని, ఆమె చేపడుతున్న ప్రజా ఉద్యమాల్లో తాము భాగస్వాములు కావడం అదృష్టంగా భావిస్తున్నామని టఫ్ నాయకులు పేర్కొన్నారు. విమలక్క ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో మరింతకాలం ప్రజలకు అందుబాటులో ఉండి బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లె నారాయణ గౌడ్, సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలర్ సత్తన్న, ఉద్యమకాల ఫోరం కరీంనగర్ అధ్యక్షుడు గౌడిశాల రమేష్ గౌడ్, కుల సంఘాల జేఏసీ కరీంనగర్ అధ్యక్షుడు లింగంపల్లి సత్యనారాయణ, రజక సంఘం అధ్యక్షుడు పూసాల సంపత్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం..

● రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి.. ● విస్తృతంగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలి.. ● ప్రతి నీటి బొట్టును ఒడిసిపెట్టాలి.. ● జలసిరి ని రైతులు వినియోగించుకోవాలి.. ● పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి.. ● రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ ఆగస్టు 7 (ది క్రైమ్ న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గాన్ని వ్యవసాయం, గ్రామీణ మౌలిక వసతులు, మహిళా సాధికారత, పశుసంవర్ధక రంగాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సైదాపూర్, చిగురుమామిడి మండలాల్లో శుక్రవారం రూ.2 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తో పాటు ప్రజాప్రతినిధులు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. సైదాపూర్ మండలంలోని వెంకటేశ్వరపల్లిలో రూ.1.56 కోట్లతో వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిపాలన భవనం, ఓపెన్ కవర్ షెడ్, ఆర్చి, బోర్‌వెల్, లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం వెంకపల్లి, సైదాపూర్ మార్కెట్ యార్డులో రూ.30 లక్షలతో 100 మెట్రిక్ టన్నుల గోదాం, నూతన మార్కెట్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా మంత్రి మొక్కలు నాటారు. చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లిలో రూ.30 లక్షలతో వెటర్నరీ సబ్ సెంటర్, రూ.16 లక్షలతో వివో మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే చిగురుమామిడి మండల కేంద్రంలో రూ.20 లక్షలతో ప్రాథమిక పశువైద్య కేంద్రానికి అదనపు గదులు, మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. ఆయచోట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సైదాపూర్ మార్కెట్ యార్డు అభివృద్ధి ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉందని, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ఆధునికీకరణ చేపడుతున్నామని చెప్పారు. ఐదు ఎకరాల స్థలం అందుబాటులో ఉంటే ఏ గ్రామంలోనైనా సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేసి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. రైతులు అధిక ఆదాయం ఇచ్చే పంటల వైపు మళ్లాలని సూచించిన మంత్రి, సమీపంలోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉన్నందున ఆయిల్ పామ్ సాగును పెద్ద ఎత్తున చేపట్టాలని పిలుపునిచ్చారు. చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో ఆయిల్ పామ్ విస్తరణకు ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. అదే సమయంలో ఆరుతడి పంటలను కూడా విస్తృతంగా సాగు చేయాలని సూచించారు. వర్షపు నీటి సంరక్షణ కోసం ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు, వ్యవసాయ భూముల్లో ఇంజెక్షన్ బోర్లు ఏర్పాటు చేసుకోవాలని, జలసిరి కార్యక్రమాన్ని రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని మంత్రి కోరారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ క్యాంటీన్లు, సోలార్ యూనిట్లు, బస్సులు, పెట్రోల్ బంకులు వంటి అనేక ఉపాధి అవకాశాలను మహిళా సంఘాలకు అందిస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గ్రామాల మధ్య రహదారి అనుసంధానం, 29 వంతెనల నిర్మాణానికి రూ.33 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందుర్తి--ములకనూరు వంతెనలు త్వరలో పూర్తవుతాయని, కరీంనగర్ ఫోర్‌లైన్ రోడ్డు పనులు వేగవంతమవుతున్నాయని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ వేగంగా కొనసాగుతోందని, త్వరలో సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలకే ప్రాధాన్యం ఇస్తూ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ఆర్డీవోలు షర్మిల, జల కుమారి జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సోలక్‌పల్లిలో ఘనంగా బోనాల పండుగ

హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని పఠాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని సోలకపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బోనాల పండుగ, జాతర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తి, ఐకమత్యంతో నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్





**కరీంనగర్ టౌన్, ఆగస్టు7(ది క్రైమ్ న్యూస్):** 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలో చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకలకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గీత భవన్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, నేతన్నలు పాల్గొన్న భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో చేనేత రంగ అభివృద్ధి, నేతన్నల సంక్షేమం, సంప్రదాయ చేనేత పరిరక్షణపై చర్చించారు. టెస్కో కరీంనగర్ డివిజన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియం ప్రాంగణంలో ప్రత్యేక చేనేత ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్‌ను మేయర్ కొలగాని శ్రీనివాస్ పరిశీలించి చేనేత ఉత్పత్తుల నాణ్యతను అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, చేనేత రంగం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, నేతన్నల కళానైపుణ్యాన్ని ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచడం ద్వారా నేతన్నల జీవనోపాధి బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ, జిల్లా పద్మశాలి సమాజ అధ్యక్షుడు మెతుకు సత్యం, 18వ డివిజన్ కార్పొరేటర్ మరియు జిల్లా పద్మశాలి సమాజ గౌరవ అధ్యక్షుడు వాసాల రమేష్, 58వ డివిజన్ కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్, టెస్కో డీఎంఓ జనార్ధన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, సుమారు 500 మంది నేతన్నలు, చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు జి. రాఘవరావు, శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో దోమల నివారణ

-వరద నీరు నిల్వ లేకుండా చూడాలి -దోమల వ్యాధులపై 'డ్రై డే ఫ్రైడే'తో పాటు వార్డు సందర్శనలో ప్రజల సమస్యలపై సర్పంచ్ దృష్టి





**రామగిరి, ఆగస్టు 07(ది క్రైమ్ న్యూస్):** -పరిసరాల పరిశుభ్రతతో దోమలను నివారించవచ్చని సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి అన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు కల్వచర్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం "డ్రై డే ఫ్రైడే" ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వార్డులను సందర్శించిన సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని డ్రైనేజీలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాలను పరిశీలించి బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ చల్లించారు. ఎక్కడా మురుగునీరు లేదా వర్షపు నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం "డ్రై డే ఫ్రైడే"ను తప్పనిసరిగా పాటించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నీటి నిల్వలను తొలగించాలని సూచించారు. దోమల వ్యాధుల నివారణ ప్రతి కుటుంబం బాధ్యతగా భావించి గ్రామాన్ని ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రదీప్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు 'సహచరి' కార్యక్రమం





**మేడ్చల్, ఆగస్టు 07(ది క్రైమ్ న్యూస్ ):** మహిళల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడంతో పాటు వారి భద్రత, రక్షణ, సాధికారతకు ప్రాధాన్యం కల్పించే లక్ష్యంతో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 'సహచరి' కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూడీ సహకారంతో హెచ్‌బీ కాలనీలోని రాజీవ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో సుమారు 50 మంది స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళా సభ్యులతో ప్రత్యేక అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. మహిళల భద్రతకు సంబంధించిన పలు అంశాలపై అధికారులు వారికి అవగాహన కల్పించారు. అనంతరం మహిళా సభ్యులు కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి అక్కడి విధివిధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డి, ఎస్‌ఐలు ఎన్. వెంకన్న, ఎన్. సుధాకర్ రెడ్డి పోలీస్ స్టేషన్ పనితీరు, మహిళల ఫిర్యాదుల స్వీకరణ విధానం, వాటి పరిష్కార ప్రక్రియ, మహిళలకు సంబంధించిన కేసుల దర్యాప్తు తీరు గురించి వివరించారు. మహిళలు ఎదుర్కొనే గృహహింస, వేధింపులు, సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, ఈవ్‌టీజింగ్ వంటి సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. మహిళల కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ సేవలు, అత్యవసర స్పందన వ్యవస్థ, న్యాయ సహాయం, కౌన్సెలింగ్ సేవలు, పోలీస్ శాఖ చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాల గురించి కూడా వివరించారు. మహిళలు తమకు ఎదురయ్యే సమస్యలను దాచిపెట్టకుండా ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఫిర్యాదును గోప్యంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కుటుంబ, సామాజిక, ఉద్యోగ, విద్యా రంగాల్లో మహిళలు ఎదుర్కొనే ఇబ్బందులపై కూడా పోలీసుల సహాయం పొందవచ్చని సూచించారు. మహిళల భద్రతకు సమాజం, పోలీస్ శాఖ కలిసి పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. అనంతరం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఆవరణలో మహిళా సభ్యుల చేత మొక్కలు నాటించి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నిర్వహించిన ప్రశ్నోత్తరాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను పోలీస్ అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. మహిళల భద్రత, సంక్షేమం కోసం పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సీడబ్ల్యూడీ ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## కుషాయిగూడ శ్రీ పద్మావతి ఆలయానికి రూ.13.10 లక్షల హుండీ ఆదాయం



**మేడ్చల్, ఆగస్టు 07( ది క్రైమ్ న్యూస్):** కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ ఈవో మఠం వీరేశం, ఆలయ ఛైర్మన్ ఉప్పాల యాదిగిరిరెడ్డి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. గత ఐదు నెలల కాలానికి సంబంధించిన హుండీని ఆలయ అధికారులు, అర్చకుల సమక్షంలో తెరిచి లెక్కించగా మొత్తం రూ.13,10,884 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో మఠం వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామివారిపై భక్తులు ఉంచిన అపార విశ్వాసం, భక్తిశ్రద్ధలతో సమర్పించిన నగదు కానుకల ఫలితంగానే ఈ మేర హుండీ ఆదాయం లభించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి రోజూ స్థానికులతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటూ మొక్కులు చెల్లించుకోవడంతో పాటు హుండీలో తమ కానుకలను సమర్పిస్తున్నారని తెలిపారు. హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి పనులు, నిత్యకైంకర్యాలు, నిర్వహణ వ్యయాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, అలాగే భక్తులకు మరింత మెరుగైన మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనకు వినియోగించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం, దేవాదాయ శాఖ సహకారంతో మరిన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎ. చంద్రశేఖర్, ప్రధాన అర్చకులు లక్ష్మణాచార్యులు, రామానుజాచార్యులు, నారాయణాచార్యులు, వేణు పంతులు, రికార్డు అసిస్టెంట్ మహేందర్, జూనియర్ అసిస్టెంట్ నరసింహులు, శ్రీను, వెంకటేష్ దోలు, లక్ష్మీనారాయణ, మురళీ పంతులు, ఆలయ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు, పోలీస్ సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు. హుండీ లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, అనంతరం ఆదాయ వివరాలను నమోదు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.



# పిల్లలను ఫోన్ కు దూరంగా ఉంచాలి: డాక్టర్ బండి శృతి

## ● నషా ముక్త్ భారత్ పోస్టర్ ఆవిష్కరణ

**హుజురాబాద్ ఆగస్ట్ 7 (ది క్రైమ్ న్యూస్):** ప్రస్తుత సమాజంలో జీవితంలో ఫోన్ ఒక భాగమైందని కానీ ఫోను ఎంత వాడాలో అంతవరకే పరిమితం చేసుకోవాలని పసిపిల్లలను దూరంగా ఉంచాలని స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ బండి శృతి సూచించారు. బ్రహ్మకుమారిస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం హుజరాబాద్ పట్టణంలోని బ్రహ్మకుమారి సెంటర్లో నషా ముక్త్ భారత్ అభియాన్ అనే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శృతి మాట్లాడుతూ.. నేటి సమాజంలో పసిపిల్లలు చాలావరకు ఫోనుకు ఆకర్షితులు అవుతున్నారని దీనిని తల్లిదండ్రులు కట్టడి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. పసిపిల్లలు ఫోన్ చూడటం వల్ల మెదడుపై తీవ్ర ప్రభావం పడుతుందని, వారిలో సృజనాత్మకత లోపిస్తుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు కూడా సాధ్యమైనంత వరకు ఫోనుకు దూరంగా ఉండాలన్నారు. మంచి పుస్తకాలు చదవడంతో పాటు సంగీతం వింటే పుట్టబోయే బిడ్డలు జ్ఞానంతో జన్మిస్తారని అన్నారు. భారతదేశం ఒక జ్ఞాన సంపన్నమైన దేశం అని ఈ ఫోన్ వాడటం వల్ల అలాంటి జీన్స్ నశించే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరు అవసరమైతే తప్ప ఫోన్కు దూరంగా ఉండాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటే ఆరోగ్యకరంగా ఉంటామన్నారు. సెంటర్ ఇన్చార్జ్ బికే శ్రీవాణి మాట్లాడుతూ.. బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో దేశంలో 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన జీవితం కోసం, సామరస్య కుటుంబం, ఉజ్వల భవిష్యత్తు, అభివృద్ధి చెందిన దేశం కోసం ప్రతి ఒక్కరూ వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేయాలని కోరారు. యోగ జీవన విధానాన్ని అవలంబించి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని సూచించారు. మాదకద్రవ్య రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో ముందుకు సాగాలన్నారు. అనంతరం సెంటర్ కు వచ్చిన ప్రతి ఒక్కరిచే వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా మండలంలోని కందుగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల, వివేకవర్ధిని పాఠశాలల్లోని విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గుంటి రాజయ్య శివరాత్రి, ఈశ్వరయ్య, నర్సింగం చౌదరి, జ్యోతి రాణి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మార్పీఎస్ మిర్యాలగూడ మండల నూతన కమిటీ ఎన్నిక



**మిర్యాలగూడ, ఆగస్టు 07, (ది క్రైమ్ న్యూస్):** మత దురహంకారం, కుల వివక్ష, సామాజిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఎమ్మార్పీఎస్ కమిటీల పునర్నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ మండల కేంద్రంలోని శ్రీ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. మీస్రా రాష్ట్ర నాయకులు మచ్చ ఏడుకొండలు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి ఇరిగి శ్రీశైలం మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కోళ్ల శివ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా కోళ్ల శివ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించిన అనంతరం కూడా మాదిగల పేదరిక నిర్మూలనతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు లేని వ్యవస్థ కోసం ఎమ్మార్పీఎస్ జాతీయ స్థాయిలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో భవిష్యత్తు పోరాటాలను కొనసాగిస్తుందని అన్నారు. ఈ పోరాటాలకు మాదిగలు మరింత శక్తివంతంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మిర్యాలగూడ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వంగూరి రవి మాదిగ, అధికార ప్రతినిధిగా మడుపు వినోద్ కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మిడతల్లి శేఖర్ మాదిగ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మచ్చ మధుబాబు మాదిగ, కందికంటి నగేష్ మాదిగ, కార్యదర్శులుగా పాలడుగుల క్రాంతి కుమార్ మాదిగ, చింత వీరయ్య మాదిగలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దైద సత్యం మాదిగ సమన్వయం చేశారు. విశిష్ట అతిథులుగా మీస్రా మాజీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, మీస్రా రాష్ట్ర నాయకులు కొమిరే స్వామి మాదిగ పాల్గొన్నారు. అలాగే వేములపల్లి గ్రామ సర్పంచ్ పుట్టల సందీప్, తక్కెళ్లపల్లి సర్పంచ్ చిటికల సుజాత జానయ్యతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## 10న చలో ఇందిరా పార్క్‌ను విజయవంతం చేయండి

### దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం మహా నిరసన



**రామగిరి, ఆగస్టు 07(ది క్రైమ్ న్యూస్):** దళిత క్రైస్తవులకు జరుగుతున్న చారిత్రాత్మక అన్యాయానికి వ్యతిరేకంగా ఈనెల 10న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరగనున్న "చలో ఇందిరా పార్క్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, కరీంనగర్ డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ తాళ్లపల్లి జాషువా పిలుపునిచ్చారు. శుక్రవారం మంథని పట్టణంలోని పాత పెట్రోల్ బంకు సమీపంలో "చలో ఇందిరా పార్క్" పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్ తాళ్లపల్లి జాషువా మాట్లాడుతూ దళిత క్రైస్తవుల రాజ్యాంగ హక్కులను హరించిన రాష్ట్రపతి ఉత్తర్వులు అమలులోకి వచ్చిన ఆగస్టు 10వ తేదీన ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవ మహానిరసన కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గద్దపాటి విజయరాజు పాల్గొంటారని పేర్కొన్నారు. దళిత క్రైస్తవులకు దశాబ్దాలుగా జరుగుతున్న వివక్షను తొలగించి, ఎస్సీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ హోదా సాధనే లక్ష్యంగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల నుండి దళిత క్రైస్తవులు పెద్ద ఎత్తున తరలివచ్చి, తమ ఐక్యతను, ఉద్యమ స్ఫూర్తిని చాటాలని కోరారు. ఈ మహా నిరసన సభను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు అంకరి కుమార్, పాస్టర్ గంగరాజు,పాస్టర్ఎం.రాజకుమార్, పాస్టర్ మచ్చదేవిడ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



**జమ్మికుంట ఆగస్టు 7 (ది క్రైమ్ న్యూస్):** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు కొత్తపల్లిలోని బాలాజీ చేనేత సహకార సంఘాన్ని సందర్శించి చేనేత కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్థశాస్త్ర విభాగాధిపతి డా. కొక్కుల రాజేంద్రం, విద్యార్థులతో కలిసి చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. కొక్కుల రాజేంద్రం మాట్లాడుతూ చేనేత రంగం దేశ ఆర్థిక వ్యవస్థలోనూ, స్వాతంత్ర్య ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, చేనేత కార్మికుల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ చేనేత సహకార సంఘం అధ్యక్షులు సంపత్, మేనేజర్ సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జేయంఈటీలకు మద్దతుగా హెడ్ ఓవర్మన్‌లు నల్ల బ్యాడ్జీలతో నిరసన

### ఆర్.జీ-త్రీ ఓసీపీఎమ్-వన్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం



**రామగిరి, ఆగస్టు 07( ది క్రైమ్ న్యూస్):-** సింగరేణిలో పనిచేస్తున్న 2016-2017 నుండి మైనింగ్ డిప్లొమా హోల్డర్లకు ప్రమోషన్ పాలసీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఉదయం 7 గంటలకు సింగరేణి ఆర్.జీ-త్రీ ఓపెన్ కాస్ట్ మైన్ నం.వన్ ఆపరేషన్స్ సైట్ ఆఫీస్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. గత మూడు రోజులుగా కొత్తగూడెంలో నిరాహార దీక్ష చేస్తున్న జూనియర్ ఇంజనీర్ మైనింగ్ ట్రైనీలు (జేయంఈటీలు) కు మద్దతుగా ఈ నిరసన చేపట్టారు. సంవత్సరాల తరబడి అర్హత ఉన్నప్పటికీ ప్రమోషన్లు నిలిచిపోవడంతో డిప్లొమా హోల్డర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, యాజమాన్యం వెంటనే చర్చలు జరిపి సమస్య పరిష్కరించాలని నిరసనకారులు కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ ఓవర్ మెన్లు మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మామిడి సాంబయ్య, కల్వల రమేష్, వేముల రాజేశం, ఎలిగేటి ఆనందం, యం.సత్యనారాయణ, ఎ రాజేష్, నారాయణ, సమ్మయ్య, డిటీ రావు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలను కఠినంగా అమలు చేయాలి

### మహేశ్వరం డిసిపి, కె నారాయణ రెడ్డి




**మహేశ్వరం ఆగస్టు 07, (ది క్రైమ్ న్యూస్):** డివిజన్ పరిధిలో శాంతిభద్రతలను కఠినంగా అమలు చేయాలని మహేశ్వరం డిప్యూటీ కమిషనర్ కె నారాయణరెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం డిసిపి జోన్ పరిధిలో శుక్రవారం నెల వారి క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డివిజన్ పరిధిలోని ఎస్ హెచ్ ఓలు హాజరయ్యారు. క్రైమ్ నియంత్రణ చర్యలు శాంతిభద్రతల పరిరక్షణ అలాగే విజిబుల్ పోలీస్ అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అన్ని కేసులను సమగ్రంగా పరిశీలించాలన్నారు. ముఖ్యంగా గ్రేవ్ ఆన్ డిటెక్టెడ్ కేసులు ఎస్సీ ఎస్టీ కేసులు పీడీ యాక్ట్ కేసులు ఎన్ డీపీఎస్ కేసులు చార్జి షిట్లు రౌడీషీటర్లు సీసీటీవీ కవరేజ్ కాల్ డీటెయిల్ రికార్డ్ విశ్లేషణ, సైబర్ క్రైమ్ కేసుల్లో, ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. త్వరితగతిన దర్యాప్తు సమయానికి చార్జిషీట్లు దాఖలు చేయడం సమర్థవంతమైన పర్యవేక్షణ సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థల బలోపేతం ముందస్తు విజిబుల్ పోలీస్ అమలుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి జానకి రెడ్డి కందుకూరు సిఐ వెంకటేశ్వర్లు మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ రాజ్ డిప్యూటీ కమిషనర్ ఆకస్మిక సందర్శన




**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 07:** మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తల్లాడ నందు ఈరోజు పంచాయితీ రాజ్ డిప్యూటీ కమిషనర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీధర్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతీలో ఈ నెల 12వ తేదీ లోపు కనీసం 20 పంట కుంటలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా 14వ తేదీ లోపు అన్ని గ్రామ పంచాయతీలు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఏనుకూరు భాగ్యశ్రీ, ఏపీడీ చలపతి, కల్లూరు డి ఎల్ పి ఓ విజయ లక్ష్మి,అదనపు పీడీ శిరీష, ఎంపీవో తల్లాడ హరికృష్ణ అండ్ ఏనుకూరు జి వి ఎస్ నారాయణ, ఎస్‌బీఎం డీపీఎం అనూప్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు తల్లాడ మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్

# వామప్ మ్యాచ్‌లో తేలిపోయిన భారత బౌలర్లు!




శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సన్నాహకంగా సాగుతున్న వామప్ మ్యాచ్‌లో భారత బౌలర్లు తేలిపోయారు. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై శ్రీలంక ఎలెవన్ బ్యాటర్లు అద్భుతమైన బ్యాటింగ్‌తో భారీ స్కోర్ నమోదు చేశారు. ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక ఎలెవన్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 363 పరుగులు చేసింది. నిషాన్ ఫెర్నాండో(65 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 66), రావిందు రసంతా(143 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 71), కెప్టెన్ సోనాల్ దినుషా(72 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(2/64), కుల్దీప్ యాదవ్(2/76), మానవ్ సుతార్(2/33) రెండేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, యువ బౌలర్ సరాన్ష్ జైన్ ఒక్క వికెట్ తీయలేకపోయారు. జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో జట్టులోకి వచ్చిన అకిబ్ నబీకి బౌలింగ్ చేసే అవకాశం ఇవ్వలేదు. భారత పేలవ ఫీల్డింగ్ కూడా శ్రీలంక బ్యాటర్లకు కలిసొచ్చింది. పలు క్యాచ్ డ్రాప్‌లతో శ్రీలంక బ్యాటర్లు ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక బ్యాటర్లను భారత బౌలర్లు ఇబ్బంది పెట్టలేకపోయారు. పూర్తిగా గ్రీనీష్ వికెట్‌పై సిరాజ్, ప్రసిధ్ కృష్ణ ప్రభావం చూపలేకపోయారు. దాంతో తొలి సెషన్‌లో శ్రీలంక బ్యాటర్లు పూర్తి ఆధిపత్యం చెలాయించారు. వన్డే తరహా బ్యాటింగ్‌తో చెలరేగిన ఓపెనర్ నిషాన్ ఫెర్నాండో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సెంచరీ దిశగా సాగిన అతన్ని కేఎల్ రాహుల్ రనౌట్ చేశాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 110 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. తొలి సెషన్ ముగిసేసరికి శ్రీలంక ఎలెవన్ వికెట్ నష్టానికి 138 పరుగులు చేసింది. రెండో సెషన్‌లోనూ శ్రీలంక బ్యాటర్లు చెలరేగారు. రావిందు రసంతా(71) హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. పాసిందు సూరియాబండార రెండో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. అతన్ని జడేజా క్లీన్ బౌల్డ్ చేశాడు. సెంచరీ దిశగా సాగిన రావిందు రసంతాను మానవ్ సుతార్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. పవన్ రత్నాయకే(39)ను గుర్నూర్ బ్రార్ ఔట్ చేయడంతో శ్రీలంక 246/4తో రెండో సెషన్‌ను ముగించింది. ఈ సెషన్‌లో ఇరు జట్లు సమంగా నిలిచాయి. మూడో సెషన్‌లో భారత స్పిన్నర్లు చెలరేగారు. కెప్టెన్ సోనాల్ దినుషా(52) హాఫ్ సెంచరీతో రాణించినా.. మిగతా బ్యాటర్లను పెవిలియన్‌కు చేర్చారు. అహన్ విక్రమసింఘే(31), అంజాలా బండార(13)ను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. రమేష్ మెండీస్(32)ను జడేజా క్యాచ్ ఔట్ చేశాడు. సోనాల్ దినుషాను మానవ్ సుతార్ ఔట్ చేయగా.. దిలుమ్ సుదీర, కేశర నువాంత మరో వికెట్ పడకుండా తొలి రోజు ఆటను ముగించారు.

## సవాళ్లకు సిద్ధమవ్వండి

### మన ముందు ఏ లక్ష్యముందో తెలుసు
### ప్రాక్టీస్ సెషన్‌లో గంభీర్
### నేటి నుంచి లంక ఎలెవన్‌తో వామప్ మ్యాచ్

కొలంబో: ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ)లో ఫైనల్ చేరాలంటే ప్రతి మ్యాచ్ కీలకమైన నేపథ్యంలో జట్టును ఆ దిశగా సన్నద్ధం చేసేందుకు టీమిండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్ ఆటగాళ్లకు వారి కర్తవ్యాన్ని గుర్తుచేశాడు. 'మనముందు ఏ లక్ష్యముందో అందరికీ తెలుసు' అంటూ జట్టులో స్ఫూర్తి రగిలించేలా హితబోధ చేశాడు. శ్రీలంక పర్యటనలో ఉన్న భారత్.. శుక్రవారం నుంచి శ్రీలంక ఎలెవన్‌తో మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనున్న సందర్భంగా ఏర్పాటుచేసిన తొలి ప్రాక్టీస్ సెషన్‌లో గౌతీ మాట్లాడుతూ.. 'మన ముందు ఏ లక్ష్యం ఉందో, ఎందుకోసం ఆడుతున్నామో మనందరికీ తెలుసు. మనకు ఎదరయ్యే ప్రతీ అడ్డంకిని అధిగమించగలం. 15న లంకతో మొదలయ్యే తొలి టెస్టులో మనం మొదట బౌలింగ్ చేసినా, బ్యాటింగ్‌కు వచ్చినా ప్రతి ప్రశ్నకూ సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలి. మనకు ఎదురయ్యే ప్రతి సవాల్‌కు జవాబిచ్చేలా సన్నద్ధమవ్వాలి' అని జట్టుకు స్ఫూర్తినిచ్చేలా వ్యాఖ్యానించాడు. ఈ వీడియోను బీసీసీఐ తమ సోషల్ మీడియా ఖాతాల్లో విడుదల చేసింది. మీ ఇద్దరికీ స్వాగతం.. ఈ ప్రసంగానికంటే ముందు గంభీర్, జట్టులోకి కొత్తగా వచ్చిన సారాంశ్ జైన్, ఆకిబ్ నబీకి స్వాగతం చెబుతూ.. 'మన జట్టులో ఇద్దరు కొత్తవాళ్లు వచ్చారు. ముందుగా సారాంశ్‌కు శుభాకాంక్షలు. నువ్వు ఇక్కడకు రావడానికి చాలా కష్టపడ్డావు. నీకు అవకాశం వచ్చినప్పుడు నీ తల్లిదండ్రులు, దేశాన్ని గర్వించేలా చేయాలి. ఇక, ఆకిబ్.. దేశవాళీలో భాగంగా గత సీజన్‌లో అద్భుతంగా ఆడావు. జమ్మూకశ్మీర్‌కు రంజీ ట్రోఫీ దక్కడంలో నీ కృషి ఎంతో ఉంది. నీకు శుభాకాంక్షలు' అని వారిని అభినందించాడు. ఇటీవలే జట్టుకు ఫీల్డింగ్ కోచ్‌గా ఎంపికైన సుబదీప్ ఘోష్‌ను గంభీర్.. ఆటగాళ్లకు పరిచయం చేశాడు. ప్రాక్టీస్.. ప్రాక్టీస్.. స్పిన్‌కు స్వర్గధామమైన లంక పిచ్‌లపై ప్రత్యర్థి స్పిన్నర్ల నుంచి సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు టీమిండియా బ్యాటర్లు ప్రత్యేక దృష్టి సారించారు. స్వదేశంలో న్యూజిలాండ్, సౌతాఫ్రికా స్పిన్నర్ల చేతిలో చావుదెబ్బ తిన్న మెన్ ఇన్ బ్లూకు.. లంకలోనూ అదే తరహా సవాల్ ఎదురవనుంది. ఈ నేపథ్యంలో కెప్టెన్ గిల్, ఓపెనర్లు రాహుల్, జైస్వాల్ స్పిన్ బౌలింగ్‌లోనే ప్రాక్టీస్ చేశారు. కాగా ప్రస్తుత జట్టులో ఉన్న చాలామందికి లంకలో ఇదే తొలి టెస్టు సిరీస్. 2017 తర్వాత భారత్ లంకలో టెస్టులు ఆడలేదు. అప్పుడు టీమిండియాకు ఆడినవారిలో రాహుల్, కుల్‌దీప్, జడేజా మాత్రమే ప్రస్తుత జట్టులో ఉన్నారు. తొలిరోజు నుంచే బంతి గింగిరాలు తిరిగే లంక పిచ్‌లపై అలవాటుపడేందుకుగాను భారత బ్యాటర్లకు మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఎంతగానో ఉపయోగపడనుంది.




## తలుపు వేసి ఉంటే ఎవరికీ ఎంట్రీ లేదు

### ధోనీ రూమ్ రూల్ చెప్పిన అజింక్య రహానే

భారత క్రికెట్ చరిత్రలో ఎంఎస్ ధోనీ సృష్టించిన ఇంపాక్ట్ మరువలేనిది. మైదానంలో ఎంతో ప్రశాంతంగా ఉండే ధోనీ, మైదానం వెలుపల కూడా యువ ఆటగాళ్లకు సలహాలు సూచనలు ఇస్తుంటాడు. విదేశీ టూర్లు లేదా ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో జాతీయ, అంతర్జాతీయ ఆటగాళ్లు స్వేచ్ఛగా వచ్చి మాట్లాడటానికి, అతడి రూమ్ ఒక అడ్డాగా మారేది. ఈ క్రమంలో టీమిండియాతో పాటు చెన్నై సూపర్ కింగ్స్, రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్ జట్ల తరఫున ధోనీతో కలిసి ఆడిన అజింక్య రహానే ఆయన రూమ్ కల్చర్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'ఓవర్‌ల్యాప్ క్రికెట్' యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన రహానే, ధోనీ ఎంతో ప్రశాంతమైన, సాధారణమైన మనిషి అని కొనియాడాడు. "హోటల్‌లో ఆయన గది తలుపులు దాదాపు 24 గంటలూ తెరిచే ఉండేవి. జట్టులోని 10 నుంచి 15 మంది ఆటగాళ్లు, ఒక్కోసారి జట్టు మొత్తం ఆయన గదిలోనే గడిపేవారు. అయితే అక్కడ అందరూ తప్పక పాటించాల్సిన ఒకే ఒక నిబంధన ఉంది. అదేమిటంటే ధోనీ రూమ్ డోర్ క్లోజ్ చేసి ఉంటే, ఎవరూ లోపలికి వెళ్లడానికి అనుమతి ఉండదు. ఇది పేపర్‌పై రాయని ఓ రూల్" అని రహానే వెల్లడించాడు. మరోవైపు, కాలి గాయం కారణంగా ఎంఎస్ ధోనీ ఐపీఎల్ 2026 సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. 40 ఏళ్లు పైబడ్డ ధోనీ ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోవడంతో అతడి భవిష్యత్తు క్రికెట్ కెరీర్‌పై సందేహాలు నెలకున్నాయి. మేనేజ్‌మెంట్ లేదా ధోనీ నుంచి కూడా వచ్చే సీజన్లలో ఆడటంపై ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు. ఇక 38 ఏళ్ల అజింక్య రహానే ఇటీవల అన్ని రకాల క్రికెట్ ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్ తరఫున చివరిగా ఆడిన మూడేళ్ల తర్వాత తన సుదీర్ఘ ప్రయాణానికి ముగింపు పలికాడు. 2011 నుంచి 2023 మధ్య కాలంలో రహానే 85 టెస్టులు, 90 వన్డేలు, 20 టీ20ల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. జట్టు సాధించిన పలు చారిత్రాత్మక విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.

## సన్‌రైజర్స్ ఆటగాళ్లపై ముంబై ఇండియన్స్ కన్ను!




ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ అంచనాలను అందుకోలేకపోయింది. టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 14 మ్యాచ్‌ల్లో పదింటిలో ఓడి తీవ్రంగా నిరాశపర్చింది. దాంతో పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంతో సరిపెట్టుకుంది. ఐదు సార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్‌కు ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యమైన ప్రదర్శన కాదు. జట్టు నిండా స్టార్లు ఉన్నా అంచనాలకు తగ్గట్లు రాణించలేకపోయింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ వైఫల్యం ముంబై పతనాన్ని శాసించింది. ఈ ఘోర పరాజయాన్ని సీరియస్‌గా తీసుకున్న ముంబై ఇండియన్స్.. వచ్చే సీజన్‌లో టైటిల్ గెలవడమే లక్ష్యంగా జట్టును సిద్ధం చేస్తోంది. జట్టును వీడాలని నిర్ణయించుకున్న కెప్టెన్ హార్దిక్ పాండ్యాను అడ్డు పెట్టుకొని తమకు కావాల్సిన ఆటగాళ్లను ఇతర జట్ల నుంచి ట్రేడ్ చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు చెందిన ఇషాన్ కిషన్, శివాంగ్ కుమార్ లేదా దేశీయ పేసర్, ఒక ఓవర్‌సీస్ పేసర్‌ను జట్టులోకి తెచ్చుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఈ ట్రేడ్ డీల్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా చెప్పడం తీవ్ర చర్చనీయాంశమైంది. 'సీఎస్‌కే, కేకేఆర్ కాకుండా ముంబై ఇండియన్స్ ఇతర జట్ల వైపు కూడా చూడవచ్చుహార్దిక్ పాండ్యాకు బదులుగా ఒక భారతీయ బ్యాటర్, ఒక విదేశీ/భారతీయ బౌలర్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ముంబై డీల్‌కు ప్రయత్నించవచ్చు. గతంలో ముంబై ఆటగాడిగా ఉన్నఇషాన్ కిషన్‌ను హార్దిక్ పాండ్యాకు బదులుగా వారు అడగవచ్చు. ఇషాన్ కిషన్, శివాంగ్ కుమార్ లాంటి ఆటగాడు వస్తే హార్దిక్ పాండ్యాకు సమాన విలువ లభిస్తుంది.'అని అశ్విన్ పేర్కొన్నాడు.అయితే అశ్విన్ చెప్పిన మాటలు వాస్తవమేనని పలువురు క్రికెట్ పండిట్స్ అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ముంబై ఇండియన్స్‌కు ఇషాన్ కిషన్ వంటి ఇండియన్ టాపార్డర్ బ్యాటర్ అవసరం ఉంది. అలాగే శివాంగ్ కుమార్ వంటి స్పిన్నర్‌తో పాటు ఓవర్‌సీస్ పేసర్, ఇండియన్ పేసర్ కూడా కావాలి. హార్దిక్ పాండ్యాను అడ్డు పెట్టి తమకు కావాల్సిన ఆటగాళ్ల కోసం ముంబై.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో సంప్రదింపులు జరపవచ్చు. అంతేకాకుండా ఇషాన్ కిషన్ గతంలో ముంబై ఇండియన్స్‌కు మెరుగ్గా ఆడాడు. ప్రస్తుతం అతను సూపర్ ఫామ్‌లో ఉండటమే కాకుండా ఇండియన్ ఐకాన్ ప్లేయర్‌గా ఎదుగుతున్నాడు. కాబట్టి అతని కోసం ముంబై గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది. అయితే ఈ డీల్‌కు కావ్యమారన్ నేతృత్వంలోని సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ అంగీకరించపోవచ్చని ఆ జట్టు ఫ్యాన్స్ అంటున్నాడు. నితీష్ రెడ్డి రూపంలో జట్టులో మంచి పేస్ ఆల్‌రౌండర్ ఉన్నాడని, హార్దిక్ పాండ్యా కోసం ఇషాన్ కిషన్ వంటి కీలక బ్యాటర్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ వదులుకోదని ధీమా వ్యక్తం చేస్తున్నారు.



## ముంబై ఇండియన్స్‌కు సూర్యకుమార్ గుడ్ బై!

ముంబై ఇండియన్స్ స్టార్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ ఆ జట్టు వీడేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందే అతను జట్టు నుంచి తప్పుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. టీమ్‌లో కొనసాగలేనని సమాచారమిచ్చినట్లు వార్తలు వచ్చాయి. హార్దిక్ పాండ్యాను ఇతర జట్టుకు ట్రేడింగ్ చేసి తమకు కావాల్సిన ఆటగాళ్లను తీసుకోవాలనే యోచనలో ముంబై ఇండియన్స్ ఉంది. ఇప్పటికే సీఎస్‌కే, కేకేఆర్, సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్‌తో హార్దిక్ పాండ్యా ట్రేడ్ డీల్‌కు సంబంధించి ముంబై ఇండియన్స్ సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే హార్దిక్ పాండ్యా ట్రేడ్ డీల్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది ఇలా ఉండగానే సూర్యకుమార్ యాదవ్ ట్రేడ్ డీల్ వార్తలు కూడా తెరపైకి వచ్చాయి. ముంబై ఇండియన్స్ జట్టులో కొనసాగేందుకు సూర్యకుమార్ యాదవ్ సుముఖంగా లేడని, అతన్ని లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని తెలుస్తోంది. అయితే లక్నో జట్టులో చేరేందుకు సూర్య విముఖత చూపినట్లు సమాచారం. ముంబై ఇండియన్స్ నుంచి అతని నిష్క్రమణ ఖాయమైనప్పటికీ.. అతను ఏ జట్టులో చేరుతాడనేది ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ పేలవ ప్రదర్శన కనబర్చింది. 14 మ్యాచ్‌ల్లో పదింటిలో ఓడి పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంలో నిలిచింది. సూర్యకుమార్ యాదవ్ తీవ్రంగా నిరాశపర్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో 16 మ్యాచ్‌ల్లో 717 పరుగులు చేసిన సూర్య.. 2026 సీజన్‌లో మాత్రం 13 మ్యాచ్‌ల్లో 2 హాఫ్ సెంచరీలతో 270 పరుగులే చేశాడు. అతని పేలవ ఫామ్ ముంబై విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ నేపథ్యంలోనే సూర్యతో పాటు పలువురు కీలక ఆటగాళ్లను తొలగించాలని ముంబై మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. హార్దిక్ పాండ్యాను కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ట్రేడ్ చేసేందుకు చర్చలు జరుగుతుండగా.. సూర్య ట్రేడ్ డీల్‌పై క్లారిటీ లేదు. అయితే సూర్య నిష్క్రమణపై ముంబై ఇండియన్స్ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. పేలవ బ్యాటింగ్ ప్రదర్శనతో సూర్య.. టీమిండియా టీ20 కెప్టెన్సీతో పాటు జట్టులో కూడా చోటు కోల్పోయాడు.

## గ్రాండ్ చెస్ టూర్‌ను గెలుచుకున్న ప్రజ్ఞానంద

అమెరికాలో గ్రాండ్ చెస్ టూర్ సెయింట్ లూయిస్ ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ చెస్ 2026 టోర్నమెంట్ ఐదు రోజుల పాటు జరిగింది. గురువారం జరిగిన ఈ టోర్నీఫైనల్‌లో 20 ఏండ్ల భారత యువ గ్రాండ్ మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద విజేతగా నిలిచాడు. ఉజ్బెకిస్థాన్ గ్రాండ్ మాస్టర్ జవోఖిర్ సిందరోవ్ ప్రజ్ఞానందకు గట్టి పోటీనిచ్చాడు. అయినప్పటికీ 1.5 పాయింట్ల తేడాతో వెనుకపడిపోయాడు. దీంతో ఇంకో రౌండ్ మిగిలి ఉన్నప్పటికీ ప్రజ్ఞానంద టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. ప్రజ్ఞానందకు యాభై వేల డాలర్ల నగదు బహుమతితో పాటు 13 +జు పాయింట్లు దక్కాయి. దీంతో అతడు 2026 సీజన్ స్టాండింగ్స్‌లో అమెరికాకు చెందిన ఫాబియానో కరువానా తర్వాత రెండో స్థానంలో నిలిచాడు. ఆగస్టు 10న నిర్వహించే 'సింక్విఫీల్డ్ కప్'తో జీసీటీ సీజన్ ముగియనుంది. దీనిలో ప్రజ్ఞానందతో పాటు సెయింట్ లూయిస్ టోర్నీలో ఆడిన చెస్ క్రీడాకారులందరూ పోటీపడనున్నారు. ప్రజ్ఞానంద ఈ ఏడాది జూన్‌లో నిర్వహించిన నార్వే చెస్ టోర్నీని గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఈ పోటీలో జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్‌ను ఓడించాడు. ఈ టోర్నీలో ఏడుసార్లు నార్వే చెస్ చాంపియన్ అయిన మాగ్నస్ కార్ల్‌సన్‌ను ప్రజ్ఞానంద రెండుసార్లు ఓడించడం గమనార్హం. నార్వే చెస్ టోర్నీ గెలవడంతో తమిళనాడు సీఎం ప్రజ్ఞానందను సన్మానించి, రూ. 50 లక్షల నగదు బహుమతి అందజేసిన సంగతి విదితమే. జీసీటీ విజయంతో ప్రజ్ఞానందను ప్రజలు ప్రశంసిస్తున్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్)ఆగష్టు 07:** అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం తిరుమలాయపాలెం మండలం లో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. తిప్పారెడ్డి గూడెం గ్రామంలో రూ.2.10 కోట్ల వ్యయంతో తిప్పారెడ్డిగూడెం నుండి రాకాసి తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, హైదర్ సాయిపేట గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ కార్యాలయ భవననిర్మాణానికి, పాతర్లపాడు గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి, రాజారాం గ్రామంలో 4 కోట్ల 50 లక్షలతో రాజారాం నుండి తుమ్మగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తోందన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, తిప్పారెడ్డిగూడెం గ్రామ అభివృద్ధికి ఇప్పటివరకు రూ.35.55 కోట్లు, హైదర్ సాయిపేట గ్రామానికి రూ.37 కోట్లు, పాతర్లపాడు గ్రామానికి రూ.29.25 కోట్లు, రాజారాం గ్రామానికి రూ. 8.48 కోట్లు మంజూరు చేసి అంతర్గత సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, వంతెనలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు పనులు చేపట్టినట్లు తెలిపారు. హైదర్ సాయిపేట గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని స్వచ్ఛందంగా అందించిన శ్రీనుకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, కానీ తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి వాటి ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించడం ద్వారా వారి కుటుంబాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గిందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న పరిస్థితులను ఎవరూ మర్చిపోలేరని పేర్కొన్నారు. ప్రస్తుతం సన్నరకం వరికి కనీస మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల రైతు భరోసా పథకం క్రింద ఎకరాకు రూ.6 వేల పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశామని, రైతులు పండించే అన్ని రకాల పంటలను ప్రభుత్వం కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందని వివరించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. గురుకుల విద్యా సంస్థల్లో డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిర్లక్ష్యం చేసిందని, కానీ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. మొదటి దశలో 4.5 లక్షల ఇండ్లు, రెండవ దశలో 2.5 లక్షల ఇండ్లు, హైదరాబాద్‌కు మరో లక్ష ఇండ్లు కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదన్నారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని, మూడవ, నాలుగవ విడతల్లో కూడా ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేస్తామని, ప్రొసీడింగ్స్‌తో పాటు ఇంటి నిర్మాణ పురోగతికి అనుగుణంగా బిల్లులను కూడా విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి సోమవారం నిర్మాణ పురోగతిని పరిశీలించి బిల్లుల మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తామని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవరికి ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదని, పూర్తి పారదర్శకతతో ఉచితంగా ప్రభుత్వం ఇళ్లను అందజేస్తుందని స్పష్టం చేశారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పింఛన్ల మంజూరు ప్రక్రియను ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కొత్త పింఛన్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, సంక్షేమ పథకాల అమలులో అర్హతే ఏకైక ప్రామాణికమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డిపిఓ వినోద్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో వైభవంగా బోనాల వేడుకలు

## పోతరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారికి బోనాల సమర్పణ





**మేడ్చల్, ఆగష్టు 07(ది క్రైమ్ న్యూస్):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రాష్ట్ర పండుగ బోనాల వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆషాఢమాసంలో గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ పండుగను జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించగా, కలెక్టరేట్ ఆవరణ పండుగ వాతావరణంతో కళకళలాడింది. అధికారులు, ఉద్యోగులు, మహిళా సిబ్బంది సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బోనాల వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. కలెక్టరేట్ ఆవరణలోని భువనేశ్వరీ మాత ఆలయంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం మహిళా ఉద్యోగులు అత్యంత భక్తిశ్రద్ధలతో అలంకరించిన బోనాలను తలపై మోసుకుని కార్యాలయం నుంచి ఆలయం వరకు సంప్రదాయబద్ధంగా ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా పోతరాజులు తమ విన్యాసాలతో భక్తులను ఆకట్టుకోగా, డప్పు వాయిద్యాల నడుమ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. బోనాల శోభాయాత్ర కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రంగురంగుల అలంకరణలు, సంప్రదాయ వాద్యాలు, భక్తిగీతాల నడుమ సాగిన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. తెలంగాణ జానపద కళలు, ఆచారాలు ప్రతిబింబించేలా నిర్వహించిన వేడుకల్లో ఉద్యోగులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. మహిళా సిబ్బంది బోనాలతో పాటు తోటెలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం ప్రత్యేక హారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, మహిళా ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ శాఖల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ముగింపులో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

# ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తాం

## ● మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి





**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 07**: ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22, 23వ వార్డులైన సాయిగణేష్ నగర్, సత్యనారాయణపురం, ఇందిరమ్మ కాలనీలలో జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్‌తో కలిసి కాలినడకన కాలనీల్లో తిరుగుతూ మంత్రివర్యులు అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య పరిస్థితులు, ప్రజా మౌళిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను విలీనం చేసి ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం రూ.100 కోట్ల నిధులు మంజూరు చేశారని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌళిక వసతులను గుర్తించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకే క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల్లో తుమ్మ చెట్లు పెరగడం, రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండడం వంటి సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వాటి శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన డ్రైనేజీ నిర్మాణంతో పాటు ఇతర మౌళిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య ఉందని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని, దానిని త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. విద్యుత్ తీగలకు సంబంధించిన సమస్యలను కూడా సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరిస్తామని తెలిపారు. కొంతమంది ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాల కోసం వినతులు అందజేశారని, వాటిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పార్కుల అభివృద్ధి పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని, ఈ నెలాఖరులోగా వాటిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి పనిని నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. సాయిగణేష్ నగర్ లో రోడ్డు వెంట ఉన్న టీ స్టాల్ లో కూర్చుని టీ త్రాగి అనంతరం ఇందిరమ్మ కాలనీలో పర్యటించారు. వర్షం పడుతున్న కాలి నడకన గొడుగు చేత పట్టుకుని తిరిగి పరిసరాలను పరిశీలిస్తూ కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ప్రజావాణి

## ప్రజావాణి హర్షనీయమని పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్




**రామగిరి,ఆగష్టు 07(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండల కేంద్రశీలో ప్రతి సోమవారం ప్రజావాణి హర్షనీయమని పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ అన్నారు .ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా నిర్ణయం ప్రజావాణి కార్యక్రమం జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆధ్వర్యంలో కాకుండా మండల ప్రజా పరిషత్ లో నిర్వహించాలని ఇటీవల జీవో జారీ చేయడం జరిగింది .తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రజలు కలెక్టరేట్ కు వెళ్లకుండా మండల కేంద్రంలోని వారి సమస్యలను పరిష్కరించుకునే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని దీన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు.ఎంపీడీవో నోడల్ అధికారిగా ప్రజావాణి కార్యక్రమంలో ఉంటారని ఇతర శాఖల మండల అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని ఆర్జీలు స్వీకరిస్తారని ఉదయం 10 గంటలకు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యలను లిఖితపూర్వకంగా అందించాలని ఆయన కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు రెవెన్యూపరమైనవి రేషన్ కార్డులు వృద్ధప్య పింఛన్లు వికలాంగ పింఛన్లు మరి ఇతర సమస్యలైనా అధికారులకు ఆర్జీ పెట్టుకోవచ్చని ఆయన అన్నారు. ప్రజా పాలన వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు.

# హాలియా మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి పీపీఈ కిట్లు, రేడియం జాకెట్లు, యూనిఫాంల పంపిణీ





**నల్గొండ ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా మున్సిపాలిటీలో పారిశుద్ధ్య సిబ్బంది భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్‌మెంట్ కిట్లు, రేడియం జాకెట్లు, యూనిఫాంలు, సబ్బులు, హెయిర్ ఆయిల్ తదితర రక్షణ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ, పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడంలో మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది సేవలు అమూల్యమైనవని కొనియాడారు. వారి భద్రత, ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం అందించే అన్ని సదుపాయాలు వారికి చేరేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, సిబ్బందికి సంబంధించిన ఈపీఎఫ్ , ఈఎస్ఐ చెల్లింపులను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పథకాల ద్వారా లభించే ప్రయోజనాలను ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ సలహాదారు నకరికంటి సైదులు, 4వ వార్డు సలహాదారు కడమంచి శ్రీను, 8వ వార్డు కౌన్సిలర్ సలహాదారు మజహర్, 11వ వార్డు కౌన్సిలర్ దీపావత్ ప్రసాద్ నాయక్, కో-ఆప్షన్ సభ్యుడు రషీద్, మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ, మలేరియాపై హాలియా మున్సిపాలిటీ యుద్ధం.. పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం...





**నల్గొండ ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా "డ్రై డే--ఫ్రైడే" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో చేపట్టబడింది. కార్యక్రమంలో భాగంగా దోమల పెరుగుదలకు అనుకూలంగా ఉన్న నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి, వాటిలో ఆయిల్ బాల్స్ వేశారు. అలాగే మురికి కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే--ఫ్రైడే కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, మున్సిపల్ జవాన్లు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, పారిశుద్ధ్య కార్మికులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు.

# దూలపల్లిలో రోడ్ల మరమ్మతులకు శ్రీకారం..



**కొంపల్లి, ఆగష్టు 7 (ది క్రైమ్ న్యూస్):** దూలపల్లి డివిజన్‌లో దెబ్బతిన్న రహదారుల మరమ్మతు పనులను స్థానిక నాయకుడు చింతలసాయికుమార్ శుక్రవారం ప్రారంభించారు. గుంతలతో ప్రమాదకరంగా మారిన రోడ్లను మరమ్మతు చేసి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా చింతల సాయికుమార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రోడ్ల మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. స్థానికులు ఈ చర్యను స్వాగతిస్తూ, డివిజన్‌లో మిగిలిన రహదారులను కూడా అభివృద్ధి చేయాలని కోరారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి..



**కుత్బుల్లాపూర్,(ది క్రైమ్ న్యూస్)ఆగష్టు 7:** సురారం అంబేద్కర్ భవన్‌లో డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సురారం, షాపూర్‌నగర్, సాయిబాబా నగర్, గాజులరామారం డివిజన్లకు చెందిన బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానికి 293వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి. శ్రీశైలం యాదవ్ హాజరై ఓటరు ధృవీకరణ, పెండింగ్ దరఖాస్తులు, చిరునామా మార్పులు, డూప్లికేట్ ఓట్ల తొలగింపు, మరణించిన ఓటర్ల వివరాలు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిన ఓటర్ల నమోదుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసి ప్రతి అర్హుడైన ఓటరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఓటర్లు తమ వివరాలను తప్పనిసరిగా పరిశీలించి, అవసరమైన సవరణలు చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు...


# విశ్వజ

# అమ్మ చెప్పిన మాటే.. ఇప్పుడీ స్థాయికి!

ప్రీతిక మెహతాను వరల్డ్ ఎకనామిక్ ఫోరం 'గ్లోబల్ షార్పర్'గా గుర్తించింది. చండీగఢ్‌కు చెందిన ప్రీతిక బహుముఖ ప్రజ్ఞాశాలి. గణిత మేధావి, డేటా సైంటిస్ట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్‌పర్ట్‌గా పేరు తెచ్చుకున్న ప్రీతిక 'బటర్‌నట్ ఏఐ'తో ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా రాణిస్తోంది. మరోవైపు మోటివేషనల్ స్పీకర్‌గా ఎంతోమందికి ధైర్యాన్ని ఇస్తోంది. మార్గనిర్దేశం చేస్తోంది. లెక్కలు అంటే చాలామంది పిల్లలకు భయం. అయితే చిన్నప్పటి నుంచి ప్రీతికకు లెక్కలు అంటే చెప్పలేనంత ఇష్టం. బొమ్మలు వేయడం అంటే కూడా ఇష్టం. పద్నాలుగు సంవత్సరాల వయసులో కోడింగ్ నేర్చుకోవడం మొదలుపెట్టింది. ఒక ప్రొడక్ట్ స్టార్టప్‌లో తొలి ఉద్యోగం చేస్తున్నప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై ఆసక్తి పెరిగింది. దాంతో ఉద్యోగాన్ని వదులుకొని న్యూయార్క్‌లోని స్టేట్ యూనివర్శిటీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో మాస్టర్స్ చేసింది. ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు ఖర్చుల కోసం ఒక రెస్టారెంట్‌లో పనిచేసేది. గ్రాడ్యుయేషన్ సెర్మనీకి ప్రీతిక తల్లి అమెరికాకు వచ్చింది. తల్లిని తన ప్రొఫెసర్‌కు పరిచయం చేసింది. 'మీ అమ్మాయి బ్రైట్ స్టూడెంట్. క్లాస్‌రూమ్‌లో లోతైన ప్రశ్నలు అడిగేది. మీ కూతురికి మంచి భవిష్యత్ ఉంది' అంటూ ఆ ప్రొఫెసర్ ప్రీతికపై ప్రశంసల వర్షం కురిపించాడు. ప్రొఫెసర్ మాటలు విన్న తరువాత ప్రీతికకు తన మీద ఉన్న నమ్మకం రెట్టింపు అయింది. 'యస్. నేను సాధించగలను' అనుకుంది. బోస్టన్‌లోని 'బాంక్ ఆఫ్ అమెరికా'లో పనిచేసే అవకాశం ప్రీతికకు వచ్చింది. అయితే సొంతంగా ఏదైనా సాధించాలనే లక్ష్యంతో అధిక వేతనంతో కూడిన ఉద్యోగానికి రాజీనామా చేసింది. ప్రీతిక నిర్ణయం కుటుంబ సభ్యులతో సహా చాలామందికి నచ్చలేదు. 'బ్యాంక్ ఆఫ్ అమెరికాలో ఉద్యోగ జీవితం బాగున్నప్పటికీ నాలో ఉన్న అన్ని టాలెంట్స్‌ను ఉపయోగించుకునే అవకాశం దొరకలేదు' అంటూ గతాన్ని గుర్తు చేసుకుంటుంది ప్రీతిక. అమెరికా నుంచి వచ్చిన తరువాత పిల్లలకు కోడింగ్ నేర్పించడానికి 'కిడ్డీకోడర్స్'ను స్టార్ట్ చేసి పన్నెండు దేశాలకు వెళ్లింది. ఆ తరువాత సాక్‌సోహో.కామ్‌తో మెన్స్ ఫ్యాషన్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది.'మెన్స్ ఫ్యాషన్ ఇండస్ట్రీలో మంచి అవకాశాలు ఉన్నాయని రిసెర్చ్ ద్వారా తెలుసుకున్నాను. ఈ స్పేస్‌లో గ్లోబల్ స్టార్టప్ నిర్మించవచ్చు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సాక్‌సోహో మొదలు పెట్టాను' అంటుంది ప్రీతిక.తనకు పట్టు ఉన్న డేటా, ఏఐ సబ్జెక్ట్‌లతో కస్టమర్‌ల వ్యక్తిగత అనుభవాలతో కంపెనీని బిల్డ్ చేసింది. యూఎస్‌లో




చదువుకునే రోజుల్లోపార్ట్‌టైమ్ ఉద్యోగిగా ఒక ఇటాలియన్ రెస్టారెంట్‌లో పనిచేసింది. అది కస్టమర్%-%ఫేసింగ్ జాబ్ కావడం వల్ల ఎన్నో విషయాలపై అవగాహన వచ్చింది. ఆ జ్ఞానం 'సాక్‌సోహో'కు ఉపయోగపడింది. డైరెక్ట్%-%టు%-%కన్స్యూమర్ ఫ్యాషన్ బ్రాండ్ 'సాక్‌సోహో' తో ఎంటర్‌ప్రెన్యూర్‌గా విజయకేతనం ఎగరేసింది ప్రీతిక. 'మనపై మనకు ఉన్న నమ్మకమే శక్తి. దానితో ఎన్ని విజయాలైనా సాధించవచ్చు' అంటుంది ప్రీతిక మెహతా. మార్గనిర్దేశం..'ఉన్నత స్థానానికి చేరుకున్న మహిళలకు తమ స్థాయిని కా?డుకోవడానికి రెట్టింపు కష్టపడాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో లక్ష్యసాధనకు సంబంధించి అమ్మాయిలకు మార్గనిర్దేశం చేయడానికి వారికి సమయం దొరకదు' అంటున్న ప్రీతిక ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికి లక్ష్యసాధన విషయంలో అమ్మాయిలకు మార్గనిర్దేశం చేయడానికి ఎన్నో సమావేశాల్లోపాల్గొంది. ఎంటర్‌ప్రెన్యూర్‌గానే కాదు మోటివేషనల్ స్పీకర్‌గా కూడా మంచి పేరు తెచ్చుకుంది. 'థింక్. లెర్న్. డిసైడ్ విత్ యువర్ ఓన్ హెడ్ అండ్ హార్ట్' అనేది ఎన్నో సమావేశాలలో ప్రీతిక నుంచి వినిపించే మాట.అమ్మ చెప్పిన మాట..చదువుకునే రోజుల్లో ఎందరో విజేతల కథలు నాకు స్ఫూర్తి ఇచ్చాయి. అదే సమయంలో 'ప్రతి రంగంలో పురుషులతో పోల్చితే మహిళా విజేతలు ఎందుకు తక్కువగా ఉన్నారు?' అని ఆలోచించేదాన్ని. ఈ ఆలోచనలతోనే నా వంతుగా ఏదైనా సాధించాలనే పట్టుదల పెరిగింది. చిన్నప్పుడు స్కూల్ మార్చమని ఇంట్లో గొడవ చేశాను. దీనికి కారణం క్లాసులో 80 మంది స్టూడెంట్స్ ఉండడం. 'ఇంత మంది మధ్య నేను టాపర్‌గా ఎలా ఉండగలను' అన్నాను.'ఇరవైమందిలో ఎలాగైతే టాపర్‌గా నిలిచావో 80 మందిలో కూడా టాపర్‌గా నిలవాలి' అని అమ్మ చెప్పింది. వందమందిలో రాణించగలిగినప్పుడు వెయ్యిమందిలో కూడా రాణించగలం అనే సత్యం బోధపడింది. మనలో సామర్థ్యం ఉన్నప్పుడు సంఖ్య ముఖ్యం కాదు. ఒకవైపు భవిష్యత్ లక్ష్యాలు. మరోవైపు ఇరుగు పొరుగు వారి సూటిపోటి మాటలు. 'ఈ డ్రెస్‌తో బయటికి వెళతావా?' 'అబ్బాయిలా పొడుగ్గా పెరుగుతున్నావేమిటి?'... ఇలాంటి నాన్‌సెన్స్ మైండ్‌సెట్ కామెంట్స్ చిరాకు కలిగించేవి కానీ నా భవిష్యత్ లక్ష్యాలను నీరుగార్చలేకపోయాయి. మన దేశంలోనే కాదు అమెరికాలోనూ వృత్తిజీవితంలో లింగవివక్షతను ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. అయితే అలాంటి వాటికి చిన్నబుచ్చుకోకుండా టాలెంట్‌తోనే సమాధానం చెప్పాను.



# వడదెబ్బ నుండి కాపాడుకునే సూపర్ డ్రింక్స్ ఇవే

వేసవికాలంలో ఎండలు మండుతున్నాయి. గతానికి భిన్నంగా ఈసారి అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతూ జనాలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో అత్యధికంగా 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి అంటే అతిశయోక్తి కాదేమో. మే నెల ఆరంభంలోనే ఇలా ఉంటే ముందు ముందు మరెంత దారుణ పరిస్థితి ఉంటుందో అన్న ఆందోళన నెలకొంది. ఎండల తీవ్రత.. వడదెబ్బ ప్రమాదం.. ఎండల తీవ్రత మాత్రమే కాదు అనేక జిల్లాలలో తీవ్ర వడగాలుల ప్రమాదం కూడా ప్రధానంగా కనిపిస్తుంది. తెలుగు రాష్ట్రాలలో చాలామంది వడదెబ్బ బారినపడి ఆసుపత్రుల పాలవుతున్నారు. పదుల సంఖ్యలో జనాలు మృత్యువాత పడుతున్నారు. వడదెబ్బ తగలకుండా కాపాడుకోవడానికి, ఎండగా ఉన్న సమయాలలో బయటకు వెళ్లకుండా ఉంటే మంచిది. అంతేకాకుండా కొన్ని రకాల పానీయాలు కూడా మనలను వడదెబ్బ నుండి కాపాడతాయి అవేమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. హీట్ స్ట్రోక్ నుండి కాపాడే పానీయాలలో నిమ్మరసం ముఖ్యం.. వడదెబ్బ వల్ల శరీరం త్వరగా డీహైడ్రేట్ అవుతుంది. ఈ సమస్యను నివారించడం కోసం శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడం చాలా ముఖ్యం. విటమిన్ సి గుణాలు పుష్కలంగా ఉండే నిమ్మరసం వడదెబ్బను నివారించడానికి చాలా బాగా పనిచేస్తుంది. ఇది మన శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడమే కాకుండా, హీట్ స్ట్రోక్ నుండి మనల్ని కాపాడుతుంది. ఇవి తాగితే హీట్ స్ట్రోక్ నుండి ఉపశమనం.. ఇక ఎండాకాలంలో వడదెబ్బ నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి కొబ్బరి నీళ్లు కూడా ఒక అద్భుతమైన పానీయం. కొబ్బరి నీళ్లలో ఉండే ఎలక్ట్రోలైట్స్ హీట్ స్ట్రోక్ సమస్యను నివారిస్తాయి. పెరుగుతో చేసే లస్సీ, అలాగే మజ్జిగ మనల్ని హీట్ స్ట్రోక్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. వీటిలో ఉండే పోషకాలు మనకు ఎంతో బాగా ఉపయోగపడతాయి. ఉల్లి, మామిడి తోనూ హీట్ స్ట్రోక్ నివారణ.. వడదెబ్బ సమస్యను నివారించడంలో ఉల్లిపాయ చాలా మేలు చేస్తుంది. ఉల్లి రసంలో కాస్త తేనె కలుపుకొని తాగితే వడదెబ్బ నుండి ఉపశమనం కలుగుతుంది. ఇక పచ్చి మామిడికాయ తో తయారు చేసిన జ్యూస్ తాగడం వల్ల శరీరానికి శక్తి మరియు ఎలక్ట్రోలైట్స్ అందుతాయి. హీట్ స్ట్రోక్ సమస్యతో బాధపడేవారు పచ్చి మామిడికాయ తో తయారు చేసిన జ్యూస్ ను తాగడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

## రైజింగ్ స్టార్: 16 ఏళ్లకే రూ.100 కోట్ల ఏఐ స్టార్టప్



పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్టు టెక్ పరిశ్రమలోకి తన ఘనతను చాటుకుందో 16 ఏళ్ల బాలిక. డెల్వ్.ఏఐ స్టార్టప్‌తో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. రూ.100 కోట్ల విలువతో సక్సెస్ రూల్స్‌ను తిరగరాసింది ఈ యువ పారిశ్రామిక వేత్త. ఈ సంస్థ పరిశోధన కోసం డేటా వెలికితీతకు సంబందించిన సేవలను అందిస్తుంది. ఇప్పుడు తన సంస్థలో పది మందికి ఉపాధి కల్పిస్తోంది. ప్రాంజలి అవస్థి 2022లోని ప్రారంభించింది. ఈ స్టార్టప్ ఇప్పటికే రూ.100 కోట్ల (12 మిలియన్ల డాలర్లు) విలువను కలిగి ఉంది. డెల్వ్.ఏఐ లింక్డ్ఇన్ ప్రొఫైల్ ఇప్పటికే 10 మంది ప్రత్యేక నిపుణుల బృందాన్ని కలిగి ఉండటం విశేషం. పాఠశాలల్లో కంప్యూటర్ సైన్స్ విద్యను ప్రోత్సహించడం ద్వారా ఆమె తండ్రి అవస్థి ఉన్నతికి పునాది వేశారు. ఈ ప్రోత్సాహంతోనే ఆమెను కేవలం ఏడు సంవత్సరాల వయస్సులో కోడింగ్ ప్రారంభించింది. ఆమెకు 11 ఏళు ్లన్నపుడు కుటుంబం భారతదేశం నుంచి ఫ్లోరిడాకు మారింది. 13 ఏళ్ల వయసులో ఫ్లోరిడా ఇంటర్నేషనల్ యూనివర్శిటీకి చెందిన రీసెర్చ్ ల్యాబ్స్‌లో ఆమె ఇంటర్న్‌షిప్ ద్వారా వ్యాపార ప్రపంచంలోకి ఆమె ప్రవేశించింది. ఇంటర్న్‌షిప్ సమయంలో, కోవిడ్ మహమ్మారి కారణంగా వర్చువల్ హైస్కూల్‌లో చదువుతున్నప్పుడు ప్రాంజలి మెషిన్ లెర్నింగ్ ప్రాజెక్ట్‌లలోకి ప్రవేశించింది. ఓపెన్ బీటా విడుద లైన క్రమంలోనే ఈ వెంచర్ కూడా మొదలైంది. హైస్కూల్ విద్యార్థిని లూసీ గువో, బ్యాకెండ్ క్యాపిటల్‌కు చెందిన డేవ్ ఫాంటెనోట్ నాయకత్వంలో మియామిలో స్టార్టప్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌లోకి అడుగుపెట్టింది. తరువాత ఆన్ డెక్, విలేజ్ గ్లోబల్ నుంచి పెట్టుబడులను పొందడంలో యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ అవస్థికి సహాయపడింది. ఆ తర్వాత ఆమె వ్యాపార ప్రయాణం ప్రారంభమైంది. ప్రాంజలి అవస్తి తన కంపెనీని జనవరి 2022లో స్థాపించింది. దాదాపు రూ3.7 కోట్లతో ప్రారంభ నిధులను సేకరించింది. కేవలం ఒక ఏడాదిలోనే రూ100 కోట్లకు చేరింది.

## బరువు తగ్గాలని రైస్‌కి దూరంగా ఉంటున్నారా? ఫిట్‌నెస్ కోచ్ ఏమంటున్నారంటే..

బరువు తగ్గేందుకు రకరకాల డైట్‌లు ఫాలో అవుతాం. ముఖ్యంగా రైస్‌ని దూరంగా ఉంచుతారు. ఎక్కువగా పండ్లు, చిరుధాన్యాల మీద ఆధారపడుతుంటారు. ఒక్కోసారి నచ్చిన కూర ఉన్న కూడా బరువు విషయం గుర్తించి భారంగా దూరం పెట్టేస్తాం రైస్‌ని. ఇంతకి రైస్ వల్లే బరువు పెరిగిపోతామా? దీనిపై ఫిట్‌నెస్ కోచ్‌లు ఏమంటున్నారంటే.. చాలామంది బరువు విషయంలో చాలా అపోహలు ఉన్నాయి. అ?న్నంతో బరువు ముడిపడి ఉందని నమ్ముతుంటారు. అందువల్ల అన్నం తినడం తగ్గించేస్తుంటారు. ముఖ్యంగా బరువు తగ్గే యత్నంలో అన్నంకి దూరంగా ఉంటారు. అయితే ఇది ఎంతమాత్ర నిజం కాదని తేల్చి చెబుతున్నారు ఫిట్‌నెస్ కోచ్ సిమ్రాన్. బరువు తగ్గడంలో రైస్‌ని హాయిగా తింటూనే ఎలా నియంత్రించవచ్చో వివరించారు. ఎలాంటి చింత లేకుండా హాయిగా రైస్‌ని ఆస్వాదిస్తూ తినొచ్చని చెబుతున్నారు. అందుకోసం చేయాల్సింది ఏంటో వెల్లడించారు. భోజనం తినడానికి కనీసం 10 నుంచి 12 నిమిషాల ముందు ఒక గ్లాస్ నీటిని హాయిగా తీసుకోండి. తర్వాత మంచి సలాడ్ కొద్దిగా తీసుకోండి. ఆ తర్వాత నచ్చిన భోజనం హాయిగా తినండి. ప్రతి ముద్దను ఆస్వాదిస్తూ తినండి. అలాగే పెరుగు అన్నం కూడా స్కిప్ చెయ్యొద్దు మంచిగా లాగించేయండని చెబుతున్నారు ఫిట్‌నెస్ కోచ్ సిమ్రాన్. అంతేగాదు అన్నం తినడం వల్ల మధుమేహం రాదని, కేవలం అతిగా తినటం వల్ల వస్తుందని చెప్పారు.

# మార్కెట్

## ఎన్ఎస్ఈ విలువ రూ.4.7 లక్షల కోట్లు

### గత ఏడాది 201 శాతం వృద్ధి

ముంబై, ఫిబ్రవరి 18: నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) విలువ రూ.4.7 లక్షల కోట్లకు చేరిందని ఓ తాజా నివేదిక పేర్కొన్నది. దేశంలోని అతిపెద్ద ఈక్విటీ మార్కెట్ వేదికల్లో ఒకటైన ఎన్ఎస్ఈ.. త్వరలో ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో భారతీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన, నమోదుకాని 500 భారీ సంస్థలతో బుర్గండి ప్రైవేట్ హురున్ ఇండియా 2024కుగాను ఓ జాబితాను తీసుకొచ్చింది. ఇందులో గత ఏడాది ఎన్ఎస్ఈ విలువ ఏకంగా 201 శాతం పుంజుకున్నట్టు తేలింది. ఇక దేశంలో అత్యంత విలువైన కంపెనీల్లో ఎన్ఎస్ఈ 10వ స్థానంలో ఉన్నది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఎన్ఎస్ఈ స్థూల ఆదాయం 28 శాతం పుంజుకొని రూ.16,352 కోట్లుగా నమోదైంది. పన్ను అనంతర లాభం 51 శాతం ఎగిసి రూ.8,306 కోట్లుగా ఉన్నది. కాగా, ఇటీవలే లిస్టింగ్ ప్రక్రియను మొదలుపెట్టిన ఎన్ఎస్ఈ.. మార్కెట్ రెగ్యులేటర్ సెబీకి దరఖాస్తు చేసుకున్నది. పబ్లిక్ ఇష్యూలో 10 శాతం వాటాలను విక్రయించే వీలున్నట్టు అంచనా. రిలయన్స్ టాప్.. రూ.17.5 లక్షల కోట్ల విలువతో ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) హురున్ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నది. రూ.16.1 లక్షల కోట్లతో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) రెండో స్థానంలో ఉండగా, 30 శాతం వృద్ధిని సాధించినట్టు హురున్ పేర్కొన్నది. గ్రూప్‌లవారీగా చూస్తే.. టాటా గ్రూప్ విలువ 37 శాతం వృద్ధితో రూ.32.27 లక్షల కోట్లుగా ఉన్నది. రిలయన్స్ గ్రూప్ రూ.19.71 లక్షల కోట్లుగా ఉంటే.. గౌతమ్ అదానీ గ్రూప్ విలువ రూ.13.40 లక్షల కోట్లుగా తేలింది. ఇక ఈసారి జాబితాలో చోటు దక్కించుకున్న 500 కంపెనీల్లో ప్రతీదాని విలువ బిలియన్ డాలర్లపైనే. ఈ మొత్తం కంపెనీల వాల్యూ కూడా 3.8 ట్రిలియన్ డాలర్లను తాకింది. రెవిన్యూ ట్రిలియన్ డాలర్లుగా ఉంటే.. లాభం రూ.8 లక్షల కోట్లుగా ఉన్నది. పన్నులు రూ.2.2 లక్షల కోట్లుగా ఉండగా.. ఉద్యోగులు 85 లక్షల మంది ఉన్నారు.

## భారత్‌లోకి టెస్లా ఎంట్రీ..!




అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రికల్ వాహనాల తయారీ కంపెనీ టెస్లా భారత్ మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు వేగంగా అడుగులు వేస్తున్నది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, టెస్లా సీఈవో ఎలాన్ మధ్య ఇటీవల సమావేశమైన విషయం తెలిసిందే. ఈ భేటీ తర్వాత కంపెనీ కీలకమైన చర్యలు తీసుకుందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ప్రధానితో భేటీ తర్వాతి రోజే టెస్లా భారత్‌లో ఉద్యోగులను నియమించుకునే ప్రక్రియను ప్రారంభించినట్లు పలు నివేదికలు తెలిపాయి. టెస్లా కంపెనీ భారత్‌లోని పలు నగరాల్లో షోరూమ్‌లను తెరిచేందుకు ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం. ఓ నివేదిక ప్రకారం భారత్‌లో తొలి రెండు షోరూమ్‌లను దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబయి నగరాలను ఎంపిక చేసినట్లు నివేదిక పేర్కొంది. గతేడాది కాలం నుంచి టెస్లా భారత్‌లో షోరూం కోసం స్థలాలను పరిశీలించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆటో మార్కెట్‌లో ప్రవేశించేందుకు తాజాగా ప్రయత్నాలను మరోసారి ముమ్మరం చేసింది. వాస్తవానికి గతంలో దిగుమతి సుంకాల నేపథ్యంలో భారత్‌లో ఎంట్రీ ప్రణాళికలను వాయిదా వేసుకున్న విషయం తెలిసిందే. టెస్లా తొలి షోరూమ్‌ను ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉన్న ఏరోసిటీ ప్రాంతంలో ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు నివేదిక పేర్కొంది. ప్రపంచ కంపెనీల హోటల్స్, రిటైల్ షాప్స్, కార్యాలయాలకు దగ్గరగా ఉన్నందున.. టెస్లా ఏరోసిటీనే ఎంచుకున్నట్లు తెలుస్తుంది. ఇక ముంబయిలో టెస్లా తన షోరూమ్‌ను బంద్రా కుర్లా కాంప్లెక్స్ (%బీకేసీ%)కు, ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోనే ఉండనున్నది. ఇక ఢిల్లీ, ముంబయి షోరూమ్స్ దాదాపు 5వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండనున్నాయి. షోరూమ్‌ల ప్రారంభ తేదీలు ఖరారు కాలేదని తెలుస్తున్నది. టెస్లా ప్రారంభంలోనే దిగుమతి చేసుకున్న ఎలక్ట్రిక్ కార్లను మాత్రమే విక్రయిస్తుంది. ఆ తర్వాత స్థానికంగా అసెంబ్లీ పాయింట్ లేదంటే.. ప్లాన్‌ను నెలకొల్పే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తున్నది. భారత్‌లో ఎంట్రీ ఇస్తున్న సమయంలో టెస్లా కంపెనీ మోడల్-3, మోడల్-ఎస్, మోడల్-వై వంటి ఫ్లాగ్‌షిప్ మోడల్స్‌ను విక్రయించే అవకాశాలున్నాయి. ఇదిలా ఉండగా.. టెస్లా ఇటీవల భారత్‌లో ఉద్యోగుల నియామకం కోసం ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. సోషల్ నెట్‌వర్కింగ్ సైట్ లింక్డ్ఇన్‌లో 13 ప్లేసెస్ కోసం కంపెనీ దరఖాస్తులను ఆహ్వానించింది. ఇందులో కస్టమర్ సర్వీస్, బ్యాక్-ఎండ్ ఆపరేషన్స్, తదితర రోల్స్‌కు సంబంధించి నియామకాలు చేపట్టనున్నది. కస్టమర్ సపోర్ట్ స్పెషలిస్ట్, ఆర్డర్ ఆపరేషన్స్ స్పెషలిస్ట్, బిజినెస్ ఆపరేషన్స్ అనలిస్ట్, సర్వీస్ మేనేజర్, ఇన్‌సైడ్ సేల్స్ అడ్వైజర్, స్టోర్ మేనేజర్, డెలివరీ ఆపరేషన్స్ స్పెషలిస్ట్, పార్ట్స్ అడ్వైజర్, సర్వీస్ అడ్వైజర్, కస్టమర్ సపోర్ట్ సూపర్‌వైజర్, సర్వీస్ టెక్నీషియన్ తదితర పోస్టుల కోసం దరఖాస్తులు ఆహ్వానించింది.

## 400 లక్షల కోట్ల దిగువకు..

### క్షీణించిన బీఎస్ఈ సంస్థల విలువ

ముంబై, ఫిబ్రవరి 18: బీఎస్ఈలో లిస్టైన సంస్థల విలువ రూ.400 లక్షల కోట్ల దిగువకు పడిపోయింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు తరలించుకుపోతుండటం, కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలతో మదుపరుల్లో సెంటిమెంట్ నీరుగారింది. దీంతో అమ్మకాలకు మొగ్గుచూపడంతో మంగళవారం రూ.2,01,032.5 కోట్లు కరిగిపోయి రూ.3,89,31,067.30 కోట్ల(4.58 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది. గతేడాది ఏప్రిల్‌లో తొలిసారిగా రూ.400 లక్షల కోట్ల మార్క్‌ను అధిగమించిన బీఎస్ఈలో లిస్టైన సంస్థల విలువ 10 నెలల్లో ఈ మైలురాయిని కోల్పోవడం విశేషం. గతేడాది సెప్టెంబర్ 27న చారిత్రక గరిష్ఠ స్థాయి 85,978.25 పాయింట్లను తాకిన బీఎస్ఈ సెన్సెక్స్ ప్రస్తుతం 10,010.86 పాయింట్లు లేదా 11.64 శాతం వాటాను కోల్పోయింది. సూచీలదీ అదేదారి స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఎఫ్ఐఐల పెట్టుబడులు ఉపసంహరణ, కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలతో మంగళవారం సూచీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ఇంట్రాడేలో 500 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 29.47 పాయింట్లు నష్టపోయి 75,967.39 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ కూడా 14.20 పాయింట్లు కోల్పోయి 22,945.30 వద్ద స్థిరపడింది. మార్కెట్లో ఇండస్ఇండ్ బ్యాంక్, మహీంద్రాఅండ్ మహీంద్రా, హెచ్‌యూఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్, ఐటీసీ, టాటా మోటర్స్, సన్‌ఫార్మా షేర్లు నష్టపోగా..ఎన్‌టీపీసీ, టెక్ మహీంద్రా, జొమాటో, పవర్‌గ్రిడ్, కొటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ షేర్లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే ఇండస్ట్రియల్స్ 1.51 శాతం నష్టపోగా, కన్స్యూమర్ డ్యూరబుల్ 1.19 శాతం, టెలికం 1.06 శాతం, క్యాపిటల్ గూడ్స్, వాహన రంగ షేర్లు నష్టపోయాయి. కానీ, యుటిలిటీ, ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, ఎనర్జీ సూచీలకు మదుపరుల నుంచి మద్దతు లభించింది.

# ఆంధ్రప్రదేశ్

## చేనేత కళను పరిరక్షిద్దాం.. చేనేత వస్త్రాలను ధరిద్దాం.

ఏలూరు, ఆగష్టు, 7 : జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో భాగమైన చేనేత కళను పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించాలన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి, చేనేత రంగాన్ని బలోపేతం చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. చేనేత కార్మికులకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తున్నదన్నారు. నేతన్న సేవలో పథకంలో అర్హులైన ప్రతీ చేనేత కార్మికులకు 25 వేల రూపాయలు చొప్పున ఆర్ధిక సహాయం అందిస్తున్నాయని, అంతేకాక చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌కు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తోందన్నారు. చేనేత సహకార సంఘాలకు ప్రత్యేక మౌలిక సదుపాయాలు అందిస్తున్నామన్నారు. చేనేత వస్త్రాలను ధరించడం ద్వారా చేనేత కార్మికులను ప్రోత్సహిస్తూ భారతీయ సంస్కృతి లో భాగమైన చేనేత కళను సంరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్ ను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. శ్రీదేవి, జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి కె. అప్పారావు, అభివృద్ధి అధికారి బి. హనుమంతరావు, మేనేజర్ తుమ్మల సుబ్బారావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి విశ్వమోహన్ రెడ్డి,బిసి కార్పొరేషన్ ఈడి పుష్పలత, గృహ నిర్మాణ శాఖ పిడి సత్యనారాయణ, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య, చేనేత సంఘాల ప్రతినిధులు గుంటూరు సత్యవతి, మారకా శివయ్య, పోలిన వీరాస్వామి, దొడ్డిపట్ల కోటిలింగం,, నరుని లక్ష్మారావు, దివి లక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు.

## పొన్నమండ లక్ష్మణస్వామి కృషి మరువలేనిది

ఏలూరు, ఆగష్టు, 7 : అగ్నికులక్షత్రియ సామాజిక వర్గం అభివృద్ధికి పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ విశేష కృషి చేశారని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ తన సామాజిక వర్గంతో పాటు పేదల అభ్యున్నతికి విశేష కృషి చేసిన సమాజ సంస్కర్త అని కొనియాడారు. 1890లో కాకినాడ సమీపంలోని కోరంగి గ్రామంలో అగ్నికుల క్షత్రియుల ప్రప్రథమ రాష్ట్రస్థాయి మహాసభను నిర్వహించి, ఆ సామాజిక వర్గీయులను ఒకతాటిపైకి తీసుకొచ్చారన్నారు. ఆయుర్వేద వైద్య రంగంలోనూ పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ విశేష సేవలు అందించారన్నారు. 120 రకాల ఔషధాలను తయారు చేసి దేశ విదేశాలకు పంపిణీ చేసిన మహనీయుడని కొనియాడారు. అగ్నికుల క్షత్రియ సమాజానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కలెక్టర్ వెట్రిసెల్వి చెప్పారు, కార్యక్రమంలో కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. శ్రీదేవి, ఇంచార్జ్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి విశ్వమోహన్ రెడ్డి, ,బిసి కార్పొరేషన్ ఈడి పుష్పలత, గృహ నిర్మాణ శాఖ పిడి సత్యనారాయణ, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య, ప్రభృతులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ 2025లో రిజర్వేషన్లపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

**మెరిట్, రిజర్వేషన్ నిబంధనల ప్రకారమే ఎంపికలు**

**అభ్యర్థుల హారిజాంటల్ రిజర్వేషన్‌ను తప్పుగా అర్థం చేసుకోవద్దు**

**- రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా**

అమరావతి, ఆగస్టు 7 : మెగా డీఎస్సీ?2025 నియామకాలకు సంబంధించి సోషల్ మీడియాలో కొందరు అభ్యర్థులు తమకు రావాల్సిన ఉద్యోగాలు ఖలిఃఆ (ఖవతీబనీనిబ లితిబిష్ట్ర ఃవనిఇష్ట్రఎజీతీని ఆతిబజీఎతిశ్రీతిబితివబ) అభ్యర్థులకు కేటాయించడం వల్ల తమకు అన్యాయం జరిగిందంటూ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీమతి తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ?2025లో మెరిట్, రోస్టర్ విధానం, వర్తించే రిజర్వేషన్ నిబంధనలు, ముఖ్యంగా హారిజాంటల్ రిజర్వేషన్‌ను నిర్దేశించిన ఉ.నా.ఓబ.ఔనీ.77 ప్రకారం మాత్రమే ఎంపికలు జరిగాయని తెలిపారు. ఖలిఃఆ అభ్యర్థులకు కల్పించిన హారిజాంటల్ రిజర్వేషన్‌ను సోషల్ మీడియాలో తప్పుగా అర్థం చేసుకుని, ఎంపిక ప్రక్రియపై అపోహలు సృష్టించడం సరికాదని ఆమె పేర్కొన్నారు.శుక్రవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాంఖ) వైస్ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి భారణి తో కలసి ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ మెగా డీఎస్సీ?2025 ద్వారా అర్హత, మెరిట్, రిజర్వేషన్ నిబంధనలు మరియు రోస్టర్ విధానాన్ని సమన్వయం చేస్తూ చట్టబద్ధంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నియామకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలను వాస్తవాల ఆధారంగా పరిశీలించాలని, మెగా డీఎస్సీ?2025 ఎంపిక ప్రక్రియపై అభ్యర్థులు, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. హారిజాంటల్ రిజర్వేషన్‌పై స్పష్టత.. మెగా డీఎస్సీ?2025లో హారిజాంటల్ రిజర్వేషన్ విధానాన్ని ఉ.నా.ఓబ.ఔనీ.77, తేదీ. 02.08.2023 ప్రకారం అమలు చేశామన్నారు. గతంలో ఉన్నట్లుగా మహిళలు, ఖలిఃఆ, మాజీ సైనికులు, మెరిటోరియస్ స్పోర్ట్సు పెర్సన్కు ప్రత్యేకంగా స్థిర రోస్టర్ పాయింట్లు కేటాయించే విధానాన్ని కాకుండా, అర్హత కలిగిన హారిజాంటల్ రిజర్వేషన్ అభ్యర్థులను వారి సంబంధిత వర్టికల్/కమ్యూనిటీ రోస్టర్‌లోనే సర్దుబాటు చేసే విధానాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. అందువల్ల ఖలిఃఆ అభ్యర్థి ఎంపిక అంటే సాధారణ మెరిట్‌ను పక్కన పెట్టి మరొక అభ్యర్థిని అన్యాయంగా తొలగించడం కాదని, చట్టబద్ధంగా కల్పించిన హారిజాంటల్ రిజర్వేషన్‌ను అమలు చేయడం అని కమిషనర్ స్పష్టం చేశారు. స్పోర్ట్స్ మెగా డీఎస్సీ 2025పై సోషల్ మీడియాలో జరుగుచున్న ప్రచారం అవాస్తవం.. స్పోర్ట్స్ మెగా డీఎస్సీ?2025లో కొందరు అభ్యర్థుల క్రీడా ధ్రువపత్రాలపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని శాంఖ వైస్ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి భరణి స్పష్టం చేశారు. అర్హత, క్రీడా మెరిట్, గుర్తింపు పొందిన క్రీడా సంఘాల ధ్రువీకరణ, ప్రభుత్వ నిబంధనల ఆధారంగానే ఎంపికలు జరిగాయని తెలిపారు.పింజారి ఇస్మాయిల్ బాషా, షేక్ అన్వర్ బాషా కేసుల్లో అభ్యర్థులు సమర్పించిన జూడో క్రీడా ధ్రువపత్రాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ స్టేట్ జూడో అసోసియేషన్ కార్యదర్శి జారీ చేసిన ఈనీతీఎ-ఎఎలు, సంబంధిత సంఘం ద్వారా పొందిన జన్యూన్‌నెస్ ధ్రువీకరణ, అభ్యర్థుల డిక్లరేషన్లు, గెజిటెడ్ అధికారులచే ధ్రువీకరించిన పత్రాలను పరిశీలించిన అనంతరమే వారి స్పోర్ట్స్ కోటా ఎంపిక జరిగింది.పింజారి ఇస్మాయిల్ బాషా 2018 నావనితినీతీ ఎనిబివతీ ఆతిబబితీతిఇబి ఏబీటనీ అష్ట్రజీఎజూతినీనిబష్ట్రతిజూలో ద్వితీయ స్థానం, షేక్ అన్వర్ బాషా 2022 నావనితినీతీ ఎనిబివతీ ఆతిబబితీతిఇబి ఏబీటనీ అష్ట్రజీఎజూతినీనిబష్ట్రతిజూలో తృతీయ స్థానం సాధించినట్లు సమర్పించిన ధ్రువపత్రాల ఆధారంగా వారి క్రీడా ప్రాధాన్యతలను నిర్ణయించడం జరిగిందన్నారు.

# జీఐ ట్యాగ్‌తో కుప్పడం పట్టుకు మరింత విశిష్టత

**ఉచిత విద్యుత్తు, రూ.25 వేల ఆర్థిక సాయంతో ఊరటు**

**సీఎం చంద్రబాబుతో ముఖాముఖిలో చేనేత కుటుంబాలు**



చీరాల, ఆగస్టు 7 : వన్ డిస్ట్రిక్ట్?వన్ ప్రొడక్ట్ ద్వారా కుప్పడం పట్టు చీరలకు మరింత విశిష్టమైన గుర్తింపు లభించిందని, జీఐ ట్యాగ్‌తో అమ్మకాలు 30 శాతం మేర పెరిగాయని చేనేత కుటుంబాలు సీఎం చంద్రబాబుతో అన్నారు. గత ఏడాది చీరాలలో తయారైన కుప్పడం పట్టు తోపాటు అత్యుత్తమ వృత్తి నైపుణ్యానికి కేంద్ర ప్రభుత్వ అవార్డు దక్కడం గర్వకారణమన్నారు. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతన్న సేవలో పథకాన్ని చీరాల నియోజకవర్గం కొత్తపేటలో ప్రారంభించారు. కొత్తపేట గ్రామంలోని ఓ చేనేత మగ్గం యూనిట్ ను ముఖ్యమంత్రి సందర్శించారు. చేనేత మగ్గం వద్దకు వచ్చిన ముఖ్యమంత్రికి చేనేత యూనిట్ యజమాని బండారు బాలసుబ్రహ్మణ్యం స్వాగతం పలికారు. అనంతరం చేనేత కార్మికులతో సీఎం మాట్లాడారు. కుప్పడం పట్టు చీరల ప్రత్యేకత, సంప్రదాయ నేత వృత్తి నైపుణ్యం, మార్కెట్ పరిస్థితులపై వారితో చర్చించారు. ప్రభుత్వ సాయం మాకు కొండంత అండ : చేనేత కార్మికులుచేనేతల జీవనోపాధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై చేనేత వర్క్‌షాప్‌లోని కార్మికులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. వర్క్‌షాప్ ఏర్పాటుకు దారితీసిన ఆలోచన, యూనిట్ స్థాపన, ఎదురైన సవాళ్లు, వాటిని అధిగమించి తీర్చిదిద్దిన తీరు, యూనిట్ ను సమర్ధంగా నడిపిస్తున్న అంశాన్ని వారు సీఎంకు వివరించారు. ముందుగా కంచి బోర్డర్ చీరల తయారీ దారు బత్తా ధనుంజయరావుతో ముఖ్యమంత్రి మాట్లాడారు. కుటుంబ పరిస్థితులు, చేనేత వృత్తి, ఉత్పత్తి వ్యయం, ఆదాయం, మార్కెటింగ్, విక్రయాల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఎంతో ఉపయోగపడుతోందని, రూ.25 వేల ఆర్థిక సాయం తమకు ప్రోత్సాహంగా ఉంటుందని వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి బండారు బాలసుబ్రహ్మణ్యంతో కలిసి వర్క్‌షాప్ లోని తొలి అంతస్తును పరిశీలించారు. భవనాన్ని విస్తరించి మరిన్ని మగ్గాలు ఏర్పాటు చేసి మరింత మంది చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలన్న ప్రణాళికలను ఆయన సీఎంకు వివరించారు. కోవిడ్ కారణంగా నిలిచిపోయిన విస్తరణ పనులను తిరిగి ప్రారంభించ నున్నట్లు తెలిపారు. అనంతరం వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న ఇతర చేనేత కార్మికులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. బొడ్డు అరుణ అనే మహిళ మగ్గం పై చీర నేస్తున్న తీరును సీఎం ఆసక్తిగా పరిశీలించారు. ప్రభుత్వం అందించిన రూ.25 వేల ఆర్థిక సాయం తమ బ్యాంకు ఖాతాల్లో జమ అయినట్లు మొబైల్ ఫోన్లలో వచ్చిన సంక్షిప్త సందేశాన్ని కార్మికులు ముఖ్యమంత్రికి చూపించారు. ప్రభుత్వ సహకారంతో తమ జీవనోపాధికి భరోసా లభించిందని చేనేతలు సంతోషం వ్యక్తం చేశారు.

## రూ. 61 కోట్లతో ప్రభుత్వాసుపత్రులకు వైద్య పరికరాల కొనుగోలు

**రోగ నిర్ధారణ సామర్థ్యం పెంపు,**

**తల్లి, నవజాత శిశువుల ఆరోగ్య రక్షణ, ఎమెర్జెన్సీ సేవల పటిష్టత లక్ష్యం**

**20 కేటగిరీల్లో 582 పరికరాల కొనుగోలుకు ఆమోదం**

**కొనుగోలుకు బియఫ్‌సి ఆమోదం**

ంఅమరావతి, ఆగస్టు 7 : ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవలను మెరుగుపర్చే ప్రక్రియలో భాగంగా వైద్యారోగ్య శాఖ రూ.61 కోట్ల వ్యయంతో వివిధ వైద్య పరికరాలను కొనుగోలు చేసేందుకు నిర్ణయించింది. వ్యాధి నిర్ధారణ సామర్థ్యాన్ని పెంచేందుకు, తల్లి మరియు నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణకు, ఎమెర్జెన్సీ మరియు క్రిటికల్ కేర్ సేవలను మరింత పటిష్టం చేసేందుకు 20 రకాలకు చెందిన 582 వైద్య పరికరాలను గతంలో పిలిచిన టెండర్ల ద్వారా కొనుగోలు చేసేందుకు మంత్రిత్వ శాఖకు చెందిన బిడ్ ఫైనలైజేషన్ కమిటీ(బిఎఫ్‌సి) శుక్రవారంనాడు ఆమోదం తెలిపింది. సమకూరనున్న పరికరాల వివరాలు బిఎఫ్‌సి ఆమోదం మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఈ) ఆసుపత్రుల్లో రూ.27 కోట్ల వ్యయంతో కీలకమైన 235 ఐసియూ వెంటిలేటర్లు సమకూరనున్నాయి. నవజాత శిశువుల ఆరోగ్య భద్రత కోసం డిఎంఈ ఆసుపత్రులకు రూ.11.50 కోట్ల వ్యయంతో 38 నియోనేటల్ వెంటిలేటర్లు లభించనున్నాయి. క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించే ప్రయత్నంలో భాగంగా క్షయ వ్యాధి పరీక్షల కోసం రూ. 22 కోట్ల వ్యయంతో ఏఐ ఆధారంగా పనిచేసే 100 పోర్టబుల్ హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే మెషీన్లను కొనుగోలు చేయనున్నారు. రూ. 70 లక్షల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరెటరీల కోసం 26 ఆటోమెటిక్ హెమటాలజీ ఎనలైజర్లు, క్రిటికల్ కేర్ బ్లాకుల కోసం రూ. 1కోటి వ్యయంతో వివిధ పరికరాలు, రూ. 30 లక్షల వ్యయంతో ఐ బ్యాంకుల కోసం వివిధ పరికరాలు, ఔషధ నాణ్యత పరీక్షల కోసం రూ. 70 లక్షల వ్యయంతో స్పెక్ట్రో మీటర్లు మరియు సెమీ మైక్రో ఎనలిటికల్ వెయింగ్ పరికరాలను కొనుగోలు చేసేందుకు బిఎఫ్‌సి ఆమోదించింది. వైద్యారోగ్య శాఖ కార్యదర్శి శ్రీ జి. వీరపాండియన్ అధ్యక్షతన పలువురు ఉన్నతాధికారులతో కూడిన బిఎఫ్‌సి ఈమేరకు వైద్య పరికరాల కొనుగోలును ఆమోదించింది

## అధికార్లు సమన్వయంతో పనిచేసి విజయవంతం చెయ్యాలి

**ఎక్కడ ఏఒక్క చిన్న పొరపాటుకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తిచెయ్యాలి.**

**గత అనుభవాలను బేరీజు వేసుకుని పనులు వేగవంతం చెయ్యాలి**

**అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**

ఏలూరు, ఆగస్టు 07: రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచెయ్యాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం కలిదిండి గ్రామంలో శుక్రవారం ఈ నెల 10వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముందస్తు ఏర్పాట్లను ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండు హెలిప్యాడ్ కొరకు, అగ్రికల్చర్ మార్కెటు కమిటీ కార్యాలయం ప్రక్కన ఖాళీస్థలంలో ప్రజావేదిక, అగ్రికల్చర్ మార్కెటు కమిటీ కార్యాలయం క్యాడరు మీటింగు, తహశీల్దారు కార్యాలయం, తదితర ప్రాంతాలను జిల్లా కలెక్టరు పరిశీలించారు. తనంతరం యంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లుపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు ముఖ్యమంత్రి భద్రతా అధికారులు, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 10వ తేదీ కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా రాజముద్రతో రూపొంచిన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి రాక సందర్భంగా, శాఖలు వారీగా కేటాయించిన పనులు వేగవంతం చెయ్యాలని ఆదేశించారు. ఎక్కడ ఏ ఒక్కచిన్నపొరపాటుకు తావులేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచెయ్యాలని అన్నారు. గత అనుభవాలను బేరీజు వేసుకుని ఏర్పాట్లును పూర్తి చేస్తూ, సాయంత్రానికి పూర్తిస్థాయిలో ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అన్నారు. పర్యటన అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేసి, పర్యటన పూర్తయ్యేవరకు అధికారులకు కేటాయించిన విధులు అప్రమత్తంగా నిర్వహించాలని ఆదేశించారు. హెలిప్యాడ్, ప్రజావేదిక, క్యాడరు సమావేశం, పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీపై ప్రత్యేక దృష్టిసారించాలని అన్నారు. బాగా మాట్లాడే రైతులను ఎంపిక చేసి, వారికి కూడా ఐడిపాసులు జారీ చెయ్యాలని ఆదేశించారు. వివిధ శాఖలు అధికారులు తమకు కేటాయించిన పనులు పూర్తిచేసి, ఫిట్ నెస్ సర్టిఫికెటు ఇవ్వాలని అన్నారు. ఎక్కడ ఎటువంటి లోటు లేకుండా చల్లటి రక్షిత మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, అందరికి అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. అన్ని మందులతో వైద్యులు, సిబ్బందితో వైద్యశిబిరాలు ఏర్పాటుచెయ్యాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చెయ్యాలని అన్నారు.ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కలిదిండి మండలం పర్యటన విజయవంతం చెయ్యుటకు జిల్లా యంత్రాంగానికి మా తరపున సహకారం అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన విజయవంతం చెయ్యుటకు నియోజకవర్గం ప్రజలు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రజాదర్బార్లో 22ఏ నిషేధిత జాబితా నుంచి విముక్తి కలిగించిన భూములకు, రాజముద్రతో కూడిన కొత్తపట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు పంపిణీ చేస్తారన్నారు. రైతులతో ముఖ్యమంత్రి మమేకం అవుతారని, రైతులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. పర్యటనలో ఏ విధమైన అవాంతరాలు, సమస్యలు రాకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లును పూర్తిచేస్తున్నామని అన్నారు. కైకలూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చెయ్యుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. హెలిప్యాడ్, ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించే ప్రదేశాలను, కాన్వాయ్ మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేసామని అన్నారు. పర్యటనలో ఏటువంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగేందుకు భద్రతా ప్రణాళికలు పటిష్టంగా అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్, స్పెషల్ పార్టీ పోలీసులతో మొత్తం జల్లెడ పడుతున్నామని అన్నారు. బ్యారీకేడింగు, రోప్ పార్టీ, పార్కింగు ప్లేసులు సిద్ధం చేశామని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు నిరంతరం గట్టినిఘా కొనసాగుతుందని తెలిపారు. విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఫోటోతో కూడిన పాసును ధరించాలని అన్నారు. అనధికార డ్రోన్లు తిరగకుండా గట్టినిఘా పెట్టామని, సీసీ కెమెరాలు పర్యవేక్షణతో పోలీసులు కంట్రోలు రూమ్ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.శ్రీదేవి, సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, విజిలెన్సు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎల్.దేవకీదేవి, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, జిల్లా, డివిజన్, మండల వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞానసదస్సు


ఏలూరు, ఆగస్టు 07 : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యన్.శ్రీలక్ష్మి, శుక్రవారం బుట్టాయిగూడెం మండలం పూసరాజుపల్లి గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి సంక్షేమ రెసిడెన్షియల్ జూనియరు కాలేజీ నందు ఈనెల 09వ తేదీ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయ విజ్ఞానసదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడిజిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి యన్.శ్రీలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను పొందటంలో ఏర్పడే సమస్యలకు న్యాయ సేవాధికార సంస్థలు ఉచితంగా న్యాయ సహాయాన్ని అందిస్తున్నాయని తెలిపారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఏప్రిల్, 2025 సంవాద్ స్కీమ్ ను అమలులోకి తెచ్చారని, అట్టడుగు బలహీన గిరిజన, ఆదివాసి మరియు సంచార తెగలకు న్యాయ ప్రాప్తం, బలోపేతం చేయడం భారత దేశ వ్యాప్తంగా ఉన్న గిరిజన, ఆదివాసి మరియు సంచార వర్గాలలో న్యాయపరమైన అవగాహన మెరుగు పరచడం జరుగుతుందని తెలిపారు. ముందస్తు జోక్యం మరియు చివరి అంచేవరకు న్యాయం అందించడం ఈ పథక లక్ష్యం, అందులో భాగంగా గిరిజన మరియు ఆదివాసి ప్రాంతాలలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలకు చట్టాలు పైన అవగాహన కలిగించడం, గిరిజన వర్గాలను గుర్తించడం ప్రాంతీయ సంస్థలతో సమన్వయం చేసుకుని వారికి చట్టాలుపట్ల చైతన్యం చేయడం న్యాయ సేవాధికార సంస్థలు బాధ్యత అన్నారు. అందులో భాగంగా ఈ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని తెలియచేశారు. విద్యార్థులు చదువుతోపాటు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలుపైన అవగాహన కలిగించు కోవాలని నేటిసమాజంలో మాదకద్రవ్యాలు వినియోగం, మానవ అక్రమరవాణా వంటి దుశ్చర్యలు పెరిగిపోయాయని అన్నారు. వీటిలో ముఖ్యంగా బాలికలు బలవుతున్నారని, కావున అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. తెలియని వారి పట్ల వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచాలని తెలియ జేశారు. అవసరమైన పక్షంలో ఉచిత న్యాయసలహాలకు 15100 టోల్ ఫ్రీనెంబరును సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సాయికుమారి, జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీమతి ఏ.వి.వి.భువనేశ్వరి, ప్యానల్ న్యాయవాదులు వి.ఏసుబాబు, ఎం.రామమోహన రావు, శ్రీమతి జి.లక్ష్మిప్రసన్న, నాన్ టీచింగు సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ చార్ట్ అమలులో నిర్లక్ష్యానికి ఆస్కారం ఇవ్వకూడదు

**వృత్తిపట్ల నిబద్ధత ఉండాలి, క్రమశిక్షణతో పనిచేయాలి**

**నూతన ఆయుష్ వైద్యులకు కమిషనర్ రోణంకి గోపాల్ కృష్ణ హితవు**

విజయవాడ, ఆగస్టు 7 : నూతనంగా విధుల్లో చేరిన ఆయుష్ వైద్యులు ప్రజాసేవనే పరమావధిగా భావించి, వృత్తిపట్ల పూర్తి నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాల్ కృష్ణ సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా సేవలందించడంతో పాటు ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. నేషనల్ ఆయుష్ మిషన్ (ఎన్ఏఎం – ఔంఓ) ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన హోమియో, యునానీ వైద్యులకు విజయవాడ ఆటోనగర్‌లోని ఆయుష్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమం రెండో రోజు ఆయన మాట్లాడారు. నూతన వైద్యులకు విధులు, బాధ్యతలు, జాబ్ చార్ట్‌పై సమగ్ర అవగాహన కల్పించారు. ఆయుష్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లు (ఏహెచ్‌డబ్ల్యూసీ – ంఉఊచిఐ) నిర్వహణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ప్రజారోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయడం ప్రతి వైద్యుడి బాధ్యత అని చెప్పారు. జాబ్ చార్ట్‌లో నిర్దేశించిన విధులను తప్పనిసరిగా పాటిస్తూ, సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సూచించారు.




# ఓటీటీలోకి జన నాయగన్

తమిళనాడు ముఖ్యమంత్రి, కోలీవుడ్ సూపర్ స్టార్ దళపతి విజయ్ నటించిన ఆఖరి చిత్రం 'జన నాయగన్' (తెలుగులో 'జన నాయకుడు'). రాజకీయాల్లోకి పూర్తిస్థాయిలో అడుగుపెట్టడానికి ముందు విజయ్ నటించిన సినిమా కావడంతో, మొదటి నుంచి ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. వాస్తవానికి ఈ ఏడాది సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ వివాదాలు, తదితర కారణాల వల్ల పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు అన్ని అడ్డంకులను దాటుకుని జూలై 23న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో థియేటర్లలో విడుదలైంది. మొదటి షో నుంచే మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకున్నప్పటికీ, విజయ్ క్రేజ్ కారణంగా ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద చెప్పుకోదగిన కలెక్షన్స్ రాబట్టింది. ఇప్పుడీ సినిమా ఓటీటీ ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయింది. 'జన నాయగన్' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'జీ5' ఫ్యాన్సీ రేటుకు దక్కించుకుంది. లేటెస్ట్ రిపోర్ట్స్ మేరకు, ఈ సినిమా ఆగస్టు 21వ తేదీ నుంచి జీ5 లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. ఒరిజినల్ తమిళ వెర్షన్‌తో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి ఈ చిత్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. త్వరలోనే దీనిపై ఓటీటీ సంస్థ నుంచి అధికారిక ప్రకటన రానుంది. మాస్ చిత్రాల దర్శకుడు హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్ డ్రామాను కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె. నారాయణ దాదాపు రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, మమితా బైజు ఒక ముఖ్యమైన పాత్రలో ఆకట్టుకుంది. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ పవర్‌ఫుల్ విలన్‌గా మెప్పించారు. వీరితో పాటు ప్రకాష్ రాజ్, ప్రియమణి, గౌతమ్ వాసుదేవ్ మీనన్, నాజర్, నరైన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందించారు.




## 'కొరియన్ కనకరాజు'కు అదిరిపోయే ఆరంభం

వరుణ్ తేజ్ హీరోగా నటించిన హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద శుభారంభం చేసింది. వినూత్నమైన ప్రచారంతో విడుదలకు ముందే మంచి హైప్ సంపాదించుకున్న ఈ చిత్రం, ఇప్పుడు బలమైన అడ్వాన్స్ బుకింగ్స్, ప్రీమియర్ షోల నుంచి వచ్చిన మంచి టాక్‌తో మంచి వసూళ్ల దిశగా దూసుకెళతోంది. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ కెరీర్‌కు ఈ సినిమా విజయం అత్యంత కీలకంగా మారింది. సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న ఆసక్తికి అడ్వాన్స్ బుకింగ్స్ అద్దం పట్టాయి. ముఖ్యంగా చివరి 24 గంటల్లో టికెట్ల అమ్మకాలు భారీగా పెరిగాయి. ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో మాత్రమే సుమారు 33 వేలకు పైగా టికెట్లు అమ్ముడవడం విశేషం. దీనికి తోడు విడుదలకు ముందు రోజు హైదరాబాద్ సహా పలు నగరాల్లో ఏర్పాటు చేసిన పెయిడ్ ప్రీమియర్ షోలకు అద్భుతమైన స్పందన లభించింది. చాలా షోలు హౌస్‌ఫుల్ కాగా, సినిమా చూసిన ప్రేక్షకులు సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపిస్తున్నారు. ముఖ్యంగా వరుణ్ తేజ్ కామెడీ టైమింగ్, ఆయన నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. సినిమాలోని కొన్ని కామెడీ సన్నివేశాలు థియేటర్లలో కడుపుబ్బా నవ్విస్తున్నాయని, హారర్‌తో కూడిన వినోదం బాగా వర్కౌట్ అయిందని పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ వస్తోంది. ప్రమోషన్ల సమయంలో వరుణ్ తేజ్ వ్యక్తం చేసిన ధీమాకు తగ్గట్టుగానే సినిమా ఉందని ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పెద్ద సినిమాల నుంచి గట్టి పోటీ లేకపోవడం కూడా 'కొరియన్ కనకరాజు'కు కలిసొచ్చే అంశంగా ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ సానుకూల పరిస్థితుల్లో తొలి వారాంతంలో సినిమా భారీ వసూళ్లను నమోదు చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మొత్తంగా మంచి బజ్, పాజిటివ్ టాక్‌తో మొదలైన 'కొరియన్ కనకరాజు' వరుణ్ తేజ్‌కు చాలా కాలంగా ఎదురుచూస్తున్న విజయాన్ని అందిస్తుందో లేదో చూడాలి.




## 'వారణాసి' వీడియో లీక్..

దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న వారణాసి సినిమాకు లీకులు బెడద ఎక్కువగానే ఉంటున్నది. ఈ సినిమా కోసం భారీ సెట్స్ వేసి.. పకడ్బందీగా సన్నివేశాలు చిత్రీకరిస్తున్నప్పటికీ.. ఈ సినిమా కోసం షూట్ చేస్తున్న కీలక సన్నివేశాలను కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టు చేసి లీక్ చేస్తున్నారు. ఈ లీకుల బెడదతో చిత్ర యూనిట్ ఆందోళనకు గురి అవుతున్నట్టు సమాచారం. గతంలో కూడా ఈ సినిమాకు సంబంధించిన కొన్ని ఫోటోలు, వీడియోలు మీడియాలో లీక్ అయ్యాయి. అయితే తాజాగా 20 సెకన్ల నిడివి ఉన్న ఓ సన్నివేశాన్ని కొందరు లీక్ చేయడంతో ఆ విషయం సోషల్ మీడియాలో ట్రెండింగ్గా మారింది. దర్శకుడు రాజమౌళి తన సినిమా షూటింగ్ స్పాట్‌ను అన్ని రకాలుగా దిగ్బంధం చేస్తారు. లోపలి విషయాలు బయటకు పొక్కకుండా సాంకేతికంగా చాలా జాగ్రత్తలు తీసుకొంటారు. సినిమా కోసం పనిచేసే ప్రతీ ఒక్కరి నుంచి లీక్‌లు చేయకుండా అగ్రిమెంట్స్ రాయించుకొంటారు. ఎదైనా విషయాన్ని బయటకు లీక్ చేస్తే చట్టపరమైన చర్యలకు వెనుకాడమనే పాయింట్‌తో కూడిన అగ్రిమెంట్‌పై సంతకాలు కూడా చేయించుకొంటారు. అయినా ఆయన షూటింగ్‌లకు సంబంధించిన లీకుల బెడద తప్పకపోవడం ఆందోళనకరంగా మారింది. వారణాసి సినిమా షూటింగును ఒడిశాలోని ఓ మారుమూల ప్రాంతంలో చిత్రీకరించారు. అయితే కెమెరాకు అందని దూరంలో ఉన్న సన్నివేశాలను షూట్ చేసి వాటిని కొందరు లీక్ చేశారు. ఇక ఈ సినిమా గ్లింప్స్ రిలీజ్ సమయంలో రామోజీ ఫిలిం సిటీలో పకడ్బందీగా ఏర్పాటు చేసిన వేదిక నుంచి దొంగచాటుగా షూట్ చేసి లీక్ చేశారు. గ్లింప్స్‌ను అధికారికంగా రిలీజ్ చేయడానికి ముందే అది సోషల్ మీడియాలో విడుదల కావడం షాకిచ్చింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన 20 సెకన్ల వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నదనే సమాచారం మరోసారి భారీ షాక్‌కు గురి చేసింది.




## బిగ్ బాస్'లోకి సాధనా నాయుడు!?

బిగ్గెస్ట్ రియాలిటీ షోగా పాపులర్ అయిన 'బిగ్ బాస్' ఇప్పుడు పదో వసంతంలోకి అడుగుపెడుతోంది. ఇప్పటికే తొమ్మిది సీజన్లను అత్యంత విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ రియాలిటీ షో, ఇప్పుడు 'బిగ్ బాస్ 10: దశావతారం' అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు ముస్తాబవుతోంది. ప్రతి సీజన్‌లో సినిమా ప్రమోషన్స్, టాలీవుడ్ తారల సందడితో కోలాహలంగా మారే బిగ్ బాస్ వేదిక, ఈసారి పదింతల వినోదాన్ని పంచేందుకు సిద్ధమైంది. బిగ్ బాస్ 10కు సంబంధించి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఎన్నో ఊహాగానాలు బయటకొస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ సారి బిగ్ బాస్ హౌస్ లోకి ఓ హాట్ లేడీ ఎంట్రీ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె పేరు సాధనా నాయుడు. సోషల్ మీడియాలో తన ప్రత్యేకమైన కంటెంట్‌తో గుర్తింపు తెచ్చుకున్న ఇన్‌ఫ్లూయెన్సర్లలో ఈమె ఒకరు. ఫ్యాషన్, బ్యూటీ, లైఫ్‌స్టైల్, ట్రావెల్‌తో పాటు రోజువారీ జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన వీడియోలు, ఫోటోలు పంచుకుంటూ ఆమె సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకున్న ఈ పిల్ల ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి వేదికల్లో సందడి చేస్తుంటుంది. సోషల్ మీడియాలో ట్రెండ్స్‌కు అనుగుణంగా కొత్త తరహా కంటెంట్‌ను అందించడం ఆమె ప్రత్యేకత. అలాగే తన స్టైలిష్ ప్రెజెంటేషన్, ఆకట్టుకునే ఫోటోషూట్లు, ట్రెండింగ్ రీల్స్‌తో నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తుంటారు సాధనా నాయుడు. డిజిటల్ క్రియేటర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీకి బిగ్ బాస్ ఆఫర్ వచ్చిందని, అందుకు ఆమె అంగీకారం కూడా ఇచ్చిందని టాక్. ఈ పేరు బయటకు రావడంతో ఆమె ఇన్‌స్టాగ్రామ్ పేజీ కోసం వెతికే జనం అమాంతం పెరిగిపోయారు. ఆ పేజీలో సాధనా నాయుడు ఫొటోస్ చూసి.. సోషల్ మీడియాలోనే ఈ రేంజ్ మసాలా దట్టిస్తోందంటే ఇక బిగ్ బాస్ హౌస్ లో రచ్చే ఉంటుందేమో అని అంతా అంచనా వేస్తున్నారు.

# విడుదలైన 'ది ప్యారడైజ్' టీజర్




టాలీవుడ్ హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' సినిమా నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టీజర్ విడుదలైంది. షూటింగ్ చివరి దశకు చేరుకున్న వేళ వచ్చిన ఈ టీజర్ సోషల్ మీడియాలో మంచి స్పందన అందుకుంటోంది. టీజర్‌లో నాని ఇప్పటివరకు కనిపించని మాస్ లుక్‌లో కనిపించారు. యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను మరింత పెంచేలా ఉన్నాయి. చేతి నిండా బ్లేడ్లు పట్టుకుని కనిపించే సన్నివేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'దిష్టంతా పోవాలే' అంటూ నాని చెప్పిన డైలాగ్ అభిమానులను బాగా ఆకట్టుకుంటోంది. టీజర్‌కు అనిరుధ్ అందించిన నేపథ్య సంగీతం మరో హైలెట్‌గా నిలిచింది. ప్రతి యాక్షన్ సీన్‌కు తగ్గట్టుగా వచ్చిన బీజీఎం టీజర్‌కు మరింత బలం తీసుకొచ్చింది. విజువల్స్ కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ సినిమాలో నాని సరసన కాయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్నారు. టీజర్‌కు వస్తున్న స్పందనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. 'ది ప్యారడైజ్' వచ్చే నెల 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com